
# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 108 | హైదరాబాద్ | మంగళవారం 14-10-2025 | పేజీలు : 12 | వెల : 1.00

11లో

ఆ రూ.3 లక్షలు తిరిగి ఇచ్చేలా ఆదేశించండి: మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్



11లో

## వాటిని మించిన ప్రమాదం!

## భారత్‌ను భయపెడుతున్న కొత్త ముప్పు!

- భారత్‌లో అంటువ్యాధులను మించిపోయిన అసంక్రమిత వ్యాధులు
- మరణాలకు ప్రధాన కారణంగా నిలిచిన గుండె సంబంధిత వ్యాధులు
- 1990తో పోలిస్తే గణనీయంగా తగ్గిన మరణాల రేటు, పెరిగిన ఆయుర్దాయం
- మహిళల్లో దీర్ఘకాలిక వ్యాధుల మరణాల ప్రమాదం మరింత అధికం

## జూబ్లీహిల్స్ లో..

# 300 నామినేషన్‌లు వేస్తాం..

రేవంత్ ప్రభుత్వానికి మాల జేఏసీ హెచ్చరిక

- రేవంత్ సర్కార్ పై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్న మాలలు
- ఎస్సీ వర్గీకరణతో తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన
- కాంగ్రెస్ పార్టీ ఓటమికి మాలలు కృషి చేయాలని జేఏసీ పిలుపు




11లో

## నేటి భారతం

- చెత్త మనుషులని పిలుస్తాం.. కానీ వారివి మంచి మనసులు..
- మట్టి, చెత్తలో పని చేసినా.. మన నగరాన్ని శుభ్రంగా ఉంచేది వారి హృదయ స్వచ్ఛతే..
- వీధి మీద చెత్త తొలగించే చేతులు, మన సమాజాన్ని పరిశుభ్రతతో నింపుతున్న దేవుళ్ల చేతులు..
- పారిశుధ్య కార్మికుడు ప్రతి ఉదయం మన నగరానికి కొత్త శ్వాస ఇస్తాడు...
- చెత్తను తాకుతూ ఉన్నా, మన జీవనంలో శుభ్రతను నిలబెట్టే నిజమైన యోధుడు పారిశుధ్య కార్మికుడు..
- వారు చేసే పని చిన్నది కాదు.. మన నగర ఆరోగ్యానికి ఆధారం అదే..
- వైద్యుడు రోగిని రక్షిస్తాడు, కానీ పారిశుధ్య కార్మికుడు రోగం రాకుండా కాపాడుతాడు..
- వారిని తక్కువగా చూడొద్దు.. వారు మన సమాజానికి కనిపించని రక్షకులు..
- మన నగరం పరిశుభ్రమని గర్వపడే ముందు, ఆ గర్వానికి మూలమైన వారి కష్టం గుర్తు పెట్టుకో..
- వారి చెమట చుక్కలే మన నగర స్వచ్ఛతకు పునాది..
- వారి పనిని 'చెత్త పని' అని కాదు, 'మహత్తర సేవ' అని పిలవాలి..

– బోయినపల్లి రమణా రావు
సీనియర్ జర్నలిస్ట్

చూడగానే అట్రాక్ట్ చేస్తుంది.. కళ్ళతోనే ఆకట్టుకుంటుంది.. ఎంతో చక్కగా మాట్లాడుతుంది.. కల్లబొల్లి కబుర్లు చెబుతుంది.. ఈజీగా నమ్మిస్తుంది.. అరచేతిలో స్వర్గం చూపిస్తుంది.. మీకు మతిపోయే ఈవెంట్లు నిర్వహిస్తుంది.. టీవీ, సినీ, జబర్దస్త్ లాంటి కామెడీ షో ఆర్టిస్టులను, ప్రముఖ యాంకర్లను ఎంగేజ్ చేస్తుంది.. మతిపోయే కార్యక్రమాలు నిర్వహిస్తుంది.. తన కంపెనీని ప్రమోట్ చేస్తుంది.. పెట్టుబడిదారులను ఆకర్షిస్తుంది.. అమాయకులకు వలవేస్తుంది.. డబ్బులు వసూలు చేయడం.. ఆ డబ్బులతో పలు ప్రాంతాల్లో అంటే నాగార్జున సాగర్, గుంటూరు, మాచెర్ల లాంటి ప్రదేశాల్లో భూములు కొంటున్నాం.. అక్కడ విల్లాలు, అపార్టుమెంట్లు, రిసార్టులు, ఆర్గానిక్ ఫార్మింగ్ చేస్తున్నాం.. దానిమీద అత్యధిక లాభాలు గడిస్తాం.. మీకు వాటాలు ఇస్తాం.. పెట్టిన పెట్టుబడికి రెట్టింపు లాభాలను అందిస్తాం అని అందమైన అబద్ధపు మాటలు చెబుతుంది.. ఒకవేళ మీరు పెట్టుబడి పెడితే మీరు పెట్టిన డబ్బులకు 2 నుంచి 4 శాతం వరకు వడ్డీలు కూడా ఇస్తామని చెబుతుంది.. ఆమె వలలో చిక్కుకుని డబ్బులు చెల్లించారా.. ఫినిష్ మీరు కోలుకోవడం కష్టం.. అదే కాకుండా మీ అమౌంట్ కి సమానమైన ల్యాండ్ ను మీ పేరుమీద రిజిస్ట్రేషన్ చేస్తానని చెబుతుంది.. ఒక్కరు కాదు ఇద్దరు కాదు ఇలా ఎంతో మందిని నిలువునా ముంచేసి.. బిచాణా ఎత్తేసింది.. కన్నింగ్ కిలేడీ అరుణ కుమారి మోసపూరిత చరిత్ర మీకోసం..

## అరుణ ప్రాజెక్ట్స్ పేరుతో

# అమాయకులకు వల..

(అరుణ కుమారి ధనదాహానికి బలి అయిన అమాయకులు ఎందరో..?)



- అధిక లాభాలు అంటూ ఆశజూపి దోచేస్తున్న కిలేడీ..
- మహానగరంలో మహా మోసగత్తె.. మహా మాయ చేస్తున్న అరుణ..
- రియల్ ఎస్టేట్ కంపెనీ అంటూ నిలువునా మోసం..
- ఒక్క గుంట భూమి లేదు.. కానీ వెంచర్స్ వేస్తున్నామని కహానీలు..

12లో



11లో

## రైల్వే ప్రయాణికులకు

# కేంద్రం గుడ్ న్యూస్

*దీపావళికి 12,000 ప్రత్యేక రైళ్లు*



## కొండా సురేఖ ఫిర్యాదు చేయడంపై

# స్పందించిన మంత్రి పొంగులేటి


11లో

## సీఆర్డీఏ..

# భవనం ప్రారంభం

ప్రతి ఫ్లోరును పరిశీలించిన సీఎం చంద్రబాబు

11లో



## వీరి జీవితాల్లో

# వెలుగు అనేది లేదా..?

మనం తెల్లారి లేవగానే పరిశుభ్రమైన రోడ్లను చూస్తాం.. చిరు చీకట్లు ఇంకా పరుచుకున్న వేల నగర జీవనం మొదలవుతుంది.. శుభ్రంగా వున్న రోడ్లపై జీవన యానాన్ని సాగిస్తుంటాం.. అలాంటి క్లీన్ అండ్ గ్రీన్ వాతావరణాన్ని మనకు అందించడానికి కొన్ని వేలమంది కార్మికులు ముందురోజు రాత్రంతా శ్రమిస్తారు.. నిద్రాహారాలు మానుకుని పనిచేస్తారు. ఈ కార్మికుల్లో అన్ని వయసులవారుంటారు.. ఒక్కోసారి రాత్రుళ్ళు ప్రమాదాలు కూడా జరుగుతాయి.. ప్రాణాలు పోగొట్టుకున్న కార్మికులు కూడా ఎందరో ఉన్నారు.. వీరికి ప్రభుత్వం తరఫునుంచి ఎలాంటి ఇన్సూరెన్స్ పథకాలు కూడా లభించవు.. పైగా వీరిని అజమాయిషీ చేసే అధికారులు అత్యంత క్రూరంగా ఉంటారు .. ప్రతినెలా వేళ్ళకు వచ్చే అత్యంత తక్కువ జీతంలో ఒక్క వెయ్యి నుంచి రెండువేల రూపాయల వరకు వసూలు చేస్తారు.. వినని వాళ్ళని వుద్యోగం నుంచి తీసిపడేస్తారు.. లేనిపోని అబాండాలు మోపుతారు.. ఉన్న వుద్యోగం పోతుందనే భయంతో కార్మికులు తప్పనిసరి పరిస్థితుల్లో లంచాలు ఇస్తుంటారు.. ఇక ఈ కార్మికుల్లో మహిళలు అధికంగా పనిచేస్తుంటారు.. వారిలో అందమైన వాళ్ళు కనిపిస్తే చాలు వారికి ఇక లైంగిక వేధింపులు కూడా ఎదురైనా సందర్భాలు అనేకం ఉన్నాయి.. వీరి గురించి, వీరి సంక్షేమం గురించి పట్టించుకునే అధికారి గానీ, నాయకుడు కానీ లేకపోవడం దురదృష్టకరం.. ప్రతి నిత్యం ప్రమాదాల మధ్యలో బ్రతుకుతున్న వీరి జీవితాలు బాగుపడాలని ఉద్దేశ్యంతో ఒక కార్యాచరణ రూపొందిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..




12లో

# సంపాదకీయం

## ఆర్థికంగా బలపడుతున్న భారత్

భారత్ బలపడుతోంది. ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. కొవిడ్‌తో కల్లోలంగా మారిన భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి గాడిన పడుతోంది. ప్రపంచంలో అత్యధిక వేగంతో ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత నిలవనుంది. పలు రంగాలూ మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. ముఖ్యంగా నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి.న్యూ ఇయర్ సందర్భంగా, దేశం ఆర్థిక రంగంలో ఉపశమనం కలిగించే వార్త ఇది. నవంబర్ 2024లో కోర్ సెక్టార్ 4 నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. నవంబర్ నెలలో కోర్ సెక్టార్ గణాంకాలు 4.3 శాతంగా నమోదయ్యాయి. అక్టోబర్ నెలలో ప్రధాన రంగాలు 4 శాతం దిగువన కనిపించాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ సంఖ్య దాదాపు 8 శాతంగా ఉంది. ప్రభుత్వం వివిధ కోర్ సెక్టార్ గణాంకాలను వెల్లడించింది. ఫార్మా స్యూటికల్స్, బయోటెక్నాలజీ, డిఫెన్స్, న్యూక్లియర్ ఎనర్జీ, స్పేస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు క్వాంటం కంప్యూ టింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చెయిన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక`తలలో తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ 2024 సంవత్సరం భారతదేశానికి కీలకమైన సంవత్సరంగా గుర్తింపునిచ్చింది. పరివర్తన విధానాలు, ఆవిష్కరణలు భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా నాయకత్వ స్థానానికి నడిపించాయి. స్థిరమైన, సమ్మిళిత వృద్ధికి దోహదపడ్డాయి. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఖఒఎ), బల్క్ డ్రగ్ పార్క్‌ వంటి కార్యక్రమాల ద్వారా ఆధారితమైన 2024తో ముగిసిన దశాబ్దంలో భారతదేశ ఔషధ ఎగుమతులు 15 బిలియన్ల డాలర్ల నుండి 28 బిలియన్ డాలర్లకు పెరిగాయి. బయోటెక్నాలజీ 2014లో 10 బిలియన్ల నుండి 2024లో జూఆ 130 బిలియన్లకు 13 రెట్లు విస్తరించింది. 2030 నాటికి 300 బిలియన్ డాలర్లు లక్ష్యంగా పెట్టుకుంది.2024లో పురోగతిలో భారత్ మొట్టమొదటి స్వదేశీ యాంటీబయాటిక్, నాఫిత్రోమైసిన్, డ్రగ్-రెసిస్టెంట్ న్యుమోనియాకు వ్యతిరేకంగా విప్లవాత్మక చికిత్సను అందిస్తోంది. క్యాన్సర్ కోసం దేశంలోనే మొట్టమొదటి స్వదేశీ అంఖీ-ు సెల్ థెరపీ అయిన ఔవలీఅంఖీ19 అందుబాటు లోకి వచ్చింది. 30 సంవత్సరాల తర్వాత పెన్సిలిన్ ఉ ఉత్పత్తిని పునఃప్రారంభించడం భారత దేశ ఔషధాల స్వయం-విశ్వాసాన్ని బలపరిచింది. ప్రపంచవ్యాప్తంగా, ఔషధ సరఫరా సవాళ్లను పరిష్కరించడానికి భారతదేశం దక్షిణ కొరియా, అమెరికా, జపాన్, ఇఇ లతో పాటు బయోఫార్మాస్యూటికల్ అలయన్స్‌లో చేరింది. విప్లవాత్మక సంస్కరణలు 2024లో దేశీయ ఉత్పత్తిని రికార్డు స్థాయిలో రూ.1.27 లక్షల కోట్లకు పెంచాయి. ఎగుమతులు 30 రెట్లు పెరిగాయి.ఇక నవంబర్ 2024లో ఎనిమిది ప్రధాన మౌలిక సదుపాయాల రంగాల ఉత్పత్తి 4.3 శాతం క్షీణించింది. విశేషమేమిటంటే అక్టోబర్‌లో ఈ సంఖ్య 3.7 శాతంగా నమోదైంది. నెలవారీ ప్రాతిపదికన, ఈ రంగాల ఉత్పత్తి వృద్ధి నవంబర్‌లో నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. మరోవైపు, ఏడాది క్రితం ఇదే నెలలో ఇది 7.9 శాతంగా ఉంది. అంటే వార్షిక ప్రాతిపదికన కోర్ సెక్టార్‌లో పెద్ద క్షీణత కనిపించింది. నవంబర్ 2024లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించింది. బొగ్గు 7.5 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు-7.5 శాతం, ఎరువులు- 2.9 శాతం, ఉక్కు రెండు శాతం, విద్యుత్ ఉత్పత్తి వృద్ధి 4.8 శాతం, నమోదైంది. గతేడాది నవంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 10.9 శాతం, రిఫైనరీ ఉత్పత్తులు 12.4 శాతం, ఎరువులు 3.3 శాతం, ఉక్కు 9.7 శాతం, విద్యుత్ 5.8 శాతం. సమీక్షలో ఉన్న నెలలో, సిమెంట్ ఉత్పత్తి పెరుగుదల వేగం 13 శాతానికి పెరిగింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-నవంబర్ మధ్యకాలంలో కీలకమైన మౌలిక రంగాల వృద్ధి రేటు 4.2 శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 8.7 శాతంగా ఉంది. ఎనిమిది ప్రధాన ప్రాథమిక పరిశ్రమలలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్ ఉన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ)లో 40.27 శాతం వాటాను కలిగి ఉంది. చీఫ్ ఎకనామిస్ట్, అదితి నాయర్, కోర్ సెక్టార్ పనితీరులో క్రమానుగత పెరుగుదల, ముఖ్యంగా సిమెంట్ ఉత్పత్తిలో బలమైన వృద్ధికి కారణమైందని అన్నారు. నవంబర్ 2024లో ఎఐఖ 5-7 శాతం వృద్ధి చెందుతుందని మేము భావిస్తున్నామని, ఇది ప్రధానంగా వేగవంతమైన మౌలిక సదుపాయాల రంగం వృద్ధి నుండి ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు.కొత్త ఏడాది ఐటీ రంగానికి కలిసొచ్చేలా ఉంది. ఐటీ ఉద్యోగ నియామకాల్లో దాదాపు 20 శాతం వృద్ధి కనిపించే అవకాశం ఉందని హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్‌ఆర్) ప్లాట్‌ఫామ్ ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ తెలిపింది. 2024 ఏడాది మొత్తం ఒక్కసారి కలియజూస్తే.. వేగవంతమైన డిజిటల్ పరివర్తన, అభివృద్ధి చెందుతున్న టెక్ ఉద్యోగ ప్రొఫైల్‌ను గమనించవచ్చు. దీని ప్రభావంతో ఐటీ ఉద్యోగాలకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో 2025లో కొత్త ఉపాధి అవకాశాలలో ఇంటియన్ ఎ, టెక్ ఎకోసిస్టంలో 17 శాతం వృద్ధి ఖాయం అని ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ నివేదిక వెల్లడించింది.ఫస్ట్‌మెరిడియన్ బిజినెస్ సర్వీసెస్ సీఈఓ, ఐటీ స్టాఫింగ్ సునీల్ నెహ్రా మాట్లాడుతూ.. కోవిడ్ సంక్షోభం తర్వాత ఐటీ రంగం తిరిగి ఊపందుకుంది. 2025లో మరింత వృద్ధి కొనసాగుతుంది. అదే సమయంలో అప్లికేషన్ డెవలపర్‌లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఆవలూజూబ ఇంజనీర్లు, ంఎ, ఓఒ, సైబర్ వంటి ప్రొఫైల్‌లలో సగటున 20 శాతం పెరుగుదల ఖాయమని తెలిపారు.

# కూటమిలో మద్యం ప్రకంపనలు

తిరుపతి,భారత శక్తి, అక్టోబర్ 13:
ఏపీలో నకిలీ మద్యం ప్రకంపనలు సృష్టించింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం శిబిరం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీలో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై పార్టీ వేటు వేసింది. మరో నేతపై కూడా టిడిపి హై కమాండ్ చర్యలు తీసుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అస్త్రంగా మార్చుకుంది. అయితే నకిలీ మద్యం పై ఆరోపణలు వచ్చిన వెంటనే తాము చర్యలు తీసుకున్నామని.. ఈ నిందితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముందస్తు ఒప్పందం కుదిరింది అన్న అనుమానాలు ఉన్నాయి. అయితే ఇవేవీ పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. అయితే దీనిపై కేవలం టిడిపి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. బిజెపితో పాటు జనసేన నేతలు స్పందించకపోవడం కూటమిలో ఉన్న గ్యాప్ ను తెలియజేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే నడిచింది. ఇది ఉమ్మడి ప్రభుత్వం కావడంతో ఏ పార్టీపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. తిప్పి కొట్టాల్సిన అవసరం మూడు పార్టీలపై ఉంది. గతంలో చాలా పరిణామాల విషయంలో మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాయి. కానీ ఇప్పుడు నకిలీ మద్యం వ్యవహారంలో మాత్రం తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ దానిని అడ్డుకోవడంలో కేవలం తెలుగుదేశం మాత్రమే ముందుంటోంది. ఈ విషయంలో బిజెపితో పాటు జనసేన నేతలు పెద్దగా కలుగజేసుకోవడం లేదు. దీనిని ఛాన్స్ గా తీసుకుంటోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అదే పనిగా టిడిపి పై వ్యతిరేక ప్రచారం చేస్తోంది కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీతో



సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కూటమిలో తాము ఉన్నామన్న విషయాన్ని మూడు పార్టీలు మరిచిపోతున్నాయి. ఆ పార్టీపై ఆరోపణలు వచ్చాయి కదా.. తామెందుకు స్పందించాలన్న రీతిలో జనసేనతో పాటు బిజెపి నేతలు ఉన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో టిడిపి నేతల పేర్లు బయటకు వచ్చాయి. వారిపై చర్యలు తీసుకుంది పార్టీ నాయకత్వం. గత వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు భిన్నంగా చంద్రబాబు ముందుగానే చర్యలకు ఉపక్రమించారు. కానీ ఎందుకో ఈ విషయంలో జనసేనతో పాటు బిజెపి నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటోంది తెలుగుదేశం పార్టీ. ఇలానే ముందుకు సాగితే కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు రావడం ఖాయం.

రిమాండ్ రిపోర్ట్ లో సంచలన విషయాలు


నకిలీ మద్యం కేసు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు పోలీసులు. కల్తీ మద్యం కేసులో కింగ్ పిన్ జనార్ధన్ రావు 2012 నుండి లిక్కర్ వ్యాపారం ప్రారంభించారు. ంఔఖీ బార్ ను నిర్వహిస్తున్నారు. లాభాలు వస్తున్న సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో హైవే మీద ఉన్న ంఔఖీ బార్ ఇతర ప్రదేశానికి మార్చారు. వ్యాపారంలో పోటీ పెరగడం, దీనికి కరోనా తోడవడంతో 2021 వరకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. 2021 నుండి నకిలీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించారు.మొట్టమొదటిగా హైదరాబాద్ నిజాంపేటలో ఒక గది అద్దెకి తీసుకొని కల్తీ మద్యం తయారీ చేశారు. మద్యాన్ని 35 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలో నింపి.. నకిలీ ఇన్వాయిస్ లతో విజయవాడ ఇబ్రహీంపట్నం పంపించే వాడు. అక్రమ మద్యం డబ్బాలపై ఫినాయిల్ స్టిక్కర్ వేసి ఆర్టీసీ కొరియర్ ద్వారా ఇబ్రహీంపట్నం చేరవేసే వాడు. ప్లాస్టిక్ డబ్బాల్లో మద్యం ఉన్నా ఎటువంటి అనుమానం తలెత్తేది కాదు. కేసులో ం5 నిందితుడు హాజీ దాన్ని రిసీవ్ చేసుకునే వాడు. ఈ అక్రమ మద్యాన్ని లీటర్ బాటిల్ లో తన బార్ లో లూస్ విక్రయాలు చేయటం వల్ల పెద్దగా అనుమానం కలగలేదని రిమాండ్ రిపోర్టులో పొందుపరిచారు.2022లో ఇ 7 పేరుతో మరో ఆరుగురితో కలిసి హైదరాబాద్ లో మరో కొత్త బార్ ప్రారంభించాడు జనార్ధన్. అక్కడి నుండి 35 లీటర్ల బాటిల్స్ లో అక్రమ మద్యం తీసుకొచ్చి ఇబ్రహీంపట్నం ంఔఖీ బార్ లో అమ్మడం జరిగింది. 2023 జనవరిలో ఆరుగురు భాగస్వాములతో కలిసి గోవా వెళ్లాడు జనార్ధన్ రావు.గోవాలో తెలుగు వ్యక్తి (ఈ కేసులో ం3) బాలాజీ లిక్కర్ స్టోర్ లో జనార్ధన్ కు పరిచయం ఏర్పడింది. అప్పటి నుండి ఇద్దరూ రెగ్యులర్ టచ్ లో ఉన్నారు. ఏపీ లో లిక్కర్ ధరలు ఎక్కువగా ఉండడంతో గోవా నుండి ఖరీదైన లిక్కర్ బ్రాండ్ కొనుగోలు చేస్తున్నారని జనార్ధన్ కు చెప్పాడు బాలాజీ. గోవాలో దొరుకుతున్న ఖరీదైన మద్యం మాదిరి నకిలీ మద్యాన్ని ఏపీకి పంపిస్తానని జనార్ధన్ కు ప్రతిపాదించాడు బాలాజీ.డిస్టలరీస్ తో బాలాజీకున్న పరిచయాలతో క్యారమిల్, స్పిరిట్ ఇతర ముడి పదార్థాలు పంపగా 2023 నుండి ఇబ్రహీంపట్నం ంఔఖీ బార్ లో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. 2023 ఏప్రిల్ నుండి కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించాడు జనార్ధన్ రావు. నకిలీ లేబుల్స్ కేసులో ం4గా ఉన్న రవి హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు. బాటిల్స్ మూతలు హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు దారబోయిన ప్రసాద్.బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నుండి ఏపీకి జనార్ధన్ కు ఐరిష్ వ్యాన్ లో సరఫరా చేశాడు బాలాజీ. ంఔఖీ బార్ లో ఒకరోజు ఉండి కల్తీ మద్యం కోసం మిశ్రమం తయారు చేశాడు బాలాజీ. తర్వాత మిశ్రమం సాయంతో జనార్ధన్ రావు సోదరుడు జగన్ మోహన్ మంజీర విస్కీ, కేరళ మార్ట్ విస్కీ, ఓల్డ్ అడ్మినరల్, క్లాసిక్ బ్లూ వంటి కల్తీ మద్యం తయారు చేశాడు.మొదట కల్తీ మద్యం బాటిల్స్ ంఔఖీ బార్ లో నే విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్ పై 40 రూపాయలు లాభం గడించాన జనార్ధన్ రావు. 2024 ఎన్నికల సమయంలో నిఘా పెరగడంతో బాలాజీ స్పిరిట్ సరఫరా చేయలేదు. కొత్తగా ప్రైవేట్ మద్యం దుకాణాలు తెరవడంతో కల్తీ మద్యం కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేశాడు జనార్ధన్ రావు. తంబళపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికి జనార్ధన్ రావు స్నేహితుడు. టీడీపీ నేత జయచంద్రారెడ్డి అనుచరుడు సురేంద్ర నాయుడు, జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్ వైన్ షాపులు కొనుగోలు చేశారు. ములకలచెరువుకు చెందిన బాలగిరి సిద్దా ద్వారా రాజేష్, సురేంద్రతో స్నేహం చేశాడు జనార్ధన్ రావు. వారికి మద్యం వ్యాపారంలో అనుభవం లేకపోవడంతో వ్యాపారంలో నష్టం చవిచూశారు. దాంతో షాపులు జనార్థనరావు పర్యవేక్షణ చేయమన్నారు.2025 మే, జూన్ లో ములకలచెరువులో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. అదే సమయంలో ఇబ్రహీంపట్నంలో కూడా కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించి విక్రయాలు జరిపాడు. జయచంద్రారెడ్డి ఆఫ్రికాలో ఉన్నాడని తెలిసి అక్కడికి గత నెల 25న వెళ్ళాడు జనార్ధన్ రావు. ఆఫ్రికాలోని రువాండలో జనార్ధన్ ఉన్న సమయంలో ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారీపై దాడులు నిర్వహించారు. అది తెలుసుకుని జనార్ధన్ ఇండియాకు వచ్చాడు” అని రిపోర్టులో పొందుపరిచారు.

# 15 నెలల్లో ఏడు ప్లాంట్లు..
# కంపెనీలను ఆకర్షిస్తున్న జిల్లా..

కర్నూలు ,భారత శక్తి, అక్టోబర్ 13:
ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే గత 15 నెలల కాలంలో ఏపీలో 12 వేలకోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థ ముందుకు వచ్చాయి. తాజాగా కర్నూలు జిల్లాలో రిలయన్స్ సంస్థ రూ.1700 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోనే ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు కానుండటం విశేషం.ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గత 15 నెలల కాలంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చినట్లు లెక్కలు చెప్తున్నాయి. ఏపీలో 12 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయి. ఇందులో ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కర్నూలు జిల్లాలో రూ.1700 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనుంది.మరోవైపు ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. ఈ 15 నెలల కాలంలో ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు కర్నూలులోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభం కావటం విశేషం. ఇటు హైదరాబాద్, అటు బెంగళూరుకు సమాన దూరంలో ఉండటం కర్నూలు జిల్లాకు కలిసి వస్తోంది. కర్నూలు నుంచి హైదరాబాద్ రోడ్డు మార్గంలో రావాలంటే మూడు గంటలు సమయం పడుతుంది. అలాగే కర్నూలు నుంచి బెంగళూరుకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు గంటలు పడుతుంది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లావైపు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. రోడ్డు మార్గం ద్వారా ఉత్పత్తుల రవాణా సులభంగా, వేగంగా జరపవచ్చనే ఆలోచనతో కర్నూలు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది.కర్నూలు జిల్లాలోని ఓర్వకల్‌లో సాఫ్ట్ డ్రింక్స్, పండ్ల రసాల ప్లాంట్ ఏర్పాటు చేయాలనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతిపాదనను ఏపీ కేబినెట్ ఇటీవల ఆమోదించింది. ఈ ప్లాంట్‌ను దాదాపు రూ.1,700 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 1,200 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. పశువుల దాణా, గోతాముల తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 11 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ కంపెనీ దాదాపు రూ. 450 కోట్లతో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది.కుప్పం నియోజకవర్గంలో రూ.250 కోట్లతో మహిళా స్వయం సహాయక బృందం పాడి, పశువుల దాణా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. అలాగే కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో రూ.430 కోట్లతో మదర్ డెయిరీ పండ్ల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే ఏస్ ఇంటర్నేషనల్ రూ.750 కోట్లతో కుప్పం నియోజకవర్గంలో భారీ డెయిరీని ఏర్పాటు చేస్తోంది.మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. పామాయిల్ తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి రూ.250 కోట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిఫైనరీ ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. ఏబీఎస్ ప్రోటీన్స్ అనే సంస్థ రూ.400 కోట్లతో ఏపీలో చికెన్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిందని వెల్లడించారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లోక వేయి కోట్లు పెట్టుబడులు రాబట్టినట్లు మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు.

# పాలిటిక్స్ కి రాయపాటి ఫ్యామిలీ దూరం

గుంటూరు,భారత శక్తి, అక్టోబర్ 13:



రాజకీయంగా ఒక వెలుగు వెలిగిన చాలా కుటుంబాలు తర్వాత కనుమరుగయ్యాయి. అటువంటి జాబితాలో చాలా కుటుంబాలు ఉన్నాయి. అయితే గుంటూరు జిల్లాలో తనకంటూ రాజకీయం చేసిన రాయపాటి కుటుంబం ఇప్పుడు.. స్వచ్ఛంద విరమణ చేయాల్సి వచ్చింది. ఆ పరిస్థితులు దాపురించాయి. చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ్యసభలో అడుగుపెట్టారు రాయపాటి సాంబశివరావు. తెలుగుదేశం ప్రభంజనంలో సైతం ఆయన గెలిచిన సందర్భాలు ఉన్నాయి. అయితే రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్ళింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో టిడిపిలోకి వచ్చారు రాయపాటి. ఒకసారి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఎన్నికల్లో ఆయనకు కానీ.. కుటుంబానికి కానీ ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు చంద్రబాబు. దీంతో ఎన్నికలకు ముందు రాయపాటి కుమారుడు టిడిపి నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చినా ఆ కుటుంబానికి ఎటువంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. అందుకే ఆ కుటుంబం పూర్తిగా రాజకీయాలనుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.1982లో తెలుగుదేశం పార్టీ ( ఆవిర్భవించింది. ఆ సమయంలో యువజన కాంగ్రెస్ లో ఉన్నారు రాయపాటి సాంబశివరావు. కమ్మ సామాజిక వర్గం నేత కావడంతో ఆయనను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ. తొలిసారిగా రాజ్యసభకు నామినేట్ చేసింది. అప్పుడు ఆయన వయసు కేవలం 39 సంవత్సరాలు మాత్రమే. అటు తరువాత కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నేతగా ఎదిగారు రాయపాటి. 1996, 1998, 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా గెలిచారు. 2014లో టిడిపి తరఫున పోటీ చేసి మరోసారి పార్లమెంట్ సభ్యులు అయ్యారు. 2019లో టిడిపి తరఫున పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో తనతో పాటు తన కుమారులను పోటీ చేయించాలని చూశారు.

కానీ మారిన సమీకరణ నేపథ్యంలో చంద్రబాబు చాన్స్ ఇవ్వలేదు. 2024 ఎన్నికల్లో రాయపాటి సాంబశివరావు నరసారావు పేట పార్లమెంట్ సీటును ఆశించారు. గుంటూరు నుంచి కూడా అవకాశం కోరారు. కుమారుడు రంగారావుకు సత్తెనపల్లి టికెట్ అడిగారు. కానీ సత్తెనపల్లి నుంచి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కు ఛాన్స్ దక్కింది. గుంటూరు నుంచి పారిశ్రామికవేత్త పెమ్మసాని చంద్రశేఖర్ కు అవకాశం ఇచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలకు అవకాశం ఇచ్చారు. దీంతో రాయపాటి కుమారుడు రంగారావు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. అయితే ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతోంది. కానీ ఇంతవరకు రాయపాటి సాంబశివరావుకు ఎటువంటి పిలుపు లేదు. దీంతో రాజకీయాలనుంచి నిష్క్రమించడమే మేలని ఆ కుటుంబం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చూడాలి వారి నిర్ణయం ఎలా ఉంటుందో?

# వైసీపీ నేతల్లో అసంతృప్తులు

విజయవాడ,భారత శక్తి, అక్టోబర్ 13:
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిస్థితులు క్షణం క్షణం మారిపోతున్నాయి. ఏపీలో ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడంతో ఆ పార్టీలో కీలకంగా పనిచేసిన పలువురు నేతలు అధికార కూటమి వైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో ఆ పార్టీ భవిష్యత్తు లేదని భావించిన నేతలు, వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ స్థిరత్వం కోసం టిడిపి జనసేన పార్టీలలో చేరారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారినట్లు తెలుస్తోంది. తాజాగా ఆ నేతల్లో కొందరు మళ్లీ వైసీపీ వైపు మొగ్గుచూపుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.జిల్లాల వారీగా చూస్తే, వైసీపీని విడిచి వెళ్లిన వారిలో చాలా మంది కొత్త పార్టీల్లో సరైన గుర్తింపు పొందలేదనే భావన కలిగింది. ముఖ్యంగా మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి , ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ వంటి నేతలకు కూటమి ప్రభుత్వంలో పెద్దగా ప్రాధాన్యం దక్కలేదని అంటున్నారు.

ఒకప్పుడు జిల్లాల్లో ప్రభావవంతమైన నేతలుగా ఉన్న వీరు ఇప్పుడు కొత్త పార్టీల్లో రెండో శ్రేణి నేతలుగా మారిపోయిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యేలు ఉదయభాను, కిలారు రోశయ్య , పెండెం దొరబాబు వంటి వారు తమ స్థాయిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా, పార్టీ అంచనాలకు తగ్గ గుర్తింపు అందలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉదయభాను ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడిగా పని చేస్తున్నప్పటికీ, పెద్దగా రాజకీయ ప్రభావం చూపలేకపోయారు. ఇదే సమయంలో దొరబాబు పిఠాపురం ప్రాంతంలో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ, ఆయనకూ పెద్దగా అవకాశాలు రాలేదు.వైసీపీకి చాలా కాలం సన్నిహితుడిగా ఉన్న మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి అయితే రాజకీయ సన్యాసం ప్రకటించి పూర్తిగా పార్టీకి దూరమయ్యారు.

కానీ పార్టీని విడిచి వెళ్లిన ఇతర నేతలు మాత్రం ఇప్పుడు మళ్లీ పాత గూటికి చేరాలా అనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే వైసీపీ నాయకులతో అనధికారికంగా సంప్రదింపులు ప్రారంభించినట్టు చెబుతున్నారు. మరికొందరు మాత్రం జగన్ మోహన్ రెడ్డి నుంచి ఆహ్వానం వస్తే తిరిగి చేరతామని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ నేతల పరిస్థితి “ముందుకెళ్తే నుయ్యి, వెనక్కి వస్తే గొయ్యి” అన్నట్లు మారింది.

కొత్త పార్టీల విధానం, పనితీరు తమ రాజకీయ ధోరణికి సరిపోకపోవడం వల్ల వారు అసహనంతో ఉన్నారని చెబుతున్నారు. తమ గత రాజకీయ జీవితం వైసీపీ, అంతకు ముందు కాంగ్రెస్ వాతావరణంలో సాగిందని, ఇప్పుడు కూటమి పార్టీల ధోరణి పూర్తిగా భిన్నంగా ఉందని కొందరు సన్నిహితుల వద్ద వాపోతున్నారని సమాచారం.

ఇలా, ఈ రాజకీయ వలసదారుల భవిష్యత్తు ఏ దిశలో సాగుతుందో, నిజంగా ఎవరైనా మళ్లీ వైసీపీలో చేరుతారా లేదా అన్నది చూడాల్సిందే. కానీ ఈ ప్రచారం మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తావిస్తోంది.

## పత్తి పొలాల్లో దొంగలు పడ్డారు

కర్నూలు ,భారత శక్తి, అక్టోబర్ 13:
పంట పొలాలు బాగా పూసి, పత్తి కాయలు తెల్లగా మారుతుంటే? కొందరికి ఆ పంటను చూసి అసూయ పుడుతుంది. అందుకే చాలా మంది రైతులు దిష్టిబొమ్మలు పెట్టి పంటను కాపాడుకుంటారు.కానీ కర్నూల్ జిల్లాలోని కోసగి ఊరికి చెందిన రైతు కోసిగయ్యకు ఆ అవకాశం కూడా లేకపోయింది. ఎకరం 50 సెంట్ల భూమిలో పత్తి వేసి, దానికి పెట్టుబడి కింద లక్షా యాభై వేలు ఖర్చు చేశాడు. మంచి పంట వచ్చింది. అప్పులు తీరిపోతాయని, కొంత ఊపిరి పీల్చుకుంటానని అనుకున్నాడు.
ముందు రోజు వెళ్లి పండిన పంట చూసుకుని.. ఇక కోయిద్దాం అని కూలోళ్లను కూడా మాట్లాడుకున్నాయి. తెల్లారి వెళ్లి చూస్తే చేనులో పత్తి అంతా మాయమైంది మొత్తం పత్తిని ఎవరో రాత్రికి రాత్రే దోచుకుపోయారు.ఇంట్లో అందరం కష్టపడి పంట వేసాం. వానలతో కొంత నష్టం వచ్చినా, చివరికి బాగానే పండింది. కానీ రాత్రికి రాత్రే 15 క్వింటాళ్ల పత్తి దోచుకుపోయారు. ఇప్పుడు ఏం చేయాలో అర్థం కావట్లేదు" అంటూ బాధపడుతున్నాడు కోసిగయ్య.ఇలా దొంగతనాలు పెరగడంతో, రైతులు ఇప్పుడు పంటకావలికి కూడా సీసీ కెమెరాలు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది
. ఇక మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాపాడుకోవడమే కాదు.. ఇప్పుడు పంటను కూడా కాపాడుకోవడం రైతులకు కొత్త సవాలుగా మారింది.ఇంత పెద్ద ఎత్తున పత్తి బస్తాలు దొంగతనం అవుతుంటే, తప్పక సీసీ కెమెరాలు ఏదో చోట పడతాయి. ఆ దొంగలను పట్టుకుని పంట రైతుకి తిరిగి ఇచ్చినా కోసిగయ్యకు కొంత ఊరట దొరుకుతుంది.

# గ్రామ పంచాయితీల్లో భారీగా మార్పులు 4 గ్రేడ్లుగా పంచాయితీలు

కాకినాడ,భారత శక్తి, అక్టోబర్ 13:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థ రద్దుతో పాటు.. గ్రామ పరిపాలనా వ్యవస్థలో పలు నూతన సంస్కరణలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్? సూచన మేరకు రూపొందించిన ఈ సంస్కరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇకపై గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా మార్చనున్నారు. దీని వల్ల పంచాయతీల్లో కొలువులు కూడా పెరగనున్నాయి. గ్రామ కార్యదర్శి హోదాను కూడా పెంచనున్నారు. ఆ వివరాలు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీలను బలోపేతం చేసేందుకు.. వాటికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సంపూర్ణ సంస్కరణలు అమలు చేసేందుకు సిద్ధమయ్యింది. పునర్వ్యవస్థీకరణతో గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసింది. దీంతో 7,244 క్లస్టర్ల స్థానంలో ఉన్న 13,351 గ్రామ పంచాయతీలు.. ఇక మీదట ఇకపై స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా వ్యవహరిస్తాయి. గ్రామ పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా పునర్ వ్యవస్థీకరించేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటితో పాటు అనేక సంస్కరణలు చేయగా.. ఏపీ కేబినెట్ వీటికి ఆమోదం తెలిపింది.నాలుగు గ్రేడ్లుగా గ్రామ పంచాయతీలను విభజించాలని భావించిన ప్రభుత్వం.. 10 వేలు జనాభా దాటిన పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా గుర్తించింది. వీటిల్లో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి.. వాటిని రూర్బన్ పంచాయతీలుగా



రూపొందించనున్నారు. అలానే గ్రామ కార్యదర్శి హోదాను.. పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ)గా మారుస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు పంచాయతీరాజ్‌లో ప్రత్యేకంగా ఐటీ విభాగం ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.కొత్తగా తీసుకువచ్చిన సంస్కరణల ప్రకారం, గ్రామ పంచాయతీలను స్పెషల్, గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 అనే నాలుగు రకాలుగా వర్గీకరిస్తారు. పట్టణాలకు సమీపంలో.. మైదాన ప్రాంతాల్లో ఉండి.. కనీసం 10,000 జనాభా కలిగి ఉండి.. కోటి రూపాయల ఆదాయం ఉన్న పంచాయతీలను ఇక మీదట రూరల్ అర్బన్ పంచాయతీలుగా పరిగణిస్తారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో 5,000 జనాభా ఉన్న పంచాయతీలు కూడా ఈ కోవలోకి వస్తాయి. ఈ రూరల్ అర్బన్ పంచాయతీలు.. పురపాలికల మాదిరిగానే పాలనను కొనసాగిస్తాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 359 పంచాయతీలు ఈ పరిధిలోకి వస్తాయి.
గ్రేడ్ 1 కిందకు వచ్చే పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న 359 మంది కార్యదర్శుల వేతనాల పెంపుతోపాటుగా వారికి డిప్యూటీ ఎంపీడీఓ హోదా కల్పించారు. వీరిని రూర్బన్ పంచాయతీల్లో నియమించనున్నారు. అలాగే, 359 మంది జూనియర్ అసిస్టెంట్లకు.. సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇచ్చి రూర్బన్ గ్రేడ్ పంచాయతీల్లో నియమించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనితో పాటు పంచాయతీ రాజ్ శాఖలో ప్రత్యేక ఐటీ విభాగం ఏర్పాటు చేయనున్నారు.ఈ కొత్త వ్యవస్థతో పంచాయతీల్లో ఉద్యోగాల సంఖ్య భారీగా పెరుగుతుందని భావిస్తున్నారు. గతంలో గ్రామ పంచాయతీల్లో కేవలం సర్పంచి, కార్యదర్శి, గుమస్తా, పారిశుధ్య కార్మికులు మాత్రమే ఉండేవారు. ఇప్పుడు ప్రతి పంచాయతీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అటెండర్లు, స్వీపర్లు, క్లర్క్/బిల్ కలెక్టర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వాచ్‌మెన్, స్కావెంజర్లు, ఎలక్ట్రీషియన్/ఫిట్టర్ వంటి ఉద్యోగాలు కూడా రానున్నాయి. అలానే కాంట్రాక్ట్ బేస్డ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలను గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నుంచే చెల్లించాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ సూచనల మేరకు రూపొందించిన ఈ సంస్కరణలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## గొట్టిపాటికి కలిసి రాని కాలం

విజయవాడ,భారత శక్తి, అక్టోబర్ 13:
కొందరు మంత్రుల తీరుతో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం ఫైర్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా విద్యుత్ శాఖపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల చార్జీలు తగ్గించిన సంగతి తెలిసిందే. ట్రూ డౌన్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం చార్జీలను తగ్గించింది. చార్జీలు తగ్గించడం ఉమ్మడి ఏపీలో ఇదే తొలిసారి. కానీ దీనిపై విద్యుత్ శాఖ ప్రజల్లోకి బలంగా వెళ్లకపోవడంపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున చార్జీలు తగ్గిస్తే ప్రచారం చేసుకోకపోతే ఎలా అంటూ క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుంటే ఏం చేస్తున్నారు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను చంద్రబాబు మందలించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి క్యాబినెట్ సమావేశం జరిగిన ప్రతిసారి మంత్రుల వ్యవహార శైలి చర్చకు వస్తోంది. కొంతమంది మంత్రులకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరుగుతోంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు మాత్రమే అవుతోంది. సాధారణంగా మంత్రివర్గ విస్తరణ అనేది రెండేళ్లకు ఒకసారి జరుపుతారు. గత వైసిపి ప్రభుత్వం అయితే అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత విస్తరణ చేపట్టింది. కానీ చంద్రబాబు సర్కార్లో అధికారంలోకి వచ్చిన మూడు నెలల తరువాత నుంచి వింత ప్రచారం జరిగింది. మంత్రుల మార్పు ఉంటుందన్నది దాని సారాంశం. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది.అయితే తాజాగా విద్యుత్ చార్జీలకు సంబంధించి ప్రజలకు చెప్పుకోవడంలో విఫలమయ్యా మన అసంతృప్తి చంద్రబాబులో కనిపిస్తోంది. దీనిపై సంబంధిత మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.

## 8జాతీయ రహదారిపై వ్యతిరేకలో దిశలో ప్రయాణం అత్యంత ప్రమాదకరం.

ఆలమూరు. (కొత్తపేట) అక్టోబరు 13
జాతీయ రహదారిపై వ్యతిరేక దిశలో ప్రయాణం అత్యంత ప్రమాదకరమైందని, జాతీయ రహదారుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆలమూరు ఎస్సై జి నరేష్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో అధికంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను (బ్లాక్ స్పాట్) గుర్తించి ఆ ప్రాంతాల్లో ఆదివారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా మూలస్థాన అగ్రహారం, చొప్పెల్ల, చెముడులంక, మడికి సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ముమ్మర తనిఖీలు నిర్వహించి ఇటువంటి ప్రయాణ వలన జరిగే ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన జరిగే దుష్ఫలితాలు పై వాహనదారులు వివరించారు. అనంతరం మద్యం సేవించి (డ్రంక్ అండ్ డ్రైవ్), వ్యతిరేక దిశలో వస్తున్న పలువురు వాహనదారులపై కేసులను నమోదు చేసి అపరాధ రుసుం విధించారు. ఈ దాడుల్లో ఆలమూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు హైవే పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.
=======================

## చాపరాయి వాగులో ఇద్దరు గల్లంతు ఆచూకీ కోసం పోలీసులు గాలింపు

రంపచోడవరం : భారత శక్తి, అక్టోబర్ 13:
పర్యాటక ప్రాంతాల్లో ఒకరోజు సరదాగా గడుపుదామని వచ్చిన పర్యాటకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రంపచోడవరం మండలం రంప సమీపంలోని కొత్త పాకల వద్ద చాపరాయి వాగులో ఇద్దరు ఆదివారం సాయంత్రం గల్లంతైనట్లు సమాచారం అందింది. కాకినాడ నుండి ఆరుగురు పర్యాటక ప్రాంతాలు తిలకించేందుకు వచ్చి ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. వచ్చిన ఆరుగురు వ్యక్తుల్లో ఇరువురు చాపరాయి వాగులో దిగి ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. ఈ విషయాన్ని రంపచోడవరం పోలీసులు ధ్రువీకరించారు. గల్లంతైన వ్యక్తులు ఆచూకీ కోసం గాలిస్తున్నామని, చీకటి పడటం వల్ల సోమవారం ఉదయం తిరిగి గాలింపు చర్యలు చేపడతామని పోలీసులు పేర్కొన్నారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది
===============================

## వేదిక్ యూనివర్సిటీ లో చిరుత సంచారం

తిరుపతి భారత శక్తి, అక్టోబర్ 13:
ఆదివారం రాత్రి వేదిక్ యూనివర్సిటీ హాస్టల్ వద్ద చిరుత సంచరించింది. హాస్టల్లోని విద్యార్థులు చిరుతను చూసి భయాందోళనకు గురయ్యారు. మూడు రోజులుగా ఎస్ వి యూనివర్సిటీ వేదిక్ యూనివర్సిటీ ప్రాంతాలలోనే చిరుత సంచరిస్తోంది. అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సిబ్బందికి ఫారెస్ట్ అధికారులు సూచనలు చేసారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్.. భారత శక్తి, అక్టోబర్ 13:
సురారం పోలీసు పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. సాయిబాబానగర్ ఎక్స్ రోడ్డులో అతివేగంతో కార్ ని కేటిఎం బైక్ ఢీకొట్టింది. ఘటనలో సాయికుమార్ (38) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని మల్లారెడ్డి హాస్పిటల్ కి తరలించారు.

## శ్రీవారి సేవలో పలువురు సినీ ప్రముఖులు

తిరుమల భారత శక్తి, అక్టోబర్ 13:
తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో నూతన వధూవరులు నార్ని నితిన్ దంపతులతో జూనియర్ ఎన్టీఆర్ సతీమణి లక్ష్మి ప్రణతి, ప్రముఖ బాలీవుడ్ సినీ నిర్మాత ఎక్తా కపూర్, సినీ కథానాయకి క్రితి శెట్టి, ప్రముఖ దర్శకుడు వెంకీ కుడుములు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.
దర్శన అనంతరం ఆలయం రంగనాయకుల మండపంలో సినీ ప్రముఖులకు వేదపండితులు ఆశీర్వచనం అందించగా?ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# బనకచర్ల డీపీఆర్ కోసం టెండర్లు

మహబూబ్ నగర ,భారత శక్తి, అక్టోబర్ 13:
పోలవరం?బనకచర్ల లింక్ ?ప్రాజెక్టు విషయంలో ఏపీ, కేంద్రం ఒక్కటయ్యాయి. ప్రాజెక్టుపై తెలంగాణతో పాటు కర్నాటక, తాజాగా మహారాష్ట్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని ఏపీ సీఎం చంద్రబాబు.. తన మిత్ర పక్షమైన బీజేపీ అండతో బనకచర్లపై వేగం పెంచారు. ఈ క్రమంలో డిటెయిల్డ్? ప్రాజెక్ట్? రిపోర్టు (డీపీఆర్) తయారీ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్లను పిలిచింది. అదే రోజు నుంచి సంస్థలకు టెండర్? డాక్యుమెంట్ అందుబాటులో ఉంచింది. ఈ నెల 22న ఉదయం 11 గంటల వరకు టెండర్?డాక్యుమెంట్లను సమర్పించేలా గడువు విధించింది. టెండర్?డిపాజిట్?రూ.7.75 లక్షలుగా పేర్కొన్న ఏపీ.. పని విలువను రూ.9.2 కోట్లుగా వెల్లడించింది. ఈ విషయమై 20 రోజుల క్రితమే తెలంగాణ సర్కార్‌కు కేంద్ర జలశక్తి శాఖ లేఖ రాసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రాజెక్టుకు టెక్నో ఎకనామికల్?అప్రైజల్స్?ఇవ్వబోతున్నామని ఆ లేఖలో పేర్కొన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను కొద్ది నెలల క్రితం కేంద్రానికి ఏపీ సమర్పించింది. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దంటూ కేంద్ర మంత్రికి సీఎం రేవంత్? రెడ్డి లేఖ రాయగా, ఈ మేరకు కేంద్రం రిప్లై ఇచ్చినట్టు తెలిసింది. ఏపీ చేపట్టిన పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రాజెక్టును వరద జలాల ఆధారంగా కడుతున్నట్టు ఏపీ చెబుతున్నదని.. అయితే, ఆ వరద జలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోగా మిగిలిన జలాలనే మళ్లిస్తారా లేదా అన్నది క్లారిటీ లేదని పేర్కొంది. ఎగువ రాష్ట్రాలు ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులకు దీని వల్ల నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేసింది. గోదావరి జలాలను కృష్ణా బేసిన్?మీదుగా పెన్నా బేసిన్‌కు తరలిస్తున్నారు కాబట్టి.. బచావత్?ట్రిబ్యునల్?అవార్డు ప్రకారం ఆ తరలించే జలాల్లో తమకూ వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్?పీఎఫ్ఆర్‌పై తాజాగా సెంట్రల్?వాటర్?కమిషన్?(సీడబ్ల్యూసీ)కు మహారాష్ట్ర తన అభ్యంతరాలను తెలియజేసింది. పీఎఫ్ఆర్‌లో పేర్కొన్న అంశాలపై ఎగువ రాష్ట్రాలు క్రాస్?ఎగ్జామినేషన్?చేసే అవకాశం ఇవ్వాలని కోరింది. 1978 బచావత్ ట్రిబ్యునల్ అవార్డు కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తున్న 80 టీఎంసీల జలాల్లో కృష్ణా బేసిన్‌లోని రాష్ట్రాలైన నాటి ఉమ్మడి ఏపీకి 45 టీఎంసీలు, కర్నాటకకు 21, మహారాష్ట్రకు 14 టీఎంసీల చొప్పున వాటాను కేటాయించిందని గుర్తు చేసింది.ప్రస్తుతం ఏపీ పోలవరం ద్వారా ఇప్పటికే 80 టీఎంసీలను మళ్లిస్తున్నదని, పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు మరో 243 టీఎంసీలను మొత్తంగా 323 టీఎంసీలను కృష్ణాకు మళ్లించనుందని పేర్కొంది. కాబట్టి బచావత్? ట్రిబ్యునల్ అవార్డు గతంలో నిర్దేశించిన నిష్పత్తి ప్రకారం ఆ మళ్లించే జలాల్లోనూ తమకు వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. కేంద్రం పీబీ లింక్ ప్రాజెక్టుకు అనుమతిస్తే అవార్డు ప్రకారం తమ వాటా వినియోగించుకుంటామని ఆ లేఖలో స్పష్టం చేసింది. ఇందులో పొరుగు రాష్ట్రాలతో సంప్రదించాల్సిన పనికూడా లేదని స్పష్టం చేసింది. వరద జలాల ఆధారంగా ప్రాజెక్టులను నిర్మించినట్టయితే.. వాటి డీపీఆర్‌ల తయారీకి మార్గదర్శకాలు ఉంటే పంపించాలని, తాము కూడా వరద ఆధారిత ప్రాజెక్టుల డీపీఆర్‌లను పంపుతామని మహారాష్ట్ర తెలిపింది
తమ రాష్ట్రంలోనూ విదర్భ తదితర కరువు పీడిత ప్రాంతాలున్నాయని ఆ లేఖలో గుర్తుచేసింది.బనకచర్ల విషయంలో ఏపీ దూకుడుపై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. బనకచర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దని స్వయంగా సీఎం రేవంత్?రెడ్డి, ఇరిగేషన్?శాఖ మంత్రి ఉత్తమ్?కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు.. రెండు రాష్ట్రాల సీఎంలతో కేంద్రం ఏర్పాటు చేసిన మీటింగులోనూ పాల్గొన్నారు.
ఆనాడు లోపల బనకచర్ల గురించి చర్చ జరగలేదని చెప్పినా.. ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు బయట మీడియాతో బనకచర్లను కట్టితీరుతామని చెప్పారు. ఇప్పుడు ఆ వ్యవహారం డీపీఆర్?తయారీకి టెండర్ల వరకు వచ్చింది. దీంతో ఈ వ్యవహారంపై ఈఎన్సీ జనరల్?తాజాగా పోలవరం ప్రాజెక్ట్? అథారిటీ (పీపీఏ)తో పాటు సెంట్రల్?వాటర్ ?కమిషన్?(సీడబ్ల్యూసీ)కు ఫిర్యాదు చేశారు. టెండర్ల ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లో ఆపాలని డిమాండ్?చేశారు. ఏపీ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టు చేపడ్తోందని, వరద జలాల కాన్సెప్టే లేనప్పుడు దాని ఆధారంగా ఎలా ప్రాజెక్టును చేపడతారని ప్రశ్నించారు. వెంటనే టెండర్ల ప్రక్రియను ఆపడంతో పాటు ముందుకు వెళ్లకుండా ఏపీని కట్టడి చేయాలని కోరారు.

# ఏళ్లుగా రిపేర్ లేని రోడ్డు

పూణె, భారత శక్తి, అక్టోబర్ 13:మన భారతదేశంలో కొన్ని ప్రయాణాలు చేసేటప్పుడు గతుకుల రోడ్లు.. డ్యామేజ్ అయినా రహదారులు కనిపిస్తూ ఉంటాయి. అయితే కొత్తగా వేసిన రోడ్డు సైతం కొన్ని రోజుల తర్వాత వెంటనే గుంతలు పడడం లేదా డ్యామేజ్ అవ్వడం జరుగుతుంది. కానీ పూణేలోని ఓ రోడ్డు 48 సంవత్సరాల కిందట వేయగా.. ఇప్పటివరకు ఆ రోడ్డు చెక్కుచెదరకుండా ఉంది. అంతేకాకుండా 2.5 కిలోమీటర్ల వరకు ఒక్క గుంత కూడా కనిపించదు. అసలు విషయం ఏంటంటే ఈ రోడ్డు నిర్మించే ముందే కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి ఒక సవాలు విసిరారు. 10 సంవత్సరాల వరకు ఈ రోడ్డుపై ఒక్క గుంత ఉన్న కూడా తిరిగి రోడ్డు మొత్తం వేస్తామని అన్నారు.. కానీ 48 సంవత్సరాల వరకు ఆ రోడ్డు నాణ్యతతో ఉంది. ఇంతకీ ఆ రోడ్డు పూణేలో ఎక్కడ ఉంది? దీనిని నిర్మించింది ఎవరు? ఆ తర్వాత వీరికి జరిగిన



నష్టం ఏంటిపూణే లోని జంగ్లీ మహారాజ్ రోడ్.. దీనినే ప్రస్తుతం ఏఓ రోడ్డు అని పిలుస్తున్నారు. శివాజీ నగర్ నుంచి దక్కన్ జింఖానా వరకు 2.5 కిలోమీటర్ల వరకు 6 రోడ్డు కనిపిస్తుంది. దీనిని 1976 జనవరిలో ప్రారంభించారు. 1972లో మహారాష్ట్రలో కరువు, మరదల కారణంగా పూణేలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసం అయ్యాయి. ఆ సమయంలో కొందరు రాజకీయ నాయకులు మాట్లాడుతూ ముంబైలోని రోడ్లు ఎన్నో వరదలు వచ్చినా కూడా తట్టుకొని ఎందుకు ఉంటున్నాయి? అన్న ప్రశ్నలు లేవనెత్తారు. దీంతో ముంబైకి చెందిన రెకాండో అనే సంస్థ హార్ట్ మిక్స్ హాట్ ఎతిలీ అనే టెక్నాలజీతో రోడ్లను నిర్మిస్తుందని కొందరు చెప్పారు. ఈ రికనీడో సంస్థను పార్శి సోదరులు నడిపేవారు. ఈ విషయం తెలుసుకున్న పూణేలోని కార్పొరేటర్ శ్రీకాంత్ శిలోరే పట్టుదలతో పార్శ బ్రదర్స్ కు శివాజీ నగర్ రోడ్డు కాంటాక్ట్ గా అప్పగించారు.అయితే వారు కాంటాక్ట్ లో పేర్కొన్న ప్రకారం.. 10 సంవత్సరాల వరకు రోడ్డు నాణ్యత దెబ్బతింటే తిరిగి పూర్తిగా నిర్మిస్తామని సవాల్ విసిరారు. వీరు ఈ రోడ్డు నిర్మించే సమయంలో నాణ్యతను ఉపయోగించి హాట్ ఎతిలీ టెక్నాలజీని ఉపయోగించారు. భవిష్యత్తులో కేబుల్స్, తుఫాను వంటి నీటి కాలువల కోసం రోడ్డు అంచున ప్రత్యేకంగా దక్టులను ఏర్పాటు చేశారు.ఈ విధంగా వారు వేసిన రోడ్డు 48 సంవత్సరాల వరకు నాణ్యతతో కూడుకొని ఉంది. ఇప్పటివరకు ఈ రోడ్డుపై ఎక్కడ గుంత ఏర్పడలేదు. 2010లో స్వల్ప మరమ్మతులు మినహా రోడ్డుకు నిర్వహణ ఖర్చులు ఎక్కడ అవసరం పడలేదు. అయితే దురదృష్టం ఏంటంటే ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత రికండో కంపెనీకి మళ్లీ కొత్త ప్రాజెక్టు రాలేదు. పార్శ బ్రదర్స్ వయసు ఎక్కువగా కారణంగా వారు మరో ప్రాజెక్టు చేపట్టలేదు అన్న ప్రచారం ఉంది. ఇటీవల వేసిన చాలా రోడ్లు, బ్రిడ్జిలు ఏడాది తిరగకముందే నాణ్యతను దెబ్బతింటున్నాయి. అలాంటి వారికి ఈ ఏఓ రోడ్డు స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు.

## మార్పులతో బీహార్ ఎలక్షన్స్

పాట్నా,భారత శక్తి, అక్టోబర్ 13:
బీహార్ అసెంబ్లీకి నవంబర్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ అమలు చేయని మూడు కీలక చర్యలను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. అధికార, విపక్ష పార్టీలకు అభ్యంతరం చెప్పే వీలు లేకుండా, ఈ మార్పులు ఓట్ల క్రమబద్ధమైన లెక్కింపు, ఫేక్ ఓటింగ్ నిరోధానికి దోహదం చేయనున్నాయి.ఈసీ చేపట్టిన మూడు మూడు మార్పుల్లో మొదటిది ఇది. ప్రతీ పోలింగ్ బూత్‌లో ఓటింగ్ ప్రారంభం నుంచి అంటే ఈవీఎంల స్టిక్కర్లు తొలగించి పోలింగ్ తర్వాత మళ్లీ ఈవీఎంలకు సీల్ వేసే వరకూ వెబ్‌కాస్టింగ్ జరుగుతుంది. నేరుగా ఈ ప్రసారం మానిటరింగ్ బృందాలకు చేరుతుంది. పోలింగ్ అనంతరం కూడా మానిటరింగ్‌పై సమగ్రంగా సంతకాలతో ధృవీకరణ ఉంటుంది. దీంతో రిగ్గింగ్, ఓట్ల దొంగతనం వంటి తప్పిదాలు తక్షణమే గుర్తించడం, నిరోధించడం సాధ్యం.ఇక రెండో కీలక మార్పు ఇదీ.. ఇప్పటి వరకు ఈవీఎం ఓట్లు సరిచూసిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరిగేది. ఇకపై ముందుగా పోస్టల్ ఓట్ల లెక్కింపు పూర్తయి చివర్లో ఈవీఎం ఓట్ల చివరి రౌండ్ కౌంటింగ్ జరుగుతుంది. పోస్టల్ ఓట్లలో అవకతవకలకు అవకాశమే లేకుండా, ఫలితాలపై ప్రభావం జరగకుండా ఉంటుంది.మూడోది అత్యంత కీలకమైనది ఇది. బుర్కా ధరించి వచ్చే మహిళా ఓటర్ల గుర్తింపుపై ప్రతిసారి వివాదం జరుగుతోంది. మిగతా సందర్భాల్లో బుర్కా తొలగించేందుకు అభ్యంతరం చెప్పని ముస్లిం మహిళలు.. పోలింగ్ కేంద్రాల్లో మాత్రం అభ్యంతరం చెబుతున్నారు. దీంతో ఈసారి అలాంట సమస్య ఉండకుండా ముస్లిం మహిళా ఓటర్ల బుర్కా తొలగించి ఓటర్ ఐడీ లేదా ఇతర గుర్తింపు కార్డుతో ముఖాన్ని పోల్చేందుకు అంగన్‌వాడీ మహిళలను నియమించారు. గుర్తింపు కార్డుతో ప్రత్యక్ష ముఖచిత్రం సరిపోలిన తర్వాతే ఓటు వేయాలని కొత్త విధానం

## ఘనంగా శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు

భూపాలపల్లి జిల్లా, భారత శక్తి, అక్టోబర్ 13:



తెలంగాణ తొలి శాసన సభాపతి, శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, సిరికొండ అభిమానులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచినారు అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిప ల్ మాజీ చైర్మన్ బండారి సంపూర్ణ రవి, శశి కాంత్ మాట్లాడుతూ... సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం భూపాలపల్లి జిల్లా ఏర్పాటు కావడానికి సిరికొండ మధుసూదనా చారి అనేక కృషి చేశారు నియోజకవర్గాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేసిన సిరికొండ పేరు స్థిర స్థాయిగా ఉంటుంది ప్రొఫెసర్ జయశంకర్ పేరు మీద భూపాలపల్లి జిల్లాను ఆనాడు కెసిఆర్ నాయకత్వంలో ఏర్పాటు చేయడం జరిగిందినియోజకవర్గం రోడ్లు అనేక అభివృద్ధి పనులను చేసిననాయకుడు సిరికొండ చెంచు కాలనీ వాసులకు ఇండ్లు కట్టించినారు వారిని అసెంబ్లీకి ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేసి తీసుకపోవడం జరిగింది అలాంటి నాయకుడిని ఎవరు మర్చిపోలేరు కావున వారి చేసిన అభివృద్ధి పనిని గుర్తు చేసుకుంటూ ఈరోజు వారి జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బండారి సంపూర్ణ రవి, శశి కాంత్, ఖలీద్, అగుర్ల శ్రీనివాస్, సూర రాజేష్, సదానందం, మాకోటి ఓదెలు,కిరణ్, తాళ్ళ శ్రీనివాస్, సుధాకర్, అనిల్, రంజిత్, పూర్ణ యాదవ్, మహిళ నాయకురాలు మేకల రజిత, ఓరుగంటి లక్ష్మీ,జెరుపుల గంగ, మియాపురం స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా నూతన డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుంది: ఎఐసి సి పరిశీలకులు శరత్ రౌత్

సూర్యాపేట,భారత శక్తి,అక్టోబర్ 13: ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు పారదర్శకంగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుని ఎంపిక చేయడం కోసం సంఘటన్ సృజన్ అభియాన్




కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏఐసిసి పరిశీలకులు శరత్ రౌత్ అన్నారు. ఈ కార్యక్రమానికి మీడియాలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆయన అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం నాడు జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమ మొదట గుజరాత్ లో విజయవంతంగా నిర్వహించిన తరువాత ,మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్,పంజాబ్, ఝూర?ండ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ శ్రేణుల నుండి అభిప్రాయం సేకరించి డిసిసి అధ్యక్షులు ఎంపిక చేసినట్టు ఆయన చెప్పారు. ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడం కోసం, దేశవ్యాప్తంగా యువతను కలవడం కోసం భారతదేశము యొక్క సమైక్యత సమగ్రత కోసం భారత్ జోడో యాత్రని కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మరియు మణిపూర్ నుంచి ముంబై వరకు చేపట్టి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలిశారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. యువ నాయకులు రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం పార్టీలో సంస్కరణలు తీసుకురావడంలో భాగంగా డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామాలలో తాను పర్యటిస్తానని అందరి అభిప్రాయాలు తెలుసుకుని డిసిసి అధ్యక్షుని ఎంపికలో యువతకు ప్రాధాన్యత ఇస్తూ, ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల నుండి ఆరుగురు పేర్లు ఏఐసిసికి పంపిస్తామని, వారిలో ఒకరిని డిసిసి అధ్యక్షునిగా ఎఐసిసి ఎంపిక చేస్తుందని ఆయన తెలిపారు. పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పౌర సమాజం ఎన్జీవోలను కలుస్తానని, ఎవరైనా తమ అభిప్రాయం తెలుపవచ్చని ఆయన అన్నారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయం ప్రకారం ఉత్తమమైన వ్యక్తులను తాను సెలెక్ట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్టీ కోసం లాభాపేక్ష లేకుండా పనిచేసే వారిని, పార్టి అబివృద్ధి కోసం పనిచేసే వారిని ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ఇటు ప్రభుత్వము ఇటు పార్టీ కూడా పటిష్టం అయ్యేవిధంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఏఐసిసి జనరల్ సెక్రటరీ చకిలం రాజేశ్వరరావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు, ఒబిసి రాష్ట్ర నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, బ్లాక్ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గేమ్ ఛేంజర్‌గా విజయవాడ రహదారి

హైదరాబాద్,భారత శక్తి, అక్టోబర్ 13:
తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య కేంద్రం విజయవాడ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గబోతోంది. 6-7 గంటల సమయాన్ని కేవలం 2 గంటల్లోనే చేరుకునేలా ఒక బృహత్తర ప్రాజెక్టు శరవేగంగా ముందుకు కదులుతోంది. రెండు నగరాల మధ్య కొత్త 6-లేన్ల హైవే నిర్మించడం ద్వారా రెండు నగరాల మధ్య దూరం కేవలం 2 రెండు గంటలకు తగ్గుతుందని భావిస్తున్నారు. సాధారణంగా ఈ రెండు నగరాల మధ్య ప్రయాణానికి దాదాపు 5 నుండి 6 గంటల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో 235 కిలోమీటర్ల పొడవైన ఈ కొత్త మార్గం అందుబాటులోకి వస్తే, ఇది ఈ ప్రాంత కనెక్టివిటీకి ఒక గేమ్ ఛేంజర్ గా మారనుంది.ప్రస్తుతం విజయవాడ ? హైదరాబాద్ మధ్య ఔఊ 65 ఉంది. ఇది నాలుగు లేన్ల రహదారి. దీన్ని 6 లేన్లకు విస్తరించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు దీనికి మోక్షం కలుగుతోంది. ఈ జాతీయ రహదారిని 6 లేన్లకు విస్తరించడంతో పాటు అత్యాధునిక సౌకర్యాలతో దీన్ని ప్రమాదరహితంగా తీర్చిదిద్దనున్నారు. 2 గంటల్లో ప్రయాణం సాధ్యమయ్యేలా యాక్సెస్ కంట్రోల్ ఎక్స్ ప్రెస్ హైవేని నిర్మిస్తారు. అంటే ఇరువైపులా కంచె వేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూస్తారు. తద్వారా గరిష్ట వేగం సాధ్యమవుతుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ నుంచి చౌటుప్పల్, నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, మునగాల, చిల్లకల్లు, నందిగామ, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, విజయవాడ వరకూ ఈ రహదారి ఉంటుంది.సాధారణంగా రోడ్డు ప్రాజెక్టుల్లో ఎదురయ్యే జాప్యాలకు భిన్నంగా, ఈ మెగా ప్రాజెక్టు పనులు శరవేగంగా కదులుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్లను వచ్చే ఏడాది మార్చి నాటికి ఖరారు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. పనులు వేగంగా పూర్తి చేసి, రోడ్డును త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ 6-లేన్ల హైవేను అత్యాధునిక ప్రమాణాలతో డిజైన్ చేస్తున్నారు. వాహనాలు సురక్షితంగా, సమర్థవంతంగా, గరిష్ట వేగంతో



ప్రయాణించడానికి వీలుగా రోడ్డు నిర్మాణం జరగనుంది. తద్వారా వేగాన్ని పెంచినా, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చూసుకోవడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశాలలో ఒకటి.ఈ ప్రాజెక్టు పూర్తయితే, కేవలం ప్రయాణ సౌలభ్యాన్ని మాత్రమే కాక, ఈ రెండు ప్రాంతాలు కూడా అభివృద్ధిలో గణనీయంగా మెరుగుపడతాయని అంచనా వేస్తున్నారు. దూరం, సమయం తగ్గడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం బాగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. అంతేకాక ఈ రెండు నగరాలతో పాటు మార్గం వెంబడి పెట్టుబడులు కూడా పెద్దఎత్తున తరలి వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద, ఈ కొత్త 6-లేన్ల రహదారి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వాణిజ్యం, ఆర్థిక వృద్ధి, ప్రజల ప్రయాణానికి మరింత సౌలభ్యం చేకూర్చనుంది. కీలకమైన మౌలిక సదుపాయాల మార్పుకు నాంది పలకనుంది.

## రూ. 251 కోట్లతో వనదేవతల ఆలయాభివృద్ధి పనులు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

ములుగు జిల్లా ప్రతినిధి,(తాడ్వాయి) అక్టోబర్ 13 (భారత శక్తి) : ములుగు జిల్లా, తాడ్వాయి మండలం మేడారం లోని అశేష భక్తుల కొంగుబంగారం శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం 251 కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితెలిపారు.
సోమవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 54 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్
పార్లమెంటు సభ్యుడు
బలరాం నాయక్, తో కలిసి మేడారం జాతర అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా పుష్ప గుచ్చాలు ఇచ్చి మంత్రులకు ఘన స్వాగతం పలికారు. మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని మంత్రులు ప్రత్యేక పూజలు చేశారు.
అనంతరం మంత్రులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. 90 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనిచేసి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.
:మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర పునరుద్ధరణ అభివృద్ధి పనుల పర్యవేక్షణను జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందించడం జరిగిందని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇన్చార్జ్ మంత్రివర్యులు అమ్మవార్ల పై ఉన్న భక్తి తో ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా అమ్మ వాళ్ళ దర్శనం జరగాలని మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రాముఖ్యత ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందాలని ఉద్దేశంతో అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న ఇన్చార్జ్ మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మేడారం సమ్మక్క సారమ్మ దేవతల సందర్శనార్థం భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతూ వస్తుందని, అభివృద్ధి పనులు అత్యంత వేగంగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సకాలంలో పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఒకే సమయంలో గుడి నిర్మాణం, అదేవిధంగా జాతర పనుల నిర్వహణ చేయాల్సి ఉంటుందని, అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని, పనుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గద్దెల విస్తరణ లో భాగంగా గ్రామస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదని గతంలో అధికారులు దూర దృష్టి లేకపోవడంతో గద్దెల ప్రాంగణంలోనే అన్ని నిర్మాణాలను చేపట్టారని వాటి ద్వారా ఇప్పుడు కొన్ని ఇబ్బందులు ఎదురవతున్న దృష్ట్యా అధికారులు అలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులను పూర్తిచేయాలని అన్నారు.
ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గతంలో మేడారం జంపన్న వాగుపై వంతెన నిర్మాణం కేవలం 45 రోజులలో పూర్తి చేయడం జరిగిందని అదేవిధంగా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి పనులు కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.
ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతర పనులను నిరంతరం పర్యవేక్షించడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చేసిన సూచనలను అధికారులు తూచా తప్పకుండా పాటిస్తూ జాతర వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు



లేకుండా పనులను పూర్తి చేయాలని తెలిపారు.
అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ....
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2026 జనవరిలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా తెలంగాణ కుంభమేళాగా పేరు ప్రఖ్యాతలు గాంచిన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతుందని తెలిపారు.
శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలను కోట్లాదిమంది భక్తులు తమ ఇలా వేల్పులుగా పూజిస్తారని దేవతల సందర్శనార్థం వచ్చే భక్తులకు అన్ని విధాలుగా ఎలాంటి లోటు పాట్లు జరగకుండా అత్యంత దగ్గరగా అమ్మవార్లను దర్శించుకోవడం కోసం కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.
మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను 90 రోజులలో పూర్తిచేయాలని ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశామని మేడారం అభివృద్ధి పనుల పురోగతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా ఇన్చార్జ్, స్థానిక మంత్రి, జిల్లా అధికారుల నుంచి తెలుసుకుంటున్నారని తెలిపారు.
పునరుద్ధరణ పనుల పర్యవేక్షణలో భాగంగానే ఇక్కడ జరుగుతున్న పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడం జరిగిందని కొన్ని విషయాలలో అధికారులకు తగు సూచనలు కూడా చేశామని ఎర్కొన్నారు. ఈ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర కేవలం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిపే జాతర కాకుండా నిరంతరం భక్తులు అమ్మవార్ల సందర్శనార్థం వస్తున్నారని భక్తుల ప్రయోజనాలు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం మేడారం ప్రాంతాన్ని శాశ్వత అభివృద్ధి చేయాలని దృఢంగా నిర్ణయం తీసుకున్నామని అన్నారు.ఇప్పటికే గద్దెల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడం కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 71 కోట్ల రూపాయల పనుల కోసం టెండర్లు పిలిచామని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా స్థానిక ఆడబిడ్డలు సమ్మక్క సారలమ్మ సహాయంతో వారి సహకారాలతో విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు.
2024 లో జరిగిన జాతరకు విచ్చేసిన భక్తుల సంఖ్య కంటే 2026 జనవరిలో జరిగే మహా జాతరకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వారి అందరి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎం.పి. బలరాం నాయక్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ, గాంధీనగర్ భూపాలపల్లి లో పోషణ మాసం కార్యక్రమం



భూపాలపల్లి జిల్లా (భారత శక్తి) అక్టోబర్ 13:
రేగొండ, గాంధీనగర్ భూపాలపల్లి ప్రాంతాలలో పోషణ మాసంకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీమతి సంధ్య, సుజాత, రజిత ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి జి. మల్లేశ్వరి హాజరయ్యారు.
కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూపోషకాహార లోపం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారకూడదు. ప్రతి అంగన్వాడీ టీచర్ తన పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను వివరించాలి. ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాల ద్వారా లభించే ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు శరీర రక్షణకు అవసరమైనవి. వీటి గురించి ప్రతి ఇంటికి అవగాహన కల్పించి, 'పోషణలోపం లేని సమాజం' నిర్మాణంలో అందరం భాగస్వాములం కావాలి" అన్నారు.
ఈ కార్యక్రమంలో లిలిగర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొనిలిలి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాణాసంచా విక్రయానికి అనుమతులు తప్పనిసరి

**-ప్రజల భద్రత పోలీసు ముఖ్య విధి**
**- సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహా**

సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 13:



దీపావళి పండుగను పురస్కరించు కుని బాణసంచా (పటాకులు) విక్రయానికి సంబంధించిన అధిక ారుల నుండి అనుమతులు తీసుకో వడం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ నరసింహా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే క్రాకర్స్ విక్రయం జరగాలి. అనుమతి లేకుండా ఇతర ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం నిషిద్ధం. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర సంఘటనలను నివారించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ గారు పేర్కొన్నారు. బాణాసంచా తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరపవద్దు అని స్పష్టం చేశారు.అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను పెట్టినట్లైతే వారిపై ఎక్స్-ప్లోజివ్ యాక్టు ప్రకారంగా కఠిన చర్యలు తీసుకొనబడును
లిక్రాకర్స్ విక్రయదారులకు సూచనలులిసంబంధిత అధికారుల నుండి ముందుగా అనుమతి పొందాలి.కేవలం గుర్తించిన ప్రదేశాల్లోనే విక్రయం చేయాలి.భద్రతా ప్రమాణాలు పాటించాలి.క్యూ పద్ధతి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి.నిభందనలు మించి ఎక్కవ ధరలకు అమ్మవద్దు.టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను.జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు.దుకాణాల మధ్య కనీస దూరం పాటించాలి.అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలి.విద్యుత్ లైన్ల దగ్గర బాణాసంచా నిల్వ చేయరాదు.మైనర్లు (చిన్నపిల్లలు) విక్రయంలో పాల్గొనరాదు.
జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి ప్రమాదాలకు దూరంగా ఉంటూ ఉత్సవాలు సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు కోరారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు ప్రారంభించండి: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 13 :



ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో రోడ్డు రవాణా సౌకర్యాలు లేని గిరిజన తండాలకు వెంటనే రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రధాన రోడ్లతో ఆ గిరిజన తండాలు అనుసంధానమయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ం జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, మట్టి రోడ్లను త్వరితగతిన మరమ్మతు చేసి, రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలుగ కుండా పునరుద్ధరించాలని కలెక్టర్ సూచించారు. ఎస్టీ%-%ఎస్డిఎఫ్ నిధులు సమర్థవంతంగా వినియోగించి, రహదారి కనెక్టివిటీ కల్పించాలని అన్నారు . గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పంచాయతీరాజ్ విభాగం నుండి మంజూరైన రహదారుల పనులకు టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాడైపోయిన రోడ్లు ,కల్వర్ట్స్ లకు ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు తీసుకుని తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు.గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను కూడా సమీక్షించారు.గిరిజన తండాలకు రహదారి కనెక్టివిటీ, అన్ని ప్రధాన తండాలలో రహదారులు అందుబాటులోకి వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న రోడ్ పనులపై వివరాలను అధికారులు సమర్పించారు.ఈ సమీక్షలో పంచాయతీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందిస్తాయి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి జిల్లా (భారత శక్తి) అక్టోబర్ 13:
సోమవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో అటవీశాఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం జోన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను సీసీఎఫ్ డా ప్రభాకర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అటవీశాఖ సిబ్బందితో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడల యొక్క స్ఫూర్తిని ప్రదర్శించారు. కలెక్టర్ రాహుల్ శర్మ, సింగరేణి కాలరీస్ కంపెనీ జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, ఎస్పీ సర్వీసులు చేయగా సిబ్బంది ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జోన్ స్థాయి అధికారుల మధ్య వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, చెస్, క్యారం, బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. అలాగే సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణపై నాటకాలు, పాటలు కూడా ప్రదర్శించనున్నారని సీసీఎఫ్ డా ప్రభాకర్ రావు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ సిబ్బంది సేవలను అభినందించారు. క్రీడలు ఆడటం వల్ల మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, మండల అటవీ అధికారులు, పరిశీలకులు, సామాజిక అటవీ సిబ్బంది, గ్రామ అటవీ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జోన్ స్థాయిలో విజేతలకు చివరి రోజు పురస్కారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడనుంది
ప్రారంభ మ్యాచ్ తొలుత ములుగు, ఆసిఫాబాద్ జిల్లాల జట్లు తలపడ్డాయి.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, సింగరేణి కాలరీస్ కంపెనీ జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి,ఐదు జిల్లాల డీఎఫ్ఓలు, అటవీ శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సివిల్ వివాదాల్లో పోలీసులు తల దూర్చవద్దు

**–గీత దాటితే వేటు తప్పదు: డీజీపీ శివధర్ రెడ్డి**

హైదరాబాద్, అక్టోబర్ 13(భారత శక్తి):



సివిల్ వివాదాల్లో పోలీసులు తలదూర్చవద్దని, సివిల్ వివాదా లను పరిష్కరించిన పోలీసు స్టేషన్లు, సంబంధిత అధికా రులపై తక్షణమే వేటు పడుతుందని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. హెూం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ ఎవరూ సివిల్ వివాదాల్లో తల దూర్చవద్దని కోరుతూ రాష్ట్ర పోలీసులనుద్దేశించి రాసిన అంతర్గత లేఖలో శివధర్ రెడ్డి పేర్కొన్నారు. సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయన్న సంగతి ప్రతి పోలీసుకూ తెలుసునని, అయినా వాటిపై దృష్టి సారించే అధికారు లపై కఠిన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదన్న డీజీపీ.. అవినీతి, అక్రమాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు..

## ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా (భారత శక్తి) అక్టోబర్ 13:
సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, సమయానికి చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని ఉప కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా (భారత శక్తి)అక్టోబర్ 13 : సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి అనంతరం సిబ్బంది బయో మెట్రిక్ హాజరు నమోదు, సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పర్యవేక్షణ, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరిశీలన, ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు వినియోగం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖాధికారి ముందస్తు అనుమతి లేకుండా సెలవులలో వెళ్లరాదని సూచించారు. సెలవు కొరకు మెసేజి చేయడం, టప్పాలో సెలవు దరఖాస్తు పంపడం చేయొద్దని నేరుగా కలిసి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏ అధికారి సెలవులో వెళ్లారో, ఫీల్డ్ కు వెళ్లారో తెలియడం లేదని పేర్కొన్నారు. అలాగే అన్ని శాఖల సిబ్బంది యొక్క బయోమెట్రిక్ నమోదును ఆధారంగా తీసుకుని వేతనాలు చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. హాజరు సక్రమంగా ఉండేలా ప్రతి అధికారి పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.
విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పాఠశాలలు, అన్ని శాఖల సంక్షేమ వసతి గృహాలను పరిశీలించి విద్యార్థులకు సందించే ఆహారం, వసతి, పరిశుభ్రత అంశాలను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, ప్రజలకు అందే ప్రయోజనాల సమీక్ష, మరియు ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని, అందరూ సమయపాలన, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టంచేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాయకుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్ష ఎంపిక

**–దేశవ్యాప్తంగా డీసీసీ ఎంపికలో నూతన ఒరవడికి ఏఐసీసీ శ్రీకారం.**
**–ప్రతిపక్షాల దుష్ప్రచారాలని కాంగ్రెస్ నేతలు ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలి.**
**–బాకీ కార్డులకు దోఖా కార్డులతో దీటైన రీతిలో ప్రజలకు అవగాహన కల్పించాలి.**

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)అక్టోబర్13:
ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో గుజరాత్ వేదికగా ప్రారంభమైన కాంగ్రెస్ సంఘటన్ శ్రియన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా నూతన డీసీసీ (డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ)ఎంపిక ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఉంటుందని వరంగల్,హనుమకొండ జిల్లాల ఏఐసీసీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ ప్రకటించారు.
సోమవారం హనుమకొండ జిల్లా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో జిల్లాల అబ్జర్వర్ లుగా విచ్చేసిన దుర్గం భాస్కర్,మసూద్,రేణుక
కో ఆర్డినేటర్ ఆదర్శ్ జైస్వాల్ కూడా పాల్గొన్నారు.
ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య ,ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , కే ఆర్ నాగరాజు ,ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.
హనుమకొండ జిల్లాలో ఉన్న అన్ని మండల ముఖ్య నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు , కార్యకర్తల సూచనలు,అభిప్రాయాలు కీలకం అని అన్నారు.నూతన జిల్లా డీసీసీ అధ్యక్షుల నియామకం విషయంలో రానున్న ఎన్నికలు బాధ్యత ఉంటుందని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ గుజరాత్ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అదే తరహాలో దేశ వ్యాప్తంగా




డీసీసీ ఎంపిక ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరి స్వేచ్ఛాయుత వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకంలో తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చని అన్నారు.
అనంతరం హనుమకొండ జిల్లా మండలాల నుంచి నాయకుల అభిప్రాయాలను,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు.
రానున్న గ్రామ,మండల,జిల్లా స్థాయి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం క్షేత్ర స్థాయిలో కృషి అవసరమని డీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.
బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాకి కార్డు పేరుతో ఎన్నికల నేపథ్యంలో ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రతి కాంగ్రెస్ నాయకుడు దోఖా కార్డు పేరుతో సరైన సమాధానం ఇవ్వాలని 10 ఏళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా 22 నెలల్లో ఏమి

# పొంగులేటిపై వరంగల్ మంత్రులు గరం..గరం..

వరంగల్, అక్టోబరు 12
మంత్రుల మధ్య వివాదం ముదురుతోంది. వరంగల్ ఎపిసోడ్ కొత్త టర్న్ తీసుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ ఫిర్యాదు చేశారు.తెలంగాణ మంత్రుల మధ్య చెలరేగిన వివాదంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంత్రుల మధ్య మనస్పర్థలు తమ కుటుంబ సమస్య లాంటిదన్నారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ తనతో మాట్లాడారని తెలిపారు. సమాచారం లోపం వల్ల చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయని, వాటిని పెద్దవి చేసి చూపొద్దని కోరారు. సీఎం రేవంత్ తో మాట్లాడి అన్ని సమస్యలను పరిష్కరిస్తానని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.మంత్రి పొంగులేటిపై ఇద్దరు మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ తనకు ఫిర్యాదు చేశారని తెలిపిన మహేశ్ కుమార్ గౌడ్.. ఈ సమస్యను తాను, సీఎం రేవంత్ పరిష్కరిస్తామన్నారు.వరంగల్ ఎపిసోడ్ కొత్త టర్న్ తీసుకుంది. నిన్నటివరకు కొండా సురేఖ.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఫిర్యాదు ఇచ్చారని భావించారు. కానీ, కొండా సురేఖతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సీతక్క కూడా కంప్లైంట్ ఇచ్చినట్లు పీసీసీ చీఫ్ తెలిపారు. మేడారం జాతరకు సంబంధించిన అంశంలో మంత్రుల మధ్య వివాదం తలెత్తింది. మేడారం జాతర పూర్తిగా సీతక్క నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. కొండా సురేఖ దేవాదాయ శాఖ పరిధిలోకి వస్తుంది.ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి హోదాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడ దాదాపు 71 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులను తన అనుచరులకు కట్టబెట్టాలని ప్లాన్ చేశారని మహిళా మంత్రులు ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోకి వచ్చే పనులకుసంబంధించి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నారు అంటూ కంప్లైంట్ ఇచ్చారు. మంత్రి పొంగులేటిపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాయడంతో పాటు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ కి ఫిర్యాదు చేశారు మంత్రి కొండా సురేఖ.దీనిపై స్పందించిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. సీఎంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు.
మంత్రుల మధ్య టెండర్ల వార్ తెరపైకి..
మేడారం మాస్టర్?ప్లాన్లో భాగంగా కొనసాగుతున్న పనులను మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రుల మధ్య టెండర్ల వార్ తెరపైకి రావటంతో పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ఇద్దరు మంత్రుల మధ్య పంచాయితీ వెనుక మరో కారణం కూడా ఉందన్న టాక్ వినిపిస్తోంది. కాంట్రాక్ట్ పంపకాల్లో తేడాలవల్లే విషయం రచ్చకెక్కిందనే టాక్ నడుస్తోంది.తన జిల్లాలో..పైగా తన శాఖలో జరిగే పనుల్లో పొంగులేటి జోక్యం ఏంటని సన్నిహితుల దగ్గర కొండా సురేఖ వాపోతున్నారట. ఇదే విషయంలో అంతర్గత పోరు కాస్త ఇప్పుడు రచ్చకెక్కినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ మధ్యే మంత్రి పొన్నం చేసిన దున్నపోతు కామెంట్స్పై పెద్ద దుమారమే లేచింది. దళిత సంఘాలు, మంత్రి అడ్లూరి డిమాండ్తో పెద్ద రచ్చ అయింది.దీంతో పీసీసీ చీఫ్ ఇద్దరు మంత్రులతో మాట్లాడి..పొన్నంతో క్షమాపణ చెప్పించి..అందరూ కలిసి టిఫిన్ చేసి ఇష్యూ సమసిపోయినట్లు చెప్పుకొచ్చారు. ఆ ఇష్యూ అలా చల్లబడ్డదో లేదో ఒక్క రోజు గ్యాప్లోనే మంత్రులు పొంగులేటి, కొండా సురేఖ వార్ వెలుగులోకి వచ్చింది. మరి ఈ వివాదానికి పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ ఎలా ఫుల్ స్టాప్ పెడుతారో చూడాలి మరి.
కాగా, ఇటీవల మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం విషయంలోనూ మహేశ్ కుమార్ గౌడ్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించారు. మంత్రులు పొన్నం, అడ్లూరి మధ్య రాజీ కుదర్చడంలో ఆయన కీ రోల్ ప్లే చేశారు.

## కాలువలోకి దూసుకుపోయిన కారు ప్రయాణికులు సురక్షితం

ఏలూరు అక్టోబరు 12కుక్కునూరు గ్రామ శివారులో కారు అదుపుతప్పి కల్వర్టును ఢీ కొట్టి కాలవలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదం లో కారులో ఉన్న భార్యభర్తలు సురక్షితం గా బయటపడ్డారు.

# పారదర్శకంగా డిసిసి అధ్యక్షులు నియామం:డిసిసి అధ్యక్షుల అబ్జర్వర్ అబ్రహం జాన్సన్

భూపాలపల్లి జిల్లా (భారత్ శక్తి) అక్టోబర్ 13:
డిసిసి అధ్యక్షుల నియామకాన్ని పారదర్శకంగా నియమించేందుకు గాను కాంగ్రెస్ పార్టీ అందరి అభిప్రాయాలతో ముందుకు వెళ్తుందని ఏఐసీసీ నేత, డిసిసి అధ్యక్షుల అబ్జర్వర్ అబ్రహం జాన్సన్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన సోమవారం డిసిసి అధ్యక్షుల ధరఖాస్తుల స్వీకరణ, నియామక అభిప్రాయాలపై నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అబ్రహం జాన్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా డీసీసీ అధ్యక్షుల నియామకంపై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇందులో పార్టీ కోసం పని చేసే ముఖ్య నేతలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ చేపట్టి, అందరి అభిప్రాయాలు సేకరించి పారదర్శకంగా అధ్యక్షుల నియామకం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా అబ్జర్వర్లుగా తాము హాజరు కావడం జరిగిందన్నారు. డిసిసి అధ్యక్షుల నియామకాలతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానుందని దాని ద్వారా అందరూ కలిసికట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.
అనంతరం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక



సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ అంచలంచెలుగా ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాలతో ముందుకు వెళ్లాలని చెప్పారు. పదవులు వచ్చినా, రాకున్నా అధైర్య పడకుండా ముందుకు సాగాలని ధైర్యం చెప్పారు. కష్టపడిన నాయకులు కార్యకర్తలను గుర్తించి పార్టీ తగిన నిర్ణయం తీసుకుంటుందని, వారికి తగిన పదవులు ఇస్తుందని ఎమ్మెల్యే చెప్పారు.
ఈ సమావేశంలో అబ్జర్వర్లు సాగరికరావు, నాగేందర్ రెడ్డి, సుబ్బారావు, సంజీవ్, నాయకులు కోట రాజబాబు, గూటోజు కిష్టయ్య, గుమ్మడి శ్రీదేవి, గాజర్ల అశోక్, చల్లూరి మధు, బట్టు కర్ణాకర్, సుంకరి రామచంద్రయ్య, గాదె సమ్మిరెడ్డి, భువన సుందర్, వివిధ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి..


**అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**




ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), అక్టోబర్ 13:
పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుల్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి పొంది ఖమ్మం కమిషనరేట్ కు కేటాయించబడిన పోలీస్ అధికారులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు
కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ రూపొందించిన కనీస మద్దతు ధరల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 13: సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కనీస మద్దతు ధరల పోస్టర్లను విడుదల చేశారు. సంచాలకులు, మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ వారు సరఫరా చేసిన ఎమ్ ఎస్ పి ధరలు, కాటన్ కాపాస్ కిసాన్ యాప్ కి సంబంధించిన కాటన్ ప్రొక్యూర్మెంట్ పోస్టర్ లను సోమవారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వారు రూపొందించిన కనీస మద్దతు ధరలు పోస్టర్లను రైతులకు ఉపయోగం కోసం రిలీజ్ చేయడం జరిగిందని వీటిని జిల్లాలోని ప్రతీ వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడి నుండి గ్రామ పంచాయతీలకు, రైతు వేదికలకు, మండల ఆఫీసులకు సరఫరచేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా దివాస్ ఫిర్యాదులపై వెంటనే పరిష్కరించాలి:

**జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్**



భూపాలపల్లి జిల్లా (భారత శక్తి) అక్టోబర్ 13:
జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే గారు మాట్లాడుతూ %–%ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుంది. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.అలాగే, ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ సీతారామారావు



సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి,అక్టోబర్ 13:
ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జిల్లా అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు ఆదేశించారు.సోమవారం ఆయన కలెక్టరెట్ సమావేశ మందిరంలో ప్రజవాణి లో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నా వాటి పై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.
నేడు నిర్వహించిన ప్రజవాణి లో భూములకు సంబంధించి 20 ఫిర్యాదులు, డి పి ఓ కి 6,మున్సిపల్ కమిషనర్ లకి 6, స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారికి 4, ఇతర అధికారులకు 21 ఫిర్యాదులు మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.
డిఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, హెూజింగ్ పి డి సిదార్థ, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి ఓ పద్మ, డి ఇ ఓ అశోక్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు , పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపర్టీడెంట్లు,అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుయ్యారు.

# జర్నలిస్టు వెంకటకృష్ణ మృతికి టి జె ఎఫ్ ఘన నివాళి

**–మంచి మిత్రుని కోల్పోయాం**
**–టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), అక్టోబర్ 13: స్కై లైన్ దినపత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్, టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఖమ్మం నగర ఉపాధ్యక్షులు వి. వెంకట కృష్ణారావు (50) ఆదివారం రాత్రి తీవ్రమైన గుండె నొప్పితో మృతి చెందారు. గుండె నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వెంకటకృష్ణను ఆస్పత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. జర్నలిస్టు వెంకటకృష్ణ మృతి వార్త సమాచారం తెలుసుకున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం సోమవారం శ్రీనగర్ కాలనీలోని మృతుని నివాసానికి వెళ్లి వెంకటకృష్ణ భౌతిక కాయం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా టీజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం జరిగిన అనేక ఆందోళన కార్యక్రమాలలో వెంకటకృష్ణ ముందుండి జర్నలిస్టుల శ్రేయస్సు కోసం చురుకుగ పని చేసిన వ్యక్తి అని, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ మంచి పేరును సంపాదించుకున్నారని, నిబద్ధత కలిగిన జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వెంకటకృష్ణ భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.జర్నలిస్టు వెంకటకృష్ణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, ఉపాధ్యక్షులు వనం నాగయ్య, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, 6టీవీ స్టాఫ్ రిపోర్టర్ కె . హరీష్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సంతోష్,పాలాబోయిన శ్రీకాంత్, నాగేశ్వరరావు కోణతాలపల్లి జర్నలిస్టు నాయకులు కాపర్తి నరేందర్, పానకాలరావు, ఉల్లోజు రమేష్ ,ప్రభాకర్ రెడ్డి, సాయి, మురళి, నరసింహారావు, పి సి డబ్ల్యూ నరేష్, సాక్షి హుస్సేన్, కళ్యాణ్, ఐకాన్ న్యూస్ లక్ష్మణ్, తోట గణేష్, సి కె న్యూస్ ఉపేందర్, ఐజెయు నాయకులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, మేడి రమేష్, నరసయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# 15న గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, అక్టోబర్ 13(భారత శక్తి):యూనిసెఫ్ సహకారంతో రాబోయే రోజుల్లో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జిల్లాలో చేపట్టే కార్యక్రమాలపై ఆ సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15తేదీన గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదు, అంగన్వాడీలు, ఆరోగ్య కేంద్రాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం మెరుగుపరచాలని ప్రతినిధులతో చెప్పారు. జిల్లాలో పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల నమోదులో భాగంగా జిల్లాలోని పాఠశాలల్లో విజయవంతంగా సాగుతున్న విటమిన్ గార్డెన్ గురించి తెలియజేయాలని అన్నారు. సమావేశంలో యూనిసెఫ్ వాష్ స్పెషలిస్ట్ ఆర్లికట్టి వెంకటేష్, కన్సల్టెంట్ ఫణీంద్ర, స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా సమన్వయ కర్తలు వేణు, రమేష్ పాల్గొన్నారు.

ప్రజావాణికి 271దరఖాస్తులు

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 271 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# గీతంలో విజయవంతంగా ముగిసిన టెక్ ఫెస్ట్ జోనల్స్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 13:
భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) బాంబే సహకారంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆసియాలోనే అతి పెద్ద సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్ %-% టెక్ ఫెస్ట్, ఐఐటీ బాంబే యొక్క ప్రాంతీయ రౌండ్ అయిన టెక్ ఫెస్ట్ హైదరాబాద్ జోనల్స్ 2025ను విజయవంతంగా నిర్వహించింది. గీతంలోని ఈఈసీఈ విభాగంతో పాటు జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహించిన ఈ టెక్ ఫెస్ట్ జోనల్స్ పోటీలు విద్యార్థులలో ఆవిష్కరణ, సమస్య పరిష్కారం, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అదే సమయంలో వారి నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి జాతీయ వేదికను అందించారు.హైదరాబాదు ఎడిషన్ లో నాలుగు ప్రధాన పోటీలు జరగ్గా, ఈ ప్రాంతంలోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. కోడ్ కోడ్: ఆన్ లైన్ కోడింగ్ ఛాలెంజ్ (తొమ్మిదో తరగతి నుంచి ఇంజనీరింగ్ చివరి ఏడాది విద్యార్థుల వరకు)మెష్ మెరైజ్: లైన్ ఫాలోవర్ రోబోటిక్స్ ఛాలెంజ్
కోజ్మో క్లెంచ్: పిక్ అండ్ ప్లేస్ మాన్యువల్ నియంత్రించే కంట్రోల్డ్ బాట్ పోటీటీఎఫ్ వో (టెక్ ఫెస్ట్ ఒలింపియాడ్): పాఠశాల విద్యార్థుల కోసం టెక్నికల్ క్విజ్ (8-10 తరగతులు)గీతంలోని ఆరుగురు అధ్యాపకులు, 40 మంది విద్యార్థి వాలంటీర్లు, ఇద్దరు సాంకేతిక సిబ్బంది సమన్వయంలో దాదాపు 400 మందికి పైగా ఔత్సాహిక విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు అసాధారణమైన సృజనాత్మకత, బృంద కృషి, ఆవిష్కరణలను ప్రదర్శించి విజయవంతంగా ముగిశాయి. ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవిల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్, బి. బాలాజీ నాయక్ సమన్వయం చేశారు. విద్యార్థి సమన్వయకర్తలు ఎం.గౌరీశంకర్, ఎ.వేణురెడ్డి తదితరులు అంకితభావంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించి, విజయవంతం చేయడానికి కృషి చేశారు.

# పేద కుటుంబానికి పక్కాఇళ్లే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, అక్టోబర్13(భారత శక్తి):ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అర్హత కలిగి మిగిలిపోయిన లబ్ధిదారులకు సైతం ఇళ్లు మంజూరు చేస్తామని సుడా ఛైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నగరంలోని బొమ్మకల్, కరీంనగర్ రూరల్ మండలంలోని ముగ్దుంపూర్, చర్లభుత్కూర్, చామన్ పల్లి, జూబ్లీ నగర్ గ్రామాల్లో పలువురు ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. యాభై ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని పనులు ప్రారంభించి లబ్ధి దారులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే ఇళ్లు కట్టించడం జరుగుతుందని, గత ప్రభుత్వాలు మాటలకే పరిమితన్నారు. అర్హులై ఇళ్లు మంజూరు కాలేని ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో తప్పకుండా మంజూరు చేస్తామ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, మండల అధ్యక్షులు కామరెడ్డి రాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, నాయకులు మీసాల సాయిలు, గంగయ్య, నరసయ్య, కూర నరేష్ రెడ్డి, బుర్ర నారాయణ, రంగయ్య, జగ్గాని కనకయ్య, శంకరయ్య, బుర్ర గంగయ్య, రామస్వామి, దామోదర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, బుసా సాయి, రాము, సుదర్శన్, బుర్ర హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ దంపతులపై హత్య హత్యాయత్నం

## కేసు ఛేదించిన గంగాధర పోలీసులు

### నిందితుడు అరెస్టు, రిమాండ్: సి పి గౌస్ ఆలం

కరీంనగర్, అక్టోబర్ 13(భారత శక్తి):
ఇటీవల జరిగిన వృద్ధ దంపతులపై హత్యాయత్నం, హత్య కేసులో గంగాధర పోలీసులు కీలక పురోగతి సాధించారు. ప్రధాన నిందితుడు కత్తి శివ (37) ను అరెస్టు చేసి, దొంగిలించిన బంగారు ఆభరణాలు, నేరానికి ఉపయోగించిన మత్తు మాత్రలను, సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ సంఘటన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూగర్షకుర్తి గ్రామానికి చెందిన గజ్జల శంకరయ్య (76), భార్య గజ్జల లక్ష్మి (70)లు ఒంటరిగా ఉంటున్నారు. దంపతుల ఇంటి సమీపంలో నిందితుడు కత్తి శివ అప్పుడప్పుడు మందులు, ఇంటి సామానులు తీసుకువచ్చి సహాయపడేవాడని చెప్పారు. శివ ఆన్ లైన్ లో బెట్టింగ్ లు, పేకాటకు అలవాటు పడి, అప్పులు, ఖర్చులు, జల్సాల నిమిత్తం డబ్బులు అవసరము అయినాయి, దీంతో గజ్జల శంకరయ్య, లక్ష్మిలను చంపి, లక్ష్మి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించాలని పథకం వేశాడనీ నిందితుని విచారణలో వెల్లడించన్నారు. ఇద్దరిని డైరెక్ట్ గా హత్య చేస్తే దొరికిపోయి తనకు శిక్ష పడుతుందని తెలిసి, వాళ్ళకే అనారోగ్యం బారినపడి చనిపోయారు అని క్రియేట్, చేశాడనీ, మరణించాక బంగారం దొంగతనం చేయాలన్న ఉద్దేశ్యముతో, ప్లాన్ ప్రకారం తాను గతంలో ముంబైలో కల్లు దుకాణంలో పని చేశాడని, ఆ కల్లు దుకాణము యజమాని మత్తు కోసం కల్లులో కలిపే టాబ్లెట్లు ఎవరికి తెలియకుండా దాచుకుని, తేదీ అక్టోబర్ 7, 2025 ఉదయం 08:30 గంటల సమయంలో, శంకరయ్య, లక్ష్మిలకు జ్వరం, జలుబు , దగ్గు, ఒళ్లు నొప్పులు ఉన్నాయని తెలుసుకొన్నాడనీ చెప్పారు. తన దగ్గరున్న (మత్తు)మాత్రలు వేసుకుంటే నయం అవుతుందిని నమ్మించి, ఇద్దరు ఒక్కొక్కరు ఆరు మాత్రలు చొప్పున మింగేలా చేశాడు. వేసుకున్న రెండు గంటల తరువాత ఆ ఇద్దరు వృద్దులు మత్తులోకి వెళ్లిన తర్వాత, నిందితుడు లక్ష్మి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించి పరారయ్యాడు. అనంతరం గ్రామంలోని కట్ల శ్రీనివాసాచారి గోల్డ్ స్మిత్ వద్ద ఆ బంగారాన్ని అమ్మి రూ.1,85,000/- నగదు తీసుకున్నట్లు విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఆ బంగారం కొన్నటువంటి




శ్రీనివాసాచారి వద్ద గతములో కత్తి శివ తన బార్య బంగారు నగలు అమ్మయినందున, అతను నమ్మి, ఆ బంగారం కొని, శివకు డబ్బులు ఇవ్వడం జరిదిందన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న వృద్దులు శంకరయ్య, లక్ష్మిని సాయంత్రం ఆసుపత్రికి తరలించగా, అక్టోబర్ 08, 2025 మధ్యాహ్నం శంకరయ్య చికిత్స పొందుతూ మరణించాడు. వృద్దురాలు లక్ష్మి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉన్నదనీ తెలిసింది.

నిందితుడి అరెస్టు, స్వాధీనం:

నిందితుడు కత్తి శివ(37) మత్తు మాత్రలను పారేయడానికి వెళ్తున్న సమయంలో పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించి, పారిపోతుండగా పట్టుకున్నారనీ చెప్పారు. నిందితుడి వద్దనుంచి 25వేల నగదు,11 మత్తు మాత్రలు, 20.250 మిల్లీ గ్రాముల బంగారు పుస్తెల తాడు,టెక్నో ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పూర్తిగా వ్యసనాలు, అప్పుల కారణంగానే నిందితుడు ఈ దారుణానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందనీ, నిందితుడిపై హత్య, దోపిడీ తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించడం జరుగుతుందనీ చెప్పారు. మొదట అనుమానాస్పద మృతిగా ఈ కేసును నమోదు చేసుకుని, డిటెక్ట్ చేయుటకు ఛాలెంజ్ గా తీసుకున్న ఎసిపి రూరల్ విజయ కుమార్ ఆద్వర్యంలో సిఐ ప్రదీప్ కుమార్, ఎస్ ఐ వంశీకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ చారి కానిస్టేబుల్ లు జంపన్న అరవింద్ లను సిపి అభినందించినారు.

# డిజిటల్ హ్యుమానిటీస్ పై అధ్యాపక వికాస కార్యక్రమం

- గీతంలో ప్రారంభమైన మూడు రోజుల కార్యక్రమం
- తమ నైపుణ్యాలను పంచుకుంటున్న జాదవ్ పూర్ వర్సిటీ, ఐఐటీ ఢిల్లీ అధ్యాపకులు

సంగారెడ్డి,భారత శక్తి, ప్రతినిధి అక్టోబర్ 13:
గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'డిజిటల్ హ్యుమానిటీస్'పై నిర్వహిస్తున్న మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్డీపీ) సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది. సాంప్రదాయ మానవీయ శాస్త్రాలను (హ్యుమానిటీస్) అభివృద్ధి చెందుతున్న డిజిటల్ టెక్నాలజీలతో అనుసంధానించే కీలక సాధనాలు %-% వచనం (టెక్ట్), శ్రవణం (ఆడియో) వంటి వాటిని డిజిటలైజేషన్ చేయడం, మెటాడేటా సృష్టి, నిర్వహణ, డేటా విజువలైజేషన్, టెక్ట్స్ విశ్లేషణలో అధ్యాపక సభ్యులకు ఆచరణాత్మక శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమ లక్ష్యం.
ప్రారంభ కార్యక్రమంలో జాదవ్ పూర్ విశ్వవిద్యాలయంకు చెందిన ప్రముఖ ప్రొఫెసర్లు చాలా లోతైన, ఆలోచింపజేసే ప్రసంగాలు చేశారు. స్కూల్ ఆఫ్ కల్చరల్ టెక్ట్స్ అండ్ రికార్డ్స్ (ఎస్ సీటీఆర్) డైరెక్టర్ ప్రొఫెసర్ అభిజిత్ గుప్తా, డిజిటల్ సంరక్షణలో తన విస్తృత అనుభవాన్ని పంచుకుంటూ డిజిటైజేషన్ చేసి, వాటిని భవిష్యత్తు తరాలకు పనికొచ్చేలా సంరక్షించడం (ఆర్కైవింగ్): ఎస్ సీటీఆర్ ప్రయాణం అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. ఎస్ సీటీఆర్ లోని రిప్రోగ్రాఫర్ డాక్టర్ అమృతేష్ బిశ్వాస్ 'జ్ఞానాన్ని సంగ్రహించడం: ఫోటోగ్రఫీ, డిజిటలైజేషన్, డిజిటల్ ఆర్కైవ్ లను నిర్మించడం', 'వినగల గతాన్ని కాపాడటం: సౌండ్ ఆర్కైవింగ్, డిజిటలైజేషన్' అనే అంశాలపై చాలా విలువైన విషయాలను సదస్యులతో పంచుకున్నారు.తొలుత,



జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు స్వాగత వచనాలతో ఆరంభమైన ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఇక రానున్న రెండు రోజులలో ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ అర్జున్ ఘోష్, జాదవ్ పూర్ వర్సిటీ ఎస్ సీటీఆర్ పరిశోధక విద్యార్థిని రీసూమ్ పాల్ వంటి ప్రముఖ వక్తలు తమ నైపుణ్యం, ఆచరణాత్మక అంతర్దృష్టులను పంచుకోనున్నారు. ఈ మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని నిర్వాహకులు డాక్టర్ జోంధలే రాహుల్ హిరామన్, డాక్టర్ బనేకర్ తుషార్ వినాయక్, డాక్టర్ రెస్మి పాడియన్ ల మద్దతుతో డాక్టర్ సయంతన్ మండల్ సమన్వయం చేస్తున్నారు.గత ఏడాది డిజిటల్ హ్యుమానిటీస్ పై నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమానికి కొనసాగింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. డిజిటల్ యుగంలో విద్యా ఆవిష్కరణ, అంతర్ విభాగ నైపుణ్యాలను పెంపొందించడంలో గీతం యొక్క నిరంతర నిబద్ధతను ఈ ఎఫ్డీపీ ప్రతిబింబిస్తోంది.

# సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకం: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

## - కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం వారోత్సవాల

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 13:
సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా ౧- జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం - 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ... ప్రతి సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకమని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అధికారులు వ్యవహరించాలని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారుల వివరాలతో బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. ఈ చట్టంలో పొందుపర్చిన మినహాయింపులు తప్ప మిగతా అన్ని విషయాల్లో




ప్రజలు కోరిన సమాచారాన్ని చట్టం ప్రకారం అందించాలి. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సామాన్య ప్రజలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం తెలుసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఈ చట్టం కింద వచ్చినా ఈ చట్టం కింద వచ్చిన దరఖాస్తులను నిర్మిత గడువు లోగా సమాచారం అర్జీదారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర పేరుతోదోచుకుంటున్న మంత్రులు,కాంట్రాక్టర్లు

## - ఆదివాసీల అస్తిత్వంపై పెత్తందారుల దాడులు: బీఆర్ఎస్ బడే నాగజ్యోతి

ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 13 (భారత శక్తి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనుల పేరుతో అధికార పార్టీ మంత్రులు కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. జాతర పనుల్లో అవకతవకలు జరుగుతున్నాయని కమిషన్లపై కాంట్రాక్టర్లు మంత్రుల మధ్య బహిరంగ టెండర్లు జరుగుతున్న రగడపై నాగజ్యోతీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.మేడారం జాతర ఖ్యాతిని మంటగలుపుతున్న పాలకులు కేవలం కమిషన్లు, కాంట్రాక్టుల కోసమే పాలకులు, మంత్రులు హడావిడి చేస్తున్నట్లు కనిపిస్తోందని, రూ. 71 కోట్ల విలువైన టెండర్ల విషయంలో మంత్రులు కొండా సురేఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల మధ్య విభేదాలు, ఫిర్యాదులు బహిరంగంగా బయటపడటం ఈ దోపిడీకి నిదర్శనమని విమర్శించారు.ఆదివాసిల సంస్కృతి పట్ల నిర్లక్ష్యం, మేడారం జాతర యావత్ దేశ ప్రజల విశ్వాసం, ఆదివాసీ అస్తిత్వానికి, సంస్కృతికి ప్రతీక. పనులకేటాయింపులో పెత్తందారుల, పెట్టుబడిదారుల జోక్యం పెరిగి, సమ్మక్క-సారలమ్మ పౌరుషాన్ని, కొమురం భీం వారసత్వాన్ని ప్రశ్నించే విధంగా ఈ జాతరను కేవలం 'లాభార్జన జాతర'గా మార్చే ప్రక్రియ జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

# కరాటే ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి సన్మానించిన టిఎన్జీవోస్ నాయకులు



కరీంనగర్, అక్టోబర్ 13(భారత శక్తి):
ప్రపంచ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై నగరంలోని జరిగిన బోధి వరల్డ్ రికార్డ్ అధికారిక ప్రయత్నంలో పాల్గొని అప్రిసియేషన్ సర్టిఫికేట్ అందుకోవడం అభినందినయమని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి న్నారు. తొలి ప్రయత్నంలోనే అన్వర్ ఖాన్ కుమారులు ఫర్హాన్ ఖాన్, అర్మాన్ ఖాన్‌లను కరాటే అప్రిసియోషన్ సరిపికేట్లు అందుకోవడం జిల్లాకు గర్వకారణం అన్నారు. సోమవారం వారిని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్వర్ ఖాన్ కుటుంబసభ్యులను కరాటేలో ప్రావీణ్యం సాధించేలా తీర్చిదిద్దడంతోపాటు, పేద విద్యార్థులకు స్వీయ రక్షణ, ఆత్మస్థైర్యం పెంపొందించే శిక్షణ అందిస్తూ కరీంనగర్‌కు గౌరవం తెచ్చారనీ పేర్కొన్నారు. క్రీడలు పిల్లల్లో మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా నలబడే శక్తినిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సర్దార్ హరేమేందర్ సింగ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ రాజు, కోటేష్ లు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

## - ప్రజావాణి 38 దరఖాస్తులు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 13 :
జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని



జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 38 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు . అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి సారించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిసి ప్రెసిడెంట్ ఎన్నికపై అభిప్రాయ సేకరణ

- హాజరైన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- డిసిసి అధ్యక్షురాలు టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 13:
డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ ఎన్నికపై నియోజకవర్గ కాంగ్రెస్



నేతల నుంచి వ్యక్తిగత అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు ఏఐసీసీ అబ్జర్వర్ జరిత పేర్కొన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ప్రెసిడెంట్ పదవి కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అధ్యక్ష పదవి ఎంపికలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలు 50 ఏళ్లలోపు వారికి 50 శాతం రిజర్వేషన్ కూడా ఉంటుందని వెల్లడించారు. మిగతా వారికి 50 శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. ఈ పదవికి ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు యూత్ మహిళ మైనారిటీ గిరిజన ఎస్సీ కాంగ్రెస్ సీనియర్ నేతల నాయకులతో వ్యక్తిగతంగా మాట్లాడి అభిప్రాయాలు సేకరించారు. సంగారెడ్డి సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు స్థానిక నాయకులు, కార్యకర్తలు పార్టీ పటిష్టత డిసిసి అధ్యక్ష పదవి ప్రాధాన్యత అంశాలపై కూలంకషంగా దిశా నిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన సంసిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు సభ్యులు మైనారిటీ గిరిజన ఎస్సీ కాంగ్రెస్ నేతలు ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి : జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 13: ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల వినతులను జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 90 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.

## జీవితం నా కోసం కాదు మీ కోసం

ఏడు దశాబ్దాల నా జీవిత
కాల చక్రంలో ఉత్థాన
పతనాలెన్నోబాల్యంలో
చిలిపి చేష్టలు
యవ్వనంలో ధైర్య
సాహసాలు అనుకున్నది
చేసి అందరితో
పంచుకొని పరవశించిన
తుంటరి చేష్టలు

లక్ష్య సాధనలో ఎదురైన
నిరాశ నిస్పృహలు
ఉద్యోగ ఎంపికల్లో జరిగిన
ఇంటర్వ్యూ ల్లో
అనుభవించిన తీపి
పకాలు ఎదురైన చేదు
అనుభవాలు

అధ్యాపకుల ఆజ్ఞలు
ఆదేశాలు సలహాలు సూచనలు
నా జీవితానికి దారిదీపమై
నిల్చిన రోజులు క్లాస్మేట్స్ తో
ఆడిన ఆటలు పాడిన పాటలు
ఆడిన నాటకాలు పొందిన
బహుమతులు పరీక్షల్లో
సాధించిన ప్రతిభకు
అధ్యాపకుల చేత అందుకున్న
ప్రశంసలు తోటి విద్యార్థుల
అభినందనలు

తల్లి తండ్రుల ఆశీర్వాద
ప్రోత్సాహక వాక్యాలు
జీవితంలో ఉన్నత స్థాయిలో
ఉత్తమ వ్యక్తిగా రాణిస్తావన్న
తల్లి తండ్రుల ప్రోత్సాహక
ఆశీర్పూర్వక అభినందన
మాటలు నాలో పట్టుదలను
సంకల్పానికి పునాది వేసిన
గొప్ప మూలధనంగా నిలిచిన
రోజుల్ను పకమొస్తున్నాయి

నాలో ఏదైనా సాధించాలన్న
తపనను ప్రజ్వలింప చేసిన
రోజుల జ్ఞాపకాల మాల గుర్తుకు
వచ్చిన వేళ మదిలో స్పురణకు
తెచ్చిన సంఘటనలు

నా ఏడు పదుల జీవితం
పలు సమస్యల మీ
పరిష్కారానికి వేదిక
కావడం గర్వంగా
ఉంది కుటుంబ జీవితం
సామాజిక జీవితం మధ్య
సమతుల్యతను పాటిస్తూ
సామాజిక చైతన్యమే
ఊపిరిగా సాహితీ
సాంస్కృతిక వికాసం కోసం
పరిశోధనాత్మక రచనలతో
సృజనశీలత అర్థశాస్త్ర పరిజ్ఞాన
పరివ్యాప్తికి4 దశాబ్దాలుగా 200
మందికి అర్థశాస్త్ర విదార్థులకు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
అధ్యక్షునిగా మెరిట్
అవార్డ్స్ ఇవ్వగా వారు
అర్థశాస్త్ర లెక్చరర్స్ గా
కళాశాలల్లో ఉత్తమ
అధ్యాపకలుగా
రాణిస్తున్నారు
నా సామాజిక సేవలు
బోధన సేవలు
యువతకు స్ఫూర్తి గా
నిలిచినందుకు
సంతోషంగా ఉంది

అధ్యాపక వృత్తిలో ఉత్తమ
అధ్యాపక అవార్డుతో
గుర్తించబడిన రోజులు

నాకోసం కాదు మీకోసం అనే
నినాదాన్ని స్ఫూర్తిగా
తీసుకుని ఎన్ ఎస్ ఎస్
జాతీయ శిబిరంలో మీడియా
కన్వీనర్గా జాతీయ స్థాయి
ఉత్తమ ఎన్ ఎస్ ఎస్
యూనిట్ అవార్డ్ పొందిన
యూనిట్ కు సలహాదారుగా
చేసిన సేవలు
చిరస్మరణీయాలుజి

ఎన్ఎస్ఎస్ అధికారిగా
యువతలో సామాజిక
సేవా తత్పరతను పెంచిన
ఎన్ఎస్ఎస్ శిబిరాలు
గుర్తుకొస్తున్నాయిజి

గ్రామీణ క్రాంతి పదం
జన్మభూమి ఎయిడ్స్ నోడల్
లెక్చరర్ ఎకనామిక్స్ ఫోరం
మెరిట్ అవార్డ్స్ పలు జిల్లా
రాష్ట్ర జాతీయ స్థాయి
అర్థశాస్త్ర సెమినార్లలో
సమర్పించిన పరిశోధక
పత్రాల సంఘటనలు

బీసీ రాజ్యాధికార సాధన
బీసీ రిజర్వేషన్స్ పై రాష్ట్ర
జాతీయ స్థాయి బీసీ కమిషన్
కు సమర్పించిన విజ్ఞప్తులు

పలు సామాజిక స్వచ్ఛంద
సంస్థల ఇచ్చిన అవార్డ్స్
ఉత్తమ అధ్యాపకుడు
ఉత్తమఆర్థికవేత్తగా ఉత్తమ
సామాజిక చైతన్య శీలిగా
తెలంగాణ ఆణిముత్యం
లాంటి అవార్డుల అభినందన
మందార మాలలు
గుర్తుకొస్తున్నాయిజి

అధ్యాపకు లోకం విద్యార్థి
లోకంతో విహారయాత్రల
మధుర జ్ఞాపకాలు
సంఘటనలుమర్చిపోని
మరువలేని జీవిత
సంతోషాల సమాహారం
గుర్తుకొస్తున్నాయిజి

యోగ ధ్యానం విహార
యాత్రలు ఆధ్యాత్మికత
నా ఆరోగ్య ఆనందకర
జీవితంలోభాగమై నిత్య
సంతోషాల సందడికి
దోహదపడిన రోజులు

నా శ్రేయస్సును కోరే
ఆత్మీయుల స్నేహితుల
నవ్వులు పువ్వులై
వికసించిన మానవీయ
పరిమళాలసుగంధాలు
నాలో ప్రశాంతతను
తెచ్చిన రోజులు
గుర్తుకొస్తున్నాయిజి

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ
ఎకనామిక్ ఫోరం
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
కరీంనగర్9440245771



# మహిళా సాధికారితతో ప్రజాస్వామ్య పరిపుష్టి

దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలైనప్పటికి శాస్త్ర 'సాంకేతిక రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగినప్పటికీ స్త్రీ' పురుష అసమానతలు తగ్గడం లేదు. లింగ వివక్షను దాటుకుని విద్య'ఉద్యోగ'వ్యాపార' 'వాణిజ్య రంగాల్లో స్త్రీలు పురుషులతో పాటు సమానంగా పోటీపడి దూసు కుపోతున్నారు.

**పాలనాధికారానికి దూరం మహిళలు**

రాజకీయ రంగంలో మహిళా ప్రజాప్రతినిధులు నిర్ణయాలు తీసుకునే స్థానం పొందలేకపోతున్నారు. నిజమైన నిర్ణయాధికారానికి దూరంగా ఉండే పరిస్థితులు నెలకొనడం శోచనీయం.

**లింగ సమానత బిసామాజిక న్యాయం**

మన ప్రజాస్వామ్యంలో అన్ని స్థాయిల్లో ముఖ్యంగా రాజకీయ రంగంలో లింగ సమానత్వం సాధిస్తే మహిళా హక్కుల సంరక్షణ సాకారమై సామాజిక న్యాయానికి బాటలు వేస్తుంది.

స్త్రీ 'పురుషులకు సమాన అవకాశాలుబిసుపరిపాలన స్థానిక సంస్థల్లో' శాసన సభ' శాసన మండలి' లోకసభ రాజ్యసభ' అన్ని స్థాయిల్లో స్త్రీలకు 'పురుషులకు సమాన చోటు కలిపిస్తే ప్రజాస్వామ్యం పరిపుష్టమై ప్రభావశీలమైన సుపరిపాలన ఏర్పడుతుంది.

రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరుతాయి.

**నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యంబి గుణాత్మక మార్పులు**

రాజకీయ నిర్ణయాధికారల్లో మహిళల భాగస్వామ్యం పెరిగితే సమాజం' నైతికంగా ఆర్థికంగా 'సాంకేతికంగా పాలనాపరంగా 'ఎదిగి గుణాత్మక మార్పులు చేసుకుంటాయి.

**ప్రపంచంలోబి మహిళా ప్రజా ప్రతినిధుల వాట బిభారత్ స్థానం**

ప్రపంచ వ్యాప్తంగా 190దేశాల్లో దిగుసభల్లో మహిళా ప్రజాప్రతినిధుల సంఖ్యలో భారత్ ది 148వస్థానం ఉందని ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ వెల్లడించింది .మొత్తం ఎమ్మెల్యేల్లో మహిళల సంఖ్య 10 శాతం దాటిన రాష్ట్రాలు అతితక్కువగా ఉన్నాయి.

**పంచాయతీరాజ్ బిమహిళ ప్రజా ప్రతినిధులు**

దేశవ్యాప్తంగా పంచాయతీ రాజ్ సంస్థల్లోని 32.29 లక్షల మంది ప్రజాప్రతినిధుల్లో' స్త్రీల సంఖ్య 15.03 లక్షలు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వతంత్రంగా పనిచేస్తున్న వారందరెన్నది ప్రధాన ప్రశ్న ?

**భర్తల' పురుషుల పెత్తనం**

మహిళా ప్రజాప్రతినిధులను పిండి బొమ్మలనుచేసి భర్త' తండ్రి' కొడుకు' సోదరుడు' పదవీ బాధ్యతలను నిర్వహిస్తూ అక్రమాలకు అవినీతికి పాల్పడే దుస్థితి దేశంలో ప్రతి చోటా రాజ్యమేలుతుంది.

**కేంద్రం నిర్ణయం హర్షినీయం**

మహిళా సర్పంచ్ 'కార్పొరేటర్లు' మున్సిపల్ ఛైర్పర్సన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో భర్తల' పురుషుల పెత్తనాన్నితప్పించేందుకు కేంద్రం సంసిద్ధం కావడం హర్షణీయం .

అలంకార ప్రాయమైనబి మహిళా 'ప్రజాప్రతినిధులు స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్స్ ప్రవేశపెట్టి రాజకీయ ప్రాతినిధ్యం ప్రారంభమై మూడున్నర దశాబ్దాలు అవుతున్నప్పటికి మహిళా' సర్పంచులు' మున్సిపల్ చైర్ పర్సన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో మహిళా ప్రజా ప్రతినిధులు అలంకార ప్రాయమైనారు. మహిళా ప్రజాప్రతినిధులను బొమ్మలుగా చేసి వారి భర్త 'తండ్రి' కొడుకో సోదరుడో పదవీ బాధ్యతలు నిర్వహిస్తూ పెత్తనం చెలాయిస్తున్నారు.

**మహిళా ప్రజా ప్రతినిధులు స్వేచ్ఛగా పని చేసే పరిస్థితులు లేవు**

నేను దేశంలో ఎన్నుకున్న రాజకీయ పరిస్థితులు మహిళ ప్రజా ప్రతినిధులు స్వేచ్ఛగా పనిచేయనిస్థితుల్లో అనేక ప్రతిబంధకాలు ఎదుర్కొంటున్నారు. పురుషులు కీలక పదవుల్లో ఉన్నప్పుడు తమ భార్యలు కుటుంబంలోని మహిళలు తమ అధికార పనులుకు అడ్డురావడం లేదు. కానీ మహిళలు రాజకీయ .పదవుల్లోకి వస్తే వారు స్వేచ్ఛగా పనిచేసే పరిస్థితులు కాకపోవడం శోచనీయం.

**నాడుబి నేడుబి మహిళల వివక్ష**

స్వాతంత్ర పోరాట కాలంలో జాతీయ ఉద్యమంలో మహిళలు పురుషుల వివక్షకు గురైనారు.

తమ హక్కుల సాధికారిత కోసం గొంతెత్తిన మహిళలు అవహేళనలకు గురైనారు . ఇందిరా గాంధీ ' జయలలిత లాంటి బలమైన మహిళా నేతలు స్వతంత్ర భారతదేశంలో రాజకీయ వివక్షకు గురైనారు. జాతీయ పార్టీ పదవుల్లో వారి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం లేదు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య సామాజిక న్యాయంతో కూడిన హక్కులు మహిళలకు ఉన్నపటికీ రాజకీయ అధికార నిర్ణయాలతో తిరస్కరణకు గురవుతున్నారు.

**మహిళా సాధికారికబి సవాళ్ళు**

పురుషులతో సమాన ఓటు హక్కు 'ఎన్నికల పోటీ చేసే హక్కు ఉన్నప్పటికీ మహిళా సాధికారత సాధనలో అనేక సవాళ్లనుఎదుర్కొంటున్నారు.

1992 93 సం"నుంచి స్థానిక సంస్థల్లో మహిళ ప్రాతినిధ్యం పెరిగింది. లక్షలాదిమంది మహిళలు స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతున్నారు.

**చట్టసభలు బిమహిళాప్రజా ప్రతినిధులు**

పార్లమెంటు 'అసెంబ్లీలకు ఆశించిన మేరకు రాలేక పోతున్నారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలన్న బిల్లు ఆచరణ నోచుకోలేదు.

**మహిళా ప్రజా ప్రతినిధులుబి రబ్బరు స్టాంపులులి**

స్థానిక సంస్థల్లో మహిళ ప్రజా ప్రతినిధులు రబ్బరు స్టాంపుగా పరిగణించ బడుతున్నారు.

**పురుషులపై జరిమానా కమిటీ సిఫార్సు అభినందనీయం**

స్థానిక సంస్థల్లో పేరుకే మహిళా సర్పంచ్లు అధికారం మాత్రం భర్తలు లేదా తండ్రులే చెలాయిస్తున్నారు.

నిర్ణయాధికారంలో పెత్తనం చేస్తూ మహిళా సాధికారిత లక్ష్యాన్ని దెబ్బతీస్తున్న పురుషులపై జరిమానా విధించాలని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సిఫారసు చేయడం అభినందనీయం .సుప్రీంకోర్టు సలహా మేరకు విశ్రాంతి ఐ'ఏ'ఎస్ అధికారి 'సుశీల్ కుమార్ అధ్యక్షతన 2023లో కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీని నియమించింది .ఇటీవల పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు ఈ కమిటీ నివేదిక సమర్పించింది. ఇందులో భర్తలు' తండ్రులు ఇతర పురుష బంధువులు పాత్రను నిరోధించాలంటే మహిళలకు వ్యవస్థాగతంగా ప్రభుత్వం అండగా నిలవాలని సూచించింది .పలు కీలక సూచనలు చేసింది

స్త్రీలకు సమాన అవకాశాలుబి ప్రధానమంత్రి మోడీ మహిళా సర్పంచులు' కౌన్సిలర్ల'ను పక్కకు నెట్టేసి కుటుంభంలోని ఎవరో ఒక మగవాడు అధికారాలు చెలాయించడం ప్రజాస్వామానికి సిగ్గుచేటు. ఇలాంటి సంస్కృతి పోవాలని స్త్రీలకు సమాన హక్కులు అవకాశాలు లభించాలని ప్రధాని మోడీ లోగడ ఆకాంక్షించారు.

పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యం పెంపు పై విశ్రాంత ఐ'ఏ'ఎస్ అధికారి సుశీల్ కుమార్ నేతృత్వంలో కమిటీని నియమించింది.

మహిళా ప్రజాప్రతినిదులపై పెత్తనం చేసే భర్తలు' భందు వర్గంలోని పురుషులపై భారీ జరిమానాలు విధించాలని కమిటీ తాజాగా సిఫారసు చేయడం .స్వాగతించదగిన చర్య.ఇది అత్యంత అవసరం. ఆచరణీయమైనది. మహిళా సాధికారిత లక్ష్య సాధనకు దోహదపడుతుంది.

స్వతంత్రంగా పనిచేసిన మహిళ సర్పంచులు అభివృద్ధి కార్యక్రమాల అమలులో రాణించిన చారిత్రిక వాస్తవాలను స్ఫూర్తిగా తీసుకోవాలి.

1) ఎన్నికైన మహిళాప్రజా ప్రతినిధులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలి .వాటిని పంచాయతీ బ్లాక్ స్థాయి అధికారుల వాట్సప్ గ్రూప్లో అనుసంధానించాలి.

విద్యావంతులైన మహిళలను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలి.

2) మహిళలు ఎదుర్కనే రోజువారి పాలన పరమైన సమస్యలకు అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలి .

3)గ్రామీణ సర్పంచ్ గాఎన్నికైన మహిళకు గ్రామీణాభివృద్ధి పథకాలు గ్రామీణ చట్టాలు రెవెన్యూ చట్టాల మీధ శిక్షణ కార్యమాలు నిర్వహించాలి.

మహిళా హక్కులు లైంగిక హింస గృహ హింస చట్టాలు వారసత్వ చట్టాలు పరిష్కారాల చట్టాల పై ప్రతి 3నెలలకు ఉచిత న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించి మహిళా ప్రజాప్రతినిధులకున్యాయ చట్టపరమైన అవగాహన కల్పించాలి. దైనందిన పాలన' నిర్వహణ మరియు సమస్యల పరిష్కారంలో నైపుణ్యాన్ని అందించాలి.రోజు వారి పాలనా వ్యవహారాల్లో న్యాయపరమైన సలహాలు అందించాలి. వారికి దన్నుగా ఒక ప్రత్యేక వ్యవస్థను సృష్టించాలి.

**మహిళా సంఘాలు ఏర్పాటు**

గ్రామాల్లో మహిళా సంఘాల ఏర్పాటు చేయాలి. వారికి సహాయం మద్దతును సంస్థలను బలోపేతం చేయాలి.

**ప్రభుత్వ సహాయం**

ప్రభుత్వం గ్రామీణమహిళా సర్పంచ్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయం సాంకేతిక సహాయం అందించాలి. మహిళా జనాభా నిష్పత్తి ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వార్షిక బడ్జెట్లో నిధులు కేటాయించాలి.

స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టాలి.

**విధులు 'నిధులు పై అవగాహన కల్పించాలి**

రాజ్యాంగంలోని 73 ' 74' వ'సవరణ ప్రకారం స్థానిక సంస్థల విధులు నిధులు అధికారాలు నిధుల లభ్యత కేంద్ర రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా లభించే నిధులు పంపిణీ నిధుల బదిలీ మౌలిక వసతుల కల్పన మొన్నగు గ్రామీణ అభివృద్ధి మీధ మహిళా ప్రజా ప్రతినిధులకు అవగాహన శిక్షణ శిబిరాలు నిర్వహించాలి.

**ప్రజాభ్యుదయ పథకాలు,అమలు చేయాలి**

ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా గ్రామాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రోత్సహించడం గ్రామీణ మహిళ సర్పంచులకు ప్రజల మద్దతును ఇచ్చే విధంగా అధికార వికేంద్రీకరణ ద్వారా ప్రజాభ్యుధయ పథకాలను అమలు చేయాలి.

**మహిళా సాధికారిత**

గ్రామీణ ప్రాంతాలలో మహిళల నాయకత్వం' వ్యవస్థాపన 'మరియు స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై శిక్షణ ఇవ్వాలి.

**ఆర్థిక సహాయం**

మహిళా సర్పంచులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి పనితీరును మెరుగుపరచాలి.

**సమాచారం బిప్రచారం**

మహిళా సర్పంచులకు సమాచారం ప్రచారం చేయడం ద్వారా ప్రభుత్వ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు పరిష్కారాలశక్తిసామర్థ్యాలను పెంపొందించాలి. పాలనాది కారంలో స్త్రీలకు సరైన వాటా ఇవ్వడం ద్వారా మహిళా సాధికారతకు పునాది వేయాలి. మహిళా అభ్యుదయం 'మహిళా హక్కుల రక్షణ 'భద్రత మహిళా సాధికారిత సాధనకు ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి వ్యూహాలతో ముందుకు వచ్చి మహిళాభి వృద్ధే మానవాభివృద్ధి కేంద్రంగా ప్రభుత్వం సమగ్రమైన చర్యలు తీసుకుంటుందని ఆశిద్దాం.

(మహిళా సర్పంచులపై పెత్తనం చేసే భర్తలకు జరిమానా 'కేంద్ర 'ప్రభుత్వ కమిటీ సిఫారసు చేసిన సందర్భంగా స్పందిస్తూ రాసిన వ్యాసం)

నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
కరీంనగర్
9440245771



# అధిష్టానం నిర్ణయమే ఫైనల్..


- జిల్లా అధ్యక్షుడు గా ఎవరిని నియమించిన కలిసి పనిచేస్తాం..
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం..
- నీలం మధు ముదిరాజ్..
- బూత్, బ్లాక్ స్థాయిలో అభిప్రాయ సేకరణ..
-సంగారెడ్డిలో ఏఐసీసి అబ్జర్వర్ మీడియా సమావేశం, అభిప్రాయ సేకరణ..

సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి అక్టోబర్ 13: డీసీసీ అధ్యక్షుడిగా అధిష్టానం ఎవరిని నియమించిన వారితో కలిసి పనిచేస్తామని మెదక్ పార్లమెంట్



కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనీ రెడ్లస్ ఇన్ బాంక్వెట్ హాల్ లో ఆదివారం డిసిసి అధ్యక్షుడి ఎంపికకు సంబంధించి ఏఐసీసీ సెక్రటరీ, సంగారెడ్డి అబ్జర్వర్ సజరిట లైత్ ప్లాంగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశం మరియు అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ సురేష్ షెట్కర్, పీసీసీ అబ్జర్వర్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు,మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, వివిధ కార్పోరేషన్ల చైర్మన్ లతో కలిసి నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో ఏఐసీసీ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం ప్రత్యేక అబ్జర్వర్లను నియమించి అభిప్రాయ సేకరణ జరుపుతున్నారని తెలిపారు. కార్యకర్తల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమించిన సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. బ్లాక్ స్థాయిలో నేతల అభిప్రాయంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయం తీసుకుని ఏఐసీసీ కి అందచేస్తారని పేర్కొన్నారు అక్కడ ఏఐసీసీ అగ్రనాయకులు అన్ని కోణాల్లో ఆలోచించి అధ్యక్షుడి నియామకం పై నిర్ణయం తీసుకుంటారని వివరించారు.కింది స్థాయిలో నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్షుడిని నిర్ణయించడం శుభ పరిణామమన్నారు.సంగారెడ్డి డిసిసి అధ్యక్షుడిగా ఎవరిని నియమించిన సంపూర్ణ సహకారం అందించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల ఇంచార్జీలు, మండల, టౌన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాండవుల గుహలను సందర్శించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 13: రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ సమీపంలోని పాండవుల గుహలను సందర్శించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ క్యాంప్ 2025 వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయం దగ్గర పది రోజులు హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ 2025ను కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు మరియు శ్రీధర్ రావు నిర్వహిస్తున్నారు. పర్యాటకశాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహిస్తున్న ఈ క్యాంపు లో శిక్షణలో భాగంగా 5వ రోజు పాండవుల గుహలను సందర్శించారు వీరికి ఉమ్మడి వరంగల్ జిల్లా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ, సూర్య కిరణ్ పాండవుల గుహల చరిత్రను వాటి ప్రాముఖ్యతను వివరించారు. మరియు క్యాంప్ కోఆర్డినేటర్ గా శ్రీధర్ రావు వ్యవహరిస్తున్నారు. పాండవుల గుహల ను స్థానికుడు రావుల తిరుపతి తో పాండవుల గుహల లోని అన్ని ప్రదేశాలను తిలకించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండురంగారావు, శ్రీధర్ రావు, శ్రీనివాస్, డాక్టర్ కృష్ణ, సూర్య కిరణ్ మరియు అటవీ శాఖ సిబ్బంది శ్రీక రావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ TRP ఆధ్వర్యంలో స్టార్ చిల్డ్రన్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 13 : భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో స్టార్ చిల్డ్రన్ అండ్ జనరల్ హాస్పిటల్ మరియు తెలంగాణ రాజ్యాధికార పార్టీ TRP ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.స్టార్ హాస్పిటల్ వారు జనరల్ ఫిజీషియన్ పీడియాట్రిషన్ ఇద్దరు డాక్టర్లు గ్రామంలోని ప్రజలను పరీక్షించి వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి పిల్లలకు పెద్దలకు చూసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. స్టార్ హాస్పిటల్ యాజమాన్యం ఇంకేదైనా గ్రామంలో మమ్మల్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ని సంప్రదిస్తే ప్రతి ఊర్లో కూడా క్యాంపులు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యంతోపాటు మందులు కూడా అందిస్తామని యాజమాన్యం ప్రకటించారు.

అనంతరం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ మాట్లాడుతూ స్టార్ హాస్పిటల్స్ వారు చేస్తున్న ఈమంచి పనిలో మేము కూడా భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందని అన్నారు.

మా %ు్రా% పార్టీ ఎజెండాలోని వైద్యం అనే అంశం నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు తోడ్పాటు అందిస్తుందని ప్రజలకు మరింత చేరువడం ప్రజలలో మమేకమై వారి సమస్యలు ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడం మా బాధ్యతగా భావించి ఈ యొక్క మంచి కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములు చేసినందుకు సహకరించినందుకు గ్రామ ప్రజలకు స్టార్ హాస్పటల్ రవి పటేల్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా %ు్రా% పార్టీ నేతలు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి :ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా (భారత శక్తి ప్రతినిధి)అక్టోబర్ 13 : భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి నియోజక వర్గం శాయంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేస్తూ, చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత. ఈ మహత్తర లక్ష్యం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సుమంత్‌ను అనుకుంటే తరుణ్ వచ్చాడు.. 25ఏళ్ల 'నువ్వేకావాలి'.. ఈ విశేషాలు తెలుసా?



'అనగనగా ఆకాశం ఉంది..' అంటూ పాట వినపడితే చాలు చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఆ పాటనే హమ్ చేసేవారు. 'ఎక్కడ ఉన్నా పక్కన నువ్వే...' అంటూ ప్రేమికులు మైమరచి పోయారు. 'కళ్లలోకి కళ్లు పెట్టి చూడవెందుకు...' అంటూ విరహ గీతాన్ని ఆలపించారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించిన చిత్రం 'నువ్వే కావాలి'. తరుణ్-రిచా జంటగా కె.విజయ్ భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబరు 13 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. కథా బలమున్న చిత్రాలను నిర్మించే ఉషాకిరణ్ మూవీస్ నుంచి జాలువారిన మరో ఆణిముత్యం ఇది. కోటి సంగీతం, త్రివిక్రమ్ సంభాషణలు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సినిమా గురించి కొన్ని ఆసక్తకర విశేషాలు..

కథేంటంటే..

తరుణ్ (తరుణ్), మాధవి (రిచా) ప్రాణ స్నేహితులు. ఇద్దరూ ఒకే రోజు, ఒకే ఆస్పత్రిలో జన్మిస్తారు. వాళ్ల కుటుంబాలు కూడా కలసిమెలసి ఉంటాయి. ఇద్దరూ ఒకే కళాశాలలో చదువుతుంటారు. వీళ్లద్దరి మధ్య ఉన్న స్నేహం మాత్రమేనని అందరికీ తెలుసు. అదే సమయంలో తరుణ్‌ను వర్ష అనే మరో అమ్మాయి మనసులోనే ఆరాధిస్తుంటుంది. ఒకరోజు కాలేజ్ పూర్వ విద్యార్థి ప్రకాశ్ (సాయి కిరణ్) తనకు కళాశాలలో జరిగిన సన్మాన వేడుకలో మధు (రిచా)ను చూసి ఇష్టపడతాడు. దీంతో మధుని పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. ఈ లోగా మధు మీద తరుణ్ ప్రేమను పెంచుకుంటాడు. ఈ విషయం చెప్పలేక మథనపడుతుంటాడు. ఈలోగా మధు... ప్రకాశ్ పెళ్లి ప్రతిపాదనకు ఒకే చెప్పేస్తుంది. మధుకు తరుణ్ తన ప్రేమను ఎలా వ్యక్తపరిచాడు? ప్రకాశ్‌తో పెళ్లి వరకూ వెళ్లిన మధు ఏం చేసింది? అన్నది చిత్రకథ

'నీరమ్' నుంచి...

మలయాళంలో కమల్ దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం 'నీరమ్'. ఆ సినిమా చూసి స్ఫూర్తి పొందిన స్రవంతి రవికిశోర్ తెలుగులోనూ ఆ కథా నేపథ్యంతో సినిమా తీయాలనుకున్నారు. అయితే, అప్పటికి ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ అయిన ఉషాకిరణ్ మూవీస్‌తో చేతులు కలిపి తాను స్ఫూర్తి పొందిన కథకు తెలుగుదనాన్ని జోడించి ఈ సినిమాను పట్టాలెక్కించారు. ఈ విషయంలో దర్శకుడు కె.విజయ్ భాస్కర్, రచయిత త్రివిక్రమ్ విశేష కృషి చేశారు.

తరుణ్-రిచా అలా!

బాలనటుడిగా తరుణ్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడు. 'నువ్వే కావాలి'తో తరుణ్ కథానాయకుడిగా మారారు. అప్పటివరకు 20-30 సినిమాల్లో బాలనటుడిగా చేసిన తరుణ్... ఆ తర్వాత సినిమాలు చేయాలని అనుకోలేదట. ఇంటర్? చదివేటప్పుడు రాజీవ్? మేనన్? ప్రకటనలో అతనితోపాటు రిచా కూడా సరదాగా నటించింది. అది చూసి 'నువ్వే కావాలి'కి ఎంపిక చేసింది చిత్ర బృందం. అయితే ఈ అవకాశం ముందుగా హీరో సుమంత్‌కి వచ్చిందట. ఆయన మరో సినిమాతో బిజీగా ఉండటంతో ఈ చిత్రంలో నటించలేకపోయారు. 'మనసు మమత' ద్వారా బాల నటుడిగా తరుణ్ వెండితెరకు పరిచయం చేసిన ఉషాకిరణ్ మూవీస్... కథానాయకుడిగానూ తెరంగేట్రం చేయించడం విశేషం. హాస్యనటుడు నుంచి కథానాయకుడిగా మారిన సునీల్ కూడా ఈ సినిమాతోనే కాస్త గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక సినిమాలో కాలేజ్ సన్నివేశాలు, కోవై సరళ కామెడీ నవ్వుల పువ్వులు పూయించింది.



మంత్ర ముగ్ధులను చేసిన కోటి సంగీతం

ఈ సినిమాకు మరో ప్రధాన బలం పాటలు. సాలూరి కోటేశ్వరరావు (కోటి) అందించిన పాటలు ఎవర్‌గ్రీన్. ముఖ్యంగా 'అనగనగా ఆకాశం ఉంది...', 'ఎక్కడ ఉన్నా పక్కన నువ్వే...', 'కళ్లల్లోకి కళ్లు పెట్టి చూడవెందుకు...' పాటలు విశేష ఆదరణ పొందాయి. 'అనగనగా ఆకాశం ఉంది...' పాట లేకుండా ఆ రోజుల్లో ఏ కాలేజ్, స్కూల్ వార్షికోత్సవం ముగియలేదంటే అతిశయోక్తి కాదు.

త్రివిక్రమ్ కలం నుంచి జాలువారిన ముత్యాలు

ఈ సినిమాలో మరో హైలైట్ త్రివిక్రమ్ అందించిన సంభాషణలు. అప్పటికి ఆయనకు రెండు చిత్రాల అనుభవం మాత్రమే ఉంది. ఇప్పటికీ ఆ సంభాషణలు వింటుంటే అద్భుతంగా అనిపిస్తాయి.

"భార్యాభర్తలు విడిపోవడానికి విడాకులు ఉన్నాయి. అన్నదమ్ములు విడిపోవడానికి ఆస్తులు ఉన్నాయి. కానీ, స్నేహితులు విడిపోవడానికి ఏమీ లేవు.. చావాల్సిందే"

"గొంతులో ఉన్న మాట అయితే, నోటితో చెప్పగలం. కానీ, గుండెలో ఉన్న మాట కేవలం కళ్లతోనే చెప్పగలం"

థియేటర్‌లలో రికార్డులు

'నువ్వే కావాలి' అక్టోబరు 13న 22 ప్రింట్లతో విడుదలైంది. పబ్లిక్ మౌత్ టాక్‌తో కొద్దిరోజుల్లోనే 110 ప్రింట్స్‌కు చేరి సంచలనం సృష్టించింది. సినిమా వందో రోజున హైదరాబాద్ ఓడియన్ థియేటర్ కాంప్లెక్స్?లోని 3 థియేటర్లలోనూ 4 షోలు ప్రదర్శించారు. తెలుగులో ఘన విజయం సాధించిన ఈ చిత్రాన్ని హిందీలో ఉషాకిరణ్ మూవీస్ 'తుజే మేరీ కసమ్' పేరుతో రితేష్ దేశ్‌ముఖ్-జెనీలియా జంటగా నిర్మించింది. అక్కడ కూడా సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌ను తెచ్చుకుంది.

అవార్డులుబాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించడమే కాదు, అవార్డుల పరంగానూ 'నువ్వే కావాలి' దూసుకుపోయింది. ఉత్తమ ప్రాంతీయ భాషా చిత్రంగా జాతీయ అవార్డును తెచ్చిపెట్టింది. ఇక ఉత్తమ చిత్రం పురస్కారంతో పాటు, ఉత్తమ దర్శకుడిగా విజయ్ భాస్కర్, ఉత్తమ నటుడిగా తరుణ్, ఉత్తమ నటిగా రిచా, ఉత్తమ నేపథ్య గాయకుడిగా శ్రీరామ్ ప్రభుకి.. ఫిల్మ్ ఫేర్- సౌత్ అవార్డులు వరించాయి.




## ఉత్తమ నటిగా అలియా భట్.

### 'లాపతా లేడీస్'కి 13 అవార్డులు

'జిగ్రా' సినిమాకిగానూ ఈ ఏడాది ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు అలియా భట్ . ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నటుడి పురస్కారాన్ని అభిషేక్ బచ్చన్ (ఐ వాంట్ టు టాక్), కార్తీక్ ఆర్యన్ (చందు: ఛాంపియన్) స్వీకరించారు. బెస్ట్ మూవీ, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ స్క్రీన్‌ప్లే.. ఇలా అత్యధికంగా 13 విభాగాల్లో 'లాపతా లేడీస్' అవార్డులు దక్కించుకుంది. 70వ ఫిల్మ్‌ఫేర్ వేడుక అహ్మదాబాద్‌లో శనివారం అట్టహాసంగా జరిగింది. షారుక్‌ఖాన్, కరణ్ జోహార్, మనీష్ పాల్ హోస్ట్‌లుగా వ్యహరించిన ఈ కార్యక్రమంలో కృతిసనన్, కాజోల్ తదితరులు డ్యాన్స్‌తో అలరించారు. అవార్డులు అందుకున్న మరికొందరి వివరాలివీ..

బెస్ట్ యాక్టర్ మేల్ (క్రిటిక్స్ ఛాయిస్): రాజ్‌కుమార్ రావ్ (శ్రీకాంత్ మూవీ)
బెస్ట్ యాక్టర్ ఫిమేల్ (క్రిటిక్స్): ప్రతిభ (లాపతా లేడీస్)
బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ మేల్: రవి కిషన్ (లాపతా లేడీస్)
బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ ఫిమేల్: ఛాయా కదమ్ (లాపతా లేడీస్)
బెస్ట్ ఫిల్మ్ (క్రిటిక్స్): ఐ వాంట్ టు టాక్ (సూజిత్ సర్కార్)
బెస్ట్ డెబ్యూ యాక్టర్ ఫిమేల్: నితాన్షీ గోయెల్ (లాపతా లేడీస్)
బెస్ట్ డెబ్యూ యాక్టర్ మేల్: లక్ష్య (కిల్)

## జగపతి బాబుకు క్షమాపణలు చెప్పిన కీర్తి సురేశ్..



నటుడు జగపతి బాబుకు కీర్తి సురేశ్ క్షమాపణలు చెప్పారు. ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో 'జయమ్ము నిశ్చయమ్మురా'. ఇప్పటికే పలువురు సినీ తారలు ఈ షోకు వచ్చి ఎన్నో ఆసక్తికర విషయాలను పంచుకోగా, తాజాగా కీర్తి ఈ షోలో సందడి చేశారు. తన పెళ్లికి సంబంధించిన విశేషాలు పంచుకున్నారు.

అయితే, పెళ్లికి జగపతి బాబును పిలవలేకపోయానంటూ ఆయనకు క్షమాపణలు చెప్పారు. ఇండస్ట్రీలో చాలా తక్కువమందికి తన ప్రేమ గురించి తెలుసని వారిలో జగపతి బాబు కూడా ఒకరని కీర్తి చెప్పారు."పెళ్లి అయ్యేవరకూ నా ప్రేమ గురించి చాలా తక్కువమందికి చెప్పాను. నేను మిమ్మల్ని (జగపతిబాబు) నమ్మాను కాబట్టి మీతో నా వ్యక్తిగత విషయాల గురించి పంచుకున్నాను. కానీ, పెళ్లికి పిలవలేకపోయాను. క్షమించండి" అని కీర్తి అన్నారు.

ఇక ఆంథోనీ తటిల్‌తో ప్రేమ గురించి తెలుపుతూ.. "ఇంట్లో వాళ్లు అంగీకరించిన తర్వాతే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. 15 ఏళ్లు ప్రేమించుకున్నాం. ఆరేళ్లు తను ఖతార్‌లో ఉన్నాడు, నేను ఇండియాలో ఉన్నాను. అక్కడినుంచి వచ్చాక ఇంట్లో చెప్పాలనుకున్నాం. నాలుగేళ్ల క్రితమే ఇంట్లో చెప్పాం. మా నాన్న వెంటనే అంగీకరించారు. ఇంట్లో చెప్పడం కంటే ముందే మీకు చెప్పా" అని కీర్తి తెలిపారు. ఇక తనకు రజనీకాంత్ అంటే చాలా ఇష్టమని కాలేజ్‌కు డుమ్మా కొట్టి ఆయన సినిమాలకు వెళ్లినట్లు చెప్పారు.

## ఇది ఐశ్వర్యారాయ్ త్యాగానికి నిదర్శనం: అభిషేక్ ఎమోషన్

తన విజయం వెనక భార్య ఐశ్వర్యారాయ్ ఉందన్నారు నటుడు అభిషేక్ బచ్చన్ . తాజాగా జరిగిన 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటుడిగా ఆయన అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్పీచ్ నెటిజన్‌లను ఆకట్టుకుంటోంది. 'ఐ వాంట్ టు టాక్' చిత్రానికి గానూ అభిషేక్ బచ్చన్ ఉత్తమ నటుడిగా పురస్కారం అందుకున్నారు. ఆ అవార్డును తన కుమార్తెకు, తన తండ్రికి అంకితం చేసినట్లు తెలిపారు.

"ఇది నాకెంతో ప్రత్యేకం. నేను ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు అయింది. ఈ ఏడాది ఉత్తమ నటుడిగా పురస్కారం వచ్చినందుకు ఆనందంగా ఉంది. ఈ స్పీచ్ కోసం ఎన్నో రోజులుగా ప్రాక్టీస్ చేశాను. ఇది నా కల. నా కుటుంబం ముందు దీన్ని స్వీకరించడం నాకు రెట్టింపు సంతోషంగా ఉంది. నేను కృతజ్ఞతలు చెప్పాల్సిన వ్యక్తులు చాలామంది ఉన్నారు. వారిలో 'ఐ వాంట్ టు టాక్' దర్శకుడు ఒకరు. ఇక నన్ను నమ్మి 25 ఏళ్లుగా ప్రోత్సహిస్తున్నందుకు ఆడియన్స్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటాను. నా జర్నీ అనుకున్నంత సులభంగా ఏం సాగలేదు.

ఎన్నో కష్టాలు దాటుకొని ఈ స్థాయికి వచ్చాను. నాకు అవకాశాలు ఇచ్చిన దర్శక నిర్మాతలందరికీ ధన్యవాదాలు""ఈ సందర్భంగా నా భార్య ఐశ్వర్య (%ూఅంప్త్రఝుతీఝు ఝఱ%), కుమార్తె ఆరాధ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపాలి. నా కలలను సాకారం చేసుకోవడానికి వాళ్లు నన్ను ఎంతో ప్రోత్సహించారు. ఈ అవార్డు గెలుచుకోవడానికి ఐశ్వర్య ప్రధాన కారణం. ఆమె చేసిన త్యాగాల వల్లే నేను ఇక్కడ ఉన్నాను. ఈ పురస్కారమే అందుకు నిదర్శనం. దీన్ని నా కుమార్తెకు, నా తండ్రికి అంకితం చేస్తున్నాను" అని అభిషేక్ తెలిపారు.




ప్రముఖ నటుడు రవితేజ బయోపిక్ చేయాలని ఒకప్పుడు అనుకున్నానని యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ తెలిపారు. కొన్ని కారణాల వల్ల అది సాధ్యపడలేదన్నారు. తమ కొత్త సినిమాలు విడుదలకు సిద్ధమైన సందర్భంగా రవితేజ, సిద్ధు చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. రవితేజ బయోపిక్‌ను ప్లాన్ చేసినట్టు సిద్ధు ఈ సందర్భంగా చెప్పారు. తాను నటించిన 'కృష్ణ అండ్ హిజ్ లీల' విడుదలైన తర్వాత రెండు నెలల పాటు ఆ బయోపిక్ కోసం కసరత్తు చేశానన్నారు. దీనిపై రవితేజ స్పందిస్తూ "బయోపిక్స్‌లో సాధారణంగా అన్ని అంశాలు పాజిటివ్ కోణంలోనే ఉంటాయి. ఓ మనిషికి సంబంధించిన పాజిటివ్స్‌ని మాత్రమే కాదు నెగెటివ్స్‌నీ చూపించాలి" అని పేర్కొన్నారు. తాను అదే ప్రయత్నించాలనుకున్నానని సిద్ధు తెలిపారు. దీనికి రవితేజ బదులిస్తూ "చూద్దాం.. భవిష్యత్తులో జరుగుతుందేమో" అంటూ తాను కూడా ఓ నటుడి జీవిత చరిత్రలో నటించాలనుకున్నానని చెప్పారు.

సిద్ధు హీరోగా నటించిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తెలుసు కదా' (%ువశ్రీబంబ ఝుఝు%). రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లు. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు.

ఈ చిత్రం ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. రవితేజ, శ్రీలీల జంటగా నూతన దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర' ( ఈ సినిమా ఈ నెల 31న బాక్సాఫీసు ముందుకు రానుంది.



## వాచిన కాళ్లు.. అలసిన శరీరం.. ఇదే ఆశీర్వాదం: రిషబ్ శెట్టి

: రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. దీని ) క్లైమాక్స్‌పై ప్రశంసలు కురిపిస్తూ ప్రముఖులు కూడా పోస్ట్‌లు పెడుతున్నారు. తాజాగా క్లైమాక్స్ షూట్ సమయంలో తాను ఎంత కష్టపడ్డాడో తెలుపుతూ రిషబ్ కొన్ని ఫొటోలు పంచుకున్నారు.

క్లైమాక్స్ చిత్రీకరణ సమయంలో కాళ్లు పూర్తిగా వాచిపోయాయని తెలిపారు. ఆ ఫొటోలను షేర్ చేశారు. "ఇవి క్లైమాక్స్ సమయంలో తీసినవి. సినిమా విడుదలయ్యాక క్లైమాక్స్ గురించే అందరూ మాట్లాడుకుంటున్నారు. దానివెనక ఎంతో శ్రమ ఉంది. వాచిపోయిన కాళ్లు, అలసిపోయిన శరీరం.. మీరంతా ప్రశంసిస్తోన్న సన్నివేశాల వెనక ఇవి ఉన్నాయి. ఇంత కష్టపడ్డాం కాబట్టే ఆ సన్నివేశాలను మీరు ఆరాధించే స్థాయిలో చిత్రీకరించగలిగాం. ఇది మేం నమ్మిన దైవిక శక్తి ఆశీర్వాదం వల్ల మాత్రమే సాధ్యమైంది. మాపై ఆదరణ చూపిస్తూ మద్దతు ఇస్తోన్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అని రిషబ్ ) పేర్కొన్నారు

బుక్ మై షోలో కోటి టికెట్స్..దసరా సందర్భంగా ప్రేక్షకుల ముందుకువచ్చిన కాంతార మంచి స్పందనను సొంతం చేసుకుంటోంది. ఇప్పటివరకూ బుక్ మై షోలో ఏకంగా కోటి టికెట్స్ బుక్ అయినట్లు సంస్థ తెలిపింది. 11 రోజుల్లో ఈ స్థాయిలో టికెట్స్ అమ్ముడు కావడం అరుదని వెల్లడించింది. ఇక కాంతార చాప్టర్ 1 తాజాగా రూ.500 కోట్ల క్లబ్‌లో చేరిన విషయం తెలిసిందే

## తిరుమల శ్రీవారి సేవలో సినీ నటి కృతి శెట్టి



తిరుమల శ్రీవారిని సినీ నటి కృతి శెట్టి దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను కృతి శెట్టికి అందజేశారు. ఈ వీడియో చూశారా: తిరుమల శ్రీవారి సేవలో సినీ నటుడు ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ ప్రణతి



# విండీస్ 390 ఆలౌట్..

# భారత్ ఎదుట స్వల్ప లక్ష్యం

దిల్లీ: వెస్టిండీస్‌తో రెండో టెస్టులో భారత్ (%×చీణ జం ఔ×%)కు స్వల్ప లక్ష్యమే ఎదురైంది. తొలి ఇన్నింగ్స్‌లో 248 రన్స్‌కే కుప్పకూలి ఫాలోఆన్ ఆడిన విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు ఆలౌటైంది. దీంతో టీమ్ఇండియాకు 121 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కాంప్‌బెల్ (115), షై హోప్ (103) సెంచరీలు చేశారు. జస్టిన్ గ్రీవ్స్ (50లి), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించారు. గ్రీవ్స్, సీల్స్ పదో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యాన్ని (132 బంతుల్లో) నెలకొల్పడం విశేషం. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 3, బుమ్రా 3, సిరాజ్ 2, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసింది.

ఓవర్‌నైట్ 173/2 స్కోరుతో నాలుగో రోజును ప్రారంభించిన విండీస్ బాగా పోరాడింది. ఆ జట్టు ఓపెనర్ కాంప్‌బెల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే, తొలి సెషన్‌లో అతడిని ఔట్ చేసిన కుల్‌దీప్ భారత్‌కు బ్రేక్ అందించాడు.

లంచ్ బ్రేక్‌కు 252/3 స్కోరుతో వెళ్లిన విండీస్.. రెండో సెషన్‌లో మన బౌలర్లు అదరగొట్టడంతో వరుసగా వికెట్లు కోల్పోయింది. సెంచరీ చేసిన కాసేపటికే షై హోప్‌ను ఔట్ చేసి సిరాజ్ వికెట్ల పతనానికి నాంది పలికాడు. ఆ తర్వాత రోస్టన్ ఛేజ్ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. మరోవైపు క్రీజ్‌లోకి వచ్చిన బ్యాటర్లను భారత బౌలర్లు పెవిలియన్‌కు చేర్చారు. కుల్‌దీప్ ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసి దెబ్బ కొట్టాడు. ఈ దశలో గ్రీవ్స్, జైడెన్ సీల్స్ క్రీజులోకి పాతుకుపోయి నిలకడగా పరుగులు రాబట్టారు. దీంతో టీ బ్రేక్ సమయానికి విండీస్ 361/9తో నిలిచింది. చివరి సెషన్ మొదలయ్యాక బుమ్రా బౌలింగ్‌లో సీల్స్ ఆఖరి వికెట్‌గా వెనుదిరిగాడు.

# జట్టుకు ఎంపిక కాకపోతే బాధే మరి.. వారిద్దరే నాకు స్ఫూర్తి: అభిమన్యు



భారత జట్టులో ఆడాలనేది ప్రతి క్రికెటర్ కల. అందుకోసం దేశవాళీలో భారీగా పరుగులు చేస్తే అవకాశం వస్తుందనేది వారి ఆలోచన. కానీ, ఓ క్రికెటర్‌కు మాత్రం నిరీక్షణ తప్పడం లేదు. అతడేమన్నా సరైన ఆటతీరు ప్రదర్శించడం లేదా? అంటే అదేం కాదు. దేశవాళీలో అభిమన్యు ఈశ్వరన్ పేరు చెబితే ఠక్కున గుర్తుపడతారు. భారత్ %ూ% జట్టుకూ సారథ్యం వహించిన అనుభవం ఉంది. అలాగని అతడిని జాతీయ జట్టులోకి తీసుకోవడం లేదా? అంటే అదీ కాదు. సిరీస్‌లకు ఎంపికైనా సరే తుది జట్టులో మాత్రం ఛాన్స్ రాలేదు. ఇప్పుడు ఆ అవకాశం కూడా లేకుండా పోయింది. స్వదేశంలో విండీస్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపిక కాలేదు. ఇప్పటికే అభిమన్యు తండ్రి తీవ్ర అసహనం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అభిమన్యు తన ఆవేదనను వ్యక్తంచేశాడు.

"కొన్నిసార్లు ఇలాంటి నిర్ణయాలు తీవ్రంగా బాధిస్తాయి. బాగా ఆడి.. కఠినంగా శ్రమించినా సరే కల నెరవేరకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుంది. అయితే, మద్దతుగా నిలిచే కుటుంబం, స్నేహితులు, కోచ్ ఉండటం వల్ల ఆ బాధ నుంచి కోలుకోలుగుతున్నా. నన్ను ఎప్పటికప్పుడు ఉత్సాహపరుస్తూ ఉంటారు. అలా ఉండటం కూడా అదృష్టమే. రాబోయే రంజీ సీజన్ కోసం ఇప్పట్నుంచే సాధన మొదలుపెట్టా. నా చేతుల్లో ఏముందనే దానిపై దృష్టిపెట్టా. కష్టపడతా. ఎక్కువగా ప్రాక్టీస్ చేస్తా. నన్ను నేను మెరుగుపర్చుకొనేందుకు చూస్తా. ఈ సీజన్ కోసం కొత్త షాట్లను ఆడటంపై దృష్టిపెట్టా. అవేంటనేది ఇప్పుడే చెప్పలేను. తప్పకుండా నాతోపాటు మా జట్టుకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నా. భారత జట్టుకు ఆడటం ఎప్పటికీ మోటివేషన్. అయితే, బెంగాల్ తరఫున ఆడుతున్నా సరే అలాగే గర్వపడతా" అని అభిమన్యు తెలిపాడు.

అతడికి బిగ్ ఫ్యాన్‌ను..

30 ఏళ్ల వయసులోనూ అవకాశాలు దక్కించుకున్న మైకెల్ హస్సీ, సూర్యకుమార్ యాదవ్ తనకు స్ఫూర్తి అని అభిమన్యు వ్యాఖ్యానించాడు. "నేను ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు మైకెల్ హస్సీకు పెద్ద ఫ్యాన్‌ను. అతడు ఆసీస్‌కు డెబ్యూ చేయకముందు దేశవాళీలో భారీగా పరుగులు చేశాడు. అతడి క్రికెట్ ప్రయాణం చూస్తే చాలు ఏదైనా సాధించవచ్చని తెలిసిపోతుంది. ఇక టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా 30 తర్వాతనే అరంగేట్రం చేశాడు. ఇప్పుడు జట్టును నడిపిస్తున్నాడు. మాలాంటి క్రికెటర్లకు వీరిద్దరూ మంచి ఉదాహరణలు. నేను కూడా అలా చేయగలనని మా మనసుకు చెబుతూ ఉంటా" అని అభిమన్యు వెల్లడించాడు. దేశవాళీలో అభిమన్యు 7,600కి పైగా పరుగులు చేశాడు. ఇందులో 27 సెంచరీలు, 29 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# 'లక్ష్య' దీప్తికి స్వర్ణం

, హైదరాబాద్: ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఈనాడు సీఎస్ఆర్ కార్యక్రమం 'లక్ష్య' క్రీడాకారిణి జీవాంజి దీప్తి అదరగొట్టింది. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో జరుగుతున్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో బంగారు పతకంతో సత్తాచాటింది. టీ20 మహిళల 400 మీటర్ల పరుగును 55.92 సెకన్లలో ముగించిన దీప్తి అగ్రస్థానం సాధించింది. కరీనా పెయిమ్ (పోర్చుగల్) రజతం, తెలాయా బ్లాక్‌స్మిత్ (ఆస్ట్రేలియా) కాంస్య పతకాలు గెలుచుకున్నారు. కేవలం పరుగు ఈవెంట్లలో మాత్రమే నిర్వహిస్తున్న ఈ పోటీల్లో ప్రపంచ అగ్రశ్రేణి పారా అథ్లెట్లంతా బరిలో దిగారు. వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా సత్తాచాటుతోంది.

మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన దీప్తికి సరైన సమయంలో 'లక్ష్య' పథకం ద్వారా ప్రోత్సాహం లభించడం కలిసొచ్చింది. పారా అథ్లెటిక్స్‌లో అడుగుపెట్టిన మూడేళ్లలోనే ప్రపంచ వేదికలపై ఆమె పతకాల పంట పండిస్తోంది. ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో ఏడు స్వర్ణాలు, మూడు రజతాలు సహా మొత్తం 10 పతకాలు కైవసం చేసుకుంది. ఇటీవల దిల్లీ ఆతిథ్యమిచ్చిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లోనూ దీప్తి రజతం నెగ్గింది. నిరుడు పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్యం సొంతం చేసుకుంది.



# నీరజ్ మరో మెడల్ తెస్తాడు..

## సచిన్ 95 మీటర్లు విసిరేస్తాడు: క్లాస్ బార్టోనిట్జ్



భారత ఒలింపిక్స్ చరిత్రలో జావెలిన్ త్రోలో రెండు పతకాలు సాధించిన అథ్లెట్‌గా నీరజ్ చోప్రా నిలిచాడు. 2020, 2024 ఒలింపిక్స్‌ల్లో స్వర్ణ, రజత పతకాలను సొంతం చేసుకున్నాడు. కానీ, ఆ తర్వాత అతడి ప్రదర్శన అనుకున్నంత స్థాయిలో లేదు. ఇటీవల ముగిసిన వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కేవలం 84.03 మీటర్లే విసిరాడు. అదే టోర్నీలో సచిన్ యాదవ్ మాత్రం అద్భుతమైన ప్రదర్శన చేశాడు. కేవలం 40 సెం.మీల వ్యత్యాసంతో పతకాన్ని కోల్పోయి నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఈ క్రమంలో నీరజ్ మాజీ కోచ్ క్లాస్ బార్టోనిట్జ్ మాత్రం వీరిద్దరిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నీరజ్ నుంచి తప్పకుండా మరో ఒలింపక్ పతకం ఆశించవచ్చని.. సచిన్ యాదవ్ కూడా ఈ రేసులో ఉంటాడని తెలిపాడు.

"వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సచిన్ యాదవ్ పతకం గెలుస్తాడని అనుకున్నా. ఒకవేళ అలాచేసి ఉంటే నేనేమీ ఆశ్చర్యపోను. అతడు దాదాపు 86 మీటర్ల దూరం విసిరాడు. చాలా ఎత్తుగా ఉండడం సచిన్‌కు బెనిఫిట్‌గా మారనుంది. టెక్నికల్‌గానూ మెరుగైన అథ్లెట్. నీరజ్, సచిన్ మానసికంగా బలమైన వ్యక్తులు. సచిన్ తప్పకుండా 90 మీటర్ల టార్గెట్‌ను చేరుకోగలడని భావిస్తున్నా. 95 మీటర్లు కూడా అసాధ్యమేమీ కాదు. మనం వాస్తవిక పరిస్థితుల గురించి మాట్లాడుకుందాం. 2016లో నీరజ్ 18 ఏళ్ల వయసులో తొలిసారి 86 మీటర్లు విసిరాడు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత 90 మీటర్లకు చేరువగా వచ్చాడు. ఇప్పుడు సచిన్‌కు 24 ఏళ్లు ఉంటాయి. అతడు 95 మీటర్ల దిశగా సాగుతున్నాడు. ఈ మార్గం చాలా కష్టమైందే. జోహెన్నెస్ వెటర్ 97 మీటర్ల దూరాన్ని కూడా ఛేదించాడు. ఈ నంబర్ తప్పకుండా మిగతా అథ్లెట్ల మదిలో కదులుతూనే ఉంటుంది. రాబోయే ఒలింపిక్స్‌లో తప్పకుండా నీరజ్ (%చీవవతీఖయ జప్త్రశీజూతీఖ%) మూడో పతకాన్ని సాధించగలడని భావిస్తున్నా. గతంలో జాన్ జెలెన్కీ కూడా మూడు పతకాలను తన ఖాతాలో వేసుకున్నాడు. సచిన్ కూడా ఇలాగే కొనసాగితే తప్పకుండా ఒలింపిక్స్‌లో అడుగు పెడతాడు" అని వ్యాఖ్యానించాడు.



# వరుసగా రెండో ఓటమి..

## భారత్ సెమీస్ అవకాశాలు ఎలా ఉన్నాయంటే?

గత వారం ముందువరకూ రెండు విజయాలతో మహిళల వన్డే ప్రపంచ కప్‌లో ) భారత్ దూసుకుపోయింది. ఆ జోష్‌లో ఎలాంటి జట్టునైనా ఓడిస్తుందని అభిమానులు భావించారు. తీరా, సఫారీ జట్టుతోపాటు ఆస్ట్రేలియాతో వరుసగా రెండు మ్యాచుల్లో భారత్ పరాజయం చవిచూసింది. ఇప్పుడు సెమీస్ అవకాశాలనే ప్రమాదంలో పడేసుకుంది. ఇంకా మూడు మ్యాచులు మాత్రమే మిగిలిఉన్న నేపథ్యంలో మన 'సెమీస్' ఛాన్స్‌లు ఎలా ఉన్నాయనే దానిపై ఓ లుక్కేద్దాం.

మహిళల వన్డే ప్రపంచకప్‌లో ఎనిమిది టీమ్‌లు బరిలోకి దిగాయి. ఒక్కో టీమ్ లీగ్ స్టేజ్‌లో ఏడు మ్యాచులు ఆడాలి. భారత్ ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు ఆడేసింది. ఇందులో రెండు విజయాలు, రెండు ఓటములతో నాలుగు పాయింట్లు సాధించింది. ప్రస్తుతం పట్టికలో మూడో స్థానంలో ఉంది. టాప్-4లో ఉన్న టీమ్‌లే సెమీస్‌కు చేరుకుంటాయి. మిగిలిన మూడు మ్యాచుల్లో ఇంగ్లాండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌తో భారత్ తలపడాల్సి ఉంది. ఇక్కడ ఏ టీమ్ కూడా తేలిక కాదు. నాకౌట్‌కు చేరుకోవడం లేదని తెలిస్తే ప్రతి జట్టూ విజృంభిస్తుంది.

అయితే, మిగతా రెండు టీమ్‌లతో పోలిస్తే ఇంగ్లాండ్‌తోనే భారత్‌కు ముప్పు తప్పదు. ఆడిన మూడు మ్యాచుల్లోనూ గెలిచిన జట్టు ఇంగ్లాండ్. వచ్చే ఆదివారం ఈ మ్యాచ్ జరగనుంది. వారం రోజుల సమయం ఉండటం భారత్‌కు కలిసివస్తుందా? లేదా? అనేది చూడాలి.

గత పొరపాట్లను సరిదిద్దుకొని బరిలోకి దిగాల్సిన అవసరం ఉంది. ఒకవేళ ఆ మ్యాచ్‌లో ఓడితే మాత్రం 'సెమీస్' అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారడం ఖాయం.

ఇలా చేస్తే..

ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా (7 పాయింట్లు), ఇంగ్లాండ్ (6), భారత్ (4), దక్షిణాఫ్రికా (4) తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. న్యూజిలాండ్ (2), బంగ్లాదేశ్ (2), శ్రీలంక (1), పాకిస్థాన్ (0) తర్వాత నిలిచాయి.

మిగిలిన మూడు మ్యాచుల్లోనూ భారత్ గెలిస్తే.. టాప్ -4లోనే ఉండి సెమీస్‌కు అలవోకగా వెళ్లిపోవచ్చు. అదే సమయంలో నెట్‌రన్‌రేట్‌ను కూడా మెరుగుపర్చుకుంటే ఇబ్బంది ఉండదు.

ఒకవేళ ఇంగ్లాండ్‌తో కాలం కలిసిరాక ఓటమిని చవిచూసినా.. భారత్‌కు అవకాశాలు ఉంటాయి. అయితే, అప్పుడు న్యూజిలాండ్‌తో మ్యాచ్‌ను ప్రీక్వార్టర్ ఫైనల్‌గా, బంగ్లాదేశ్‌తో పోరును క్వార్టర్ ఫైనల్‌గా భావించాలి. ఏ ఒక్కటి ఓడినా 'సెమీస్' ఛాన్స్‌తోపాటు 'కప్' కల కూడా చేజారినట్లే.కనీసం 10 పాయింట్లు సాధించిన జట్టు సెమీస్‌కు చేరుకున్నట్లే. ఆ తర్వాత నిలిచే టీమ్‌లకు నెట్ రన్‌రేట్ కీలకం కానుంది. ఇప్పటివరకు పాకిస్థాన్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. మిగిలిన నాలుగుకు నాలుగు గెలవడం అసాధ్యం. దీంతో ఆ జట్టు ఈ రేసుకు దాదాపు దూరమైనట్లే.

# కాస్త పోరాడారు..

దిల్లీ వెస్టిండీస్ మెరుగైంది. పోరాడుతోంది. కానీ మ్యాచ్ గమనంలో మార్పేమీ లేదు. ఫలితంపై ఆ జట్టు పోరాటం ప్రభావం చూపే అవకాశం లేదు. కరీబియన్లకు ఓటమి తప్పకపోవచ్చు. ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ 270 పరుగుల భారీ ఆధిక్యం సంపాదించిన టీమ్ఇండియా.. దిల్లీ టెస్టులో విజయం దిశగా సాగుతోంది. కుల్‌దీప్ తన స్పిన్ మాయాజాలంతో అయిదు వికెట్ల ఘనత సాధించాడు. ఫాలో ఆన్‌లో పడ్డ విండీస్.. క్యాంప్‌బెల్ రాణించడంతో రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లకు 173 పరుగులు చేసింది.

చివరిదైన రెండో టెస్టుపై భారత జట్టు పట్టు కొనసాగుతోంది. కానీ కాస్త పోరాటపటిమను ప్రదర్శించిన వెస్టిండీస్ ఆటను నాలుగో రోజుకు తీసుకెళ్లింది. ఓవర్‌నైట్ స్కోరు 140/4తో మూడో రోజు మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన విండీస్.. కుల్‌దీప్ యాదవ్ (5/82) ధాటికి 248 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఫాలో ఆన్‌లో బరిలోకి దిగిన ఆ జట్టు, ఆదివారం ఆట చివరికి రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 173 పరుగులు సాధించింది. చక్కగా బ్యాటింగ్ చేసిన ఓపెనర్ క్యాంప్‌బెల్ (87 బ్యాటింగ్‌బీ 145 బంతుల్లో 9ఐ4, 2ఐ6) షై హోప్ (66 బ్యాటింగ్‌బీ 103 బంతుల్లో 8ఐ4, 2ఐ6) క్రీజులో ఉన్నారు. ఇన్నింగ్స్ ఓటమి తప్పాలంటే వెస్టిండీస్ ఇంకా 97 పరుగులు చేయాలి.

# చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

* **చెత్త ఎత్తాలంటే ఓటు హక్కు కావాలా...? స్థానికుల ఆవేదన..**

ఎల్బీనగర్, అక్టోబర్ 13 (భారత శక్తి): మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డుకు వెళ్లే రహదారికి రెండు వైపులా ప్రతిరోజూ గుర్తు తెలియని వ్యక్తులు వ్యర్థ పదార్థాలు,చెత్త చెదారాలు వేస్తున్నారని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి స్థానిక నాయకులు సమాచారం ఇవ్వగా వారు స్థానిక జీహెచ్ఎంసీ శానిటేషన్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు కొంత మేర రోడ్డు ప్రక్కన ఉన్న వ్యర్థాలను తొలగించి చేతులు దులుపుకున్నారు.సోమవారం సుధీర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి చెత్త వేసే ప్రదేశంలో పర్యటించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఇక్కడి డంపింగ్ యార్డు చుట్టుపక్కల ఇండ్లు లేవని, కాబట్టి ఇక్కడ ఎవరికీ ఓటు హక్కు లేని కారణంగా ఈ చెత్త రోడ్డును ఏ అధికారి పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు.గతంలో సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డిల చొరవతో స్థానికులు ఇక్కడ ఉదయం,సాయంత్రం పూట వాకింగ్ చేసేవారని, ప్రస్తుతం చెత్త వేయడం వలన ఆ కంపు వాసనకు ముక్కు మూసుకొని నడిచే పరిస్థితి ఉందని ఆవేదనతో తెలిపారు.ఈ సందర్భంగా ఈ ఉదయం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇక్కడికి వస్తున్నారని తెలిసి శానిటేషన్ అధికారులు తూతుమంత్రంగా కొన్ని వ్యర్థాలను ఎత్తి వేశారని అన్నారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఈ రోడ్డు



చుట్టు పక్కల హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇరువైపులా చెట్లు నాటించమని, అలాగే ప్రతిరోజూ వేలాది మంది వాకింగ్ వచ్చేవారని గుర్తు చేశారు. ఇప్పుడు రోడ్డు ప్రక్కన వ్యర్థ పదార్థాలు వేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇక్కడ రాత్రి పూట వ్యర్థ రసాయనాలు పోస్తున్న నేపథ్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే ఇప్పుడు ఆ సీసీ కెమెరాలను కూడా దొంగలు ఎత్తుకెళ్లారని అన్నారు.వెంటనే సుధీర్ రెడ్డి స్థానిక జీహెచ్ఎంసీ అధికారులకు ఫోన్ చేసి ఇక్కడ ఎవరు వ్యర్థ పదార్థాలు వేయకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి నిత్యం పరిశీలించాలని, ఇక్కడ వ్యర్థాలు వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, జగదీష్ యాదవ్,జక్కిడి రఘువీర్ రెడ్డి,యాదగిరి నేత పలువురు కాలనీవాసులు,స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన

జూబ్లీహిల్స్ /హైదరాబాద్, అక్టోబర్ 13 (భారత శక్తి) : హైదరాబాద్, రహమత్‌నగర్, ఎస్.పి.ఆర్.హిల్స్ గ్రౌండ్ వేదికగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరై, కార్యకర్తలను ఉద్దేశించి ఉత్సాహపూర్వక ప్రసంగం చేశారు.కేటీఆర్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల నిబద్ధతతో బీఆర్ఎస్ మళ్లీ బలంగా ఎదిగి, తెలంగాణ అభివృద్ధి యాత్రను మరింత వేగంగా కొనసాగిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, వి. శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్



రెడ్డి తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అన్ని విభాగాల నుండి భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో సభా ప్రాంగణం కిటకిటలాడింది. నాయకులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని తిరిగి సంపాదించి, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి కొనసాగిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.



## నిజామాబాద్‌లో ఏఐసీసీ జిల్లా అధ్యక్షుల నియామకంపై ముఖ్య నాయకుల సమావేశం

మహేశ్వరం (రంగారెడ్డి జిల్లా), అక్టోబర్ 13 (భారత శక్తి): నిజామాబాద్ జిల్లా హోటల్ హరితలో ఏఐసీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన తెలంగాణ రాష్ట్రంలో డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియను ఏఐసీసీ పరిశీలకులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఈ రోజు ముఖ్య నాయకులతో చర్చలు నిర్వహించగా, వచ్చే వారం రోజులలో నియోజకవర్గాల వారీగా




అభిప్రాయాలను సేకరించి పీసీసీ మరియు ఏఐసీసీకి నివేదికగా పంపించనున్నారు" అని తెలిపారు.సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు రిజ్వాన్ అర్షద్, పీసీసీ ఆర్గనైజర్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి తో పాటు పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అమెరికాలో మరణించిన చంద్రశేఖర్ కుటుంబానికి మధుయాష్కి గౌడ్ పరామర్శ

* **చంద్రశేఖర్ చిత్రపటానికి నివాళులర్పించిన మధుయాష్కి గౌడ్**

ఎల్బీనగర్, అక్టోబర్ 13,(భారత శక్తి): అమెరికాలో ఓ గుర్తు తెలియని దుండగుడి కాల్పుల్లో మరణించిన ఎల్బీనగర్ బి.ఎన్. రెడ్డి నగర్ వాసి విద్యార్థి పోలే చంద్రశేఖర్ కుటుంబాన్ని సోమవారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పరామర్శించారు. చంద్రశేఖర్ తల్లితోపాటు సోదరులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు.చంద్రశేఖర్ మృతి చెందిన ఘటన తెలియగానే అమెరికాలోనే ఉన్న మధు యాష్కికి విషయం తెలియగానే.. కుటుంబసభ్యులతో ఫోన్లో మాట్లాడారు. మృతదేహాన్ని తొందరగా ఇండియాకు తీసుకువచ్చేలా ప్రయత్నించాలని కుటుంబసభ్యులు కోరారు. వెంటనే స్పందించిన ఆయన అక్కడి తెలుగు సంఘాలతో పాటు ఇండియన్ కాన్సులేట్ అధికారులను సంప్రదించి.. మృతదేహాన్ని త్వరగా ఇండియాకు పంపించేలా తగిన కృషి చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి చంద్రశేఖర్ మృతి చెందడం కుటుంబసభ్యులందరికీ జీర్ణించుకోలేని విషయం అన్నారు. అమెరికాలో గన్ కల్చర్ ఈ మధ్యకాలంలో మరింత పెరిగిందన్నారు. పెట్రోల్ బంకులో కాల్పుల ఘటనకు సంబంధించి సీసీ కెమెరా రికార్డులను ఇప్పించేలా చూడాలని కుటుంబ సభ్యులు



కోరారు. కాగా ఘటన జరిగిన పెట్రోల్ బంకులో ముందస్తుగా చంద్రశేఖర్ దుండగుడితో ఎలాంటి పెనుగులాట కానీ, వాదన కానీ జరగలేదని.. నేరుగా వచ్చి కాల్పులు జరిపాడని తెలిసిందన్నారు.చంద్రశేఖర్ మృతి కుటుంబానికి భరించలేని దుఃఖాన్ని మిగిల్చిందని పేర్కొన్నారు. కుటుంబసభ్యులకు తన సానుభూతిని తెలిపారు. చంద్రశేఖర్ కుటుంబానికి తాము అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున తగిన సహకారం అందించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బానోతు సుజాతనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, నాయకులు పర్వతి గణేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వినయ్ పటేల్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, దేరంగుల కృష్ణ, రమేష్ నాయక్, అంతటి శ్రీనివాస్, రేణు గౌడ్,కొండోజు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అనసూయ, భాను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

మహేశ్వరం : రాజేంద్రనగర్, అక్టోబర్ 13 (భారత శక్తి) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు చోటుచేసుకున్నాయి. నార్సింగ్ మున్సిపాలిటీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకుడు ముక్తార్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ రోజు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ చేరికలు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో ఘనంగా జరిగాయి. చేరిన నాయకులు, కార్యకర్తలకు ఇద్దరు నేతలు



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి కష్టపడే కార్యకర్తలకు పార్టీలో సముచిత గౌరవం, బాధ్యతలు కల్పిస్తాం. ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేయడం, రాబోయే ఎన్నికల్లో విజయాన్ని సాధించడం మన అందరి ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.తాజా చేరికలతో రాజేంద్రనగర్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడిందని, పల్లెలు,పట్టణాలన్నీ బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతున్నాయని స్థానిక నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నన్నారు.

## సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 13 (భారత శక్తి) : సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హాస్టళ్లలో బోధన, బోధనేతర సిబ్బందికి ముఖ గుర్తింపు హాజరు విధానం అమలు చేయాలన్నారు. పూర్తి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో జవాబుదారీతనం కనిపించాలని స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సంక్షేమశాఖలపై కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను సాంకేతిక పరిజ్ఞానంతో తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు, వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని చెప్పారు. ప్రతి హాస్టల్‌లో మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటాను సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని, హాస్టళ్లను సమీపంలోని వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి ఆరోగ్య తనిఖీలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి ప్రతినెలా గ్రీన్ ఛానెల్‌లో నిధులు అందేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.



# జూబ్లీహిల్స్ లో 300 నామినేషన్‌లు వేస్తాం..

హైదరాబాద్, అక్టోబర్ 13 (భారత శక్తి): ఎస్సీ వర్గీకరణ విధానంపై మాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) తీవ్ర నిరసనకు సిద్ధమైంది. ఈ విధానం వల్ల తమ సామాజికవర్గానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో ఏకంగా 300 మందితో నామినేషన్లు వేయించనున్నట్లు సంచలన ప్రకటన చేసింది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తమ ఆవేదనను ప్రజాస్వామ్య పద్ధతిలో తెలియజేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఈరోజు నిర్వహించిన సమావేశంలో మాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ మాట్లాడారు. గత ఐదు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎస్సీ వర్గీకరణ విధానం వల్ల గ్రూప్3లోని 25 మాల కులాలకు విద్య, ఉద్యోగ, పదోన్నతుల్లో తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల అధ్యక్షులకు వినతి పత్రాలు ఇచ్చినా ఎవరూ స్పందించలేదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలను అన్ని రంగాల్లో నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మందాల భాస్కర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. మాల సామాజిక వర్గానికి రిజర్వేషన్ శాతం పెంచడంతో పాటు, మొదటి 20 రోస్టర్ పాయింట్లలో రెండు కేటాయించాలని కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి నాంది పలకాలని ఆయన మాల సమాజానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఓటమికి కంకణం కట్టుకుంటామని హెచ్చరించారు. మాలల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించకపోతే, కాంగ్రెస్ పార్టీ అంతమే తమ పంతంగా నిరసన యుద్ధాన్ని కొనసాగిస్తామని మందాల భాస్కర్ స్పష్టం చేశారు.

## ఆ రూ.3 లక్షలు తిరిగి ఇచ్చేలా ఆదేశించండి: మద్యం పాలసీపై హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్, అక్టోబర్ 13 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్రంలో నూతన మద్యం విధానంపై రాష్ట్ర హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. మద్యం దుకాణాల కోసం టెండర్ దాఖలు చేసినప్పుడు చెల్లించిన మొత్తం ఆబ్కారీ శాఖకే వెళుతుందని, టెండర్ పొందని వారికి ఆ డబ్బు తిరిగి వచ్చేలా ఆదేశించాలని కోరుతూ అనిల్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. మద్యం టెండర్ కోసం ఒక్కో దరఖాస్తుకు రుసుముగా రూ. 3 లక్షలు నిర్ణయించారని, లాటరీలో మద్యం దుకాణం దక్కని పక్షంలో ఆ మొత్తం ఎక్సైజ్ శాఖకే చెందుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించేలా సంబంధిత శాఖను ఆదేశించాలని పిటిషనర్ కోరారు. అంతేకాకుండా, మద్యం విధానంపై జారీ చేసిన జీవోను రద్దు చేయాలని ఆయన అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై స్పందించిన ఉన్నత న్యాయస్థానం, ఎక్సైజ్ శాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## రైల్వే ప్రయాణికులకు కేంద్రం గుడ్ న్యూస్
### దీపావళికి 12,000 ప్రత్యేక రైళ్లు

ఢిల్లీ, అక్టోబర్ 13 (భారత శక్తి): పండగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వే కీలక ప్రకటన చేసింది. దీపావళి, ఛత్ పూజ పండగల కోసం దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 12,000కు పైగా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సోమవారం గుజరాత్‌లోని వల్సాడ్‌లో జరిగిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) రైజింగ్ డే పరేడ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలో చారిత్రాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. "గడిచిన 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా దాదాపు 35,000 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాకులు వేశాం. సుమారు 60,000 కిలోమీటర్ల మేర, అంటే 99 శాతం నెట్‌వర్క్‌ను విద్యుదీకరించాం. ప్రస్తుతం 150 వందే భారత్, 30 అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సేవలు అందిస్తున్నాయి" అని ఆయన వివరించారు. రైల్వే స్టేషన్ల ఆధునికీకరణపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వైష్ణవ్ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 1,300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 110 స్టేషన్లను ప్రారంభించామని, మిగిలిన పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, దేశీయంగా అభివృద్ధి చేసిన 'కవచ్' ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఏటీపీ) వ్యవస్థను ఢిల్లీహౌరా, ఢిల్లీముంబై వంటి ప్రధాన మార్గాల్లో వేగంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 1,200 లోకోమోటివ్‌లలో ఈ వ్యవస్థను అమర్చినట్లు వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి ఏటా 7,000 కొత్త కోచ్‌లను తయారు చేస్తున్నామని, ఇందులో భాగంగా 3,500 జనరల్ కోచ్‌లను అదనంగా చేర్చామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 41 మంది ఆర్‌పీఎఫ్ సిబ్బందిని రాష్ట్రపతి పతకాలు, జీవన్ రక్షా పతకాలతో అశ్విని వైష్ణవ్ సత్కరించారు. ఆర్‌పీఎఫ్ సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావాన్ని ఆయన కొనియాడారు.

## కొండా సురేఖ ఫిర్యాదు చేయడంపై స్పందించిన మంత్రి పొంగులేటి

వరంగల్, అక్టోబర్ 13 (భారత శక్తి): మంత్రి కొండా సురేఖతో విభేదాలపై మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. మేడారం జాతర కాంట్రాక్టు పనులను పొంగులేటి తన సొంత కంపెనీకి ఇచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని కొండా దంపతులు ఆరోపించారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై పొంగులేటి స్పందిస్తూ వివరణ ఇచ్చారు. తన గురించి అందరికీ తెలుసని ఆయన అన్నారు. తాను రూ. 70 కోట్ల కాంట్రాక్టు కోసం ఆరాటపడే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. తనపై సహచర మంత్రులు ఫిర్యాదు చేశారంటే నమ్మశక్యంగా లేదని అన్నారు. తనపై ఫిర్యాదు చేయడానికి అసలు విషయమేముందని ప్రశ్నించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖలు ఇద్దరూ సమ్మక్క, సారక్కల్లా పనిచేస్తున్నారని ప్రశంసించారు. మేడారం అభివృద్ధి అంశంపై మాట్లాడుతూ, మేడారం అభివృద్ధికి రూ. 212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని అన్నారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని ఆకాంక్షించారు. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటామని అన్నారు. ఎంత ఖర్చైనా మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు.

### వాటిని మించిన ప్రమాదం..!
## భారత్‌ను భయపెడుతున్న కొత్త ముప్పు!

ఢిల్లీ, అక్టోబర్ 13 (భారత శక్తి): భారతదేశ ఆరోగ్య రంగంలో ఒక నిశ్శబ్ద విప్లవం సంభవించింది. దశాబ్దాలుగా దేశ ప్రజారోగ్యాన్ని గడగడలాడించిన క్షయ, డయేరియా, న్యుమోనియా వంటి అంటువ్యాధుల శకం ముగిసి, కొత్త శత్రువులు తెరపైకి వచ్చారు. అభివృద్ధి చెందుతున్న దేశానికి ప్రతీకలుగా నిలిచిన ఈ అంటువ్యాధుల స్థానంలో ఇప్పుడు జీవనశైలికి సంబంధించిన దీర్ఘకాలిక, అసంక్రమిత వ్యాధులు ప్రధాన కిల్లర్లుగా అవతరించాయి. గుండె జబ్బులు, ఊపిరితిత్తుల సమస్యలు, పక్షవాతం వంటివి నేడు భారతీయుల పాలిట యమపాశాలుగా మారాయి. ప్రపంచ ప్రఖ్యాత వైద్య పత్రిక 'ది లాన్సెట్' ప్రచురించిన 'గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్' తాజా విశ్లేషణ ఈ చేదు నిజాన్ని ప్రపంచం ముందుంచింది. ఈ నివేదిక కేవలం గణాంకాల సమాహారం కాదు, భారతదేశం తన ఆరోగ్య విధానాలను, వైద్య పెట్టుబడులను, ప్రజల జీవనశైలిని పునః సమీక్షించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతున్న ఒక హెచ్చరిక గంట. ఈ మార్పు మన ఆరోగ్య వ్యవస్థపై, సమాజంపై, ప్రతి ఒక్కరి జీవితంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపనుంది.

*** గణాంకాలు చెబుతున్న కఠోర వాస్తవాలు:**

దాదాపు 16,500 మందికి పైగా పరిశోధకుల అంతర్జాతీయ బృందం రూపొందించిన ఈ GBD నివేదిక, భారతదేశ ఆరోగ్య ముఖచిత్రంలో వచ్చిన పెను మార్పులను అంకెలతో సహా వివరిస్తోంది.

1990 నాటి పరిస్థితి: మూడు దశాబ్దాల క్రితం, 1990లో, భారతదేశంలో మరణాలకు అతి పెద్ద కారణంగా డయేరియా (అతిసార వ్యాధి) ఉండేది. అప్పట్లో ప్రతి లక్ష జనాభాకు వయసుప్రమాణిత మరణాల రేటు 300.53గా ఉండేది. అంటే, పారిశుద్ధ్య లోపం, కలుషిత నీరు వంటి సమస్యలు ప్రజల ప్రాణాలను హరించేవి.

2023 నాటి వాస్తవికత: కాలం మారింది, పరిస్థితులు తలకిందులయ్యాయి. 2023 నాటికి, ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ (గుండెకు రక్త ప్రసరణ సరిగా అందకపోవడం) మరణాలకు ప్రధాన కారణంగా అవతరించింది. దీని ASMR రేటు లక్షకు 127.82గా ఉంది. అంటే, డయేరియా స్థానంలో గుండె జబ్బులు ప్రధాన శత్రువుగా మారాయి.

టాప్ 3 కిల్లర్స్: గుండె జబ్బుల తర్వాత, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (COPD), అంటే దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి, రెండో స్థానంలో నిలిచింది. దీని ASMR రేటు లక్షకు 99.25. ఇక మూడో స్థానంలో పక్షవాతం (స్ట్రోక్) ఉంది, దీని ASMR రేటు 92.88గా నమోదైంది. ఒకప్పుడు మరణమృదంగం మోగించిన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, డయేరియా, నవజాత శిశువుల రుగ్మతలు ఇప్పుడు జాబితాలో చాలా కింది స్థానాలకు పడిపోయాయి.

కోవిడ్19 ప్రభావం: 2021లో ప్రపంచాన్ని వణికించి, మరణాల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న కోవిడ్19... 2023 నాటికి 20వ స్థానానికి పడిపోవడం గమనార్హం. ఈ నివేదికలో కొన్ని సానుకూల అంశాలు కూడా ఉన్నాయి. 1990తో పోలిస్తే 2023 నాటికి భారతదేశంలో మొత్తం మరణాల రేటు గణనీయంగా తగ్గింది. 1990లో ప్రతి లక్ష జనాభాకు 1,513గా ఉన్న మరణాల రేటు, 2023 నాటికి 871కి తగ్గింది. ఇది వైద్య రంగంలో సాధించిన ప్రగతికి, మెరుగైన జీవన ప్రమాణాలకు నిదర్శనం. ఇదే కాలంలో భారతీయుల సగటు ఆయుర్దాయం కూడా సుమారు 13 సంవత్సరాలు పెరిగింది. 1990లో సగటున 58.5 ఏళ్లుగా ఉన్న ఆయుష్షు, 2023 నాటికి 71.6 ఏళ్లకు చేరింది. అయితే, ఈ విజయం ఒక కొత్త సవాలును తెరపైకి తెచ్చింది. ఆయుర్దాయం పెరగడం అంటే, ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తున్నారు. దీనివల్ల వయసుతో పాటు వచ్చే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే అవకాశం కూడా పెరుగుతోంది. ఇక్కడే అసలు సమస్య మొదలవుతోంది. ప్రపంచంలోని అనేక దేశాలు 2010 నుంచి 2019 మధ్య కాలంలో దీర్ఘకాలిక వ్యాధుల మరణాల రేటును తగ్గించుకోగలిగితే, భారతదేశం మాత్రం దీనికి విరుద్ధమైన ధోరణిని ప్రదర్శించింది. ఈ కాలంలో మన దేశంలో NCDల కారణంగా సంభవించే మరణాలు పెరిగాయి. ముఖ్యంగా 80 ఏళ్లలోపు వయసులో దీర్ఘకాలిక వ్యాధులతో మరణించే ప్రమాదం పురుషులు, మహిళలు ఇద్దరిలోనూ పెరిగింది. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ మరణాల ప్రమాదం మరింత వేగంగా పెరగడం.

*** ఆరోగ్య విధానంలో తక్షణమే చేపట్టాల్సిన మార్పులు:**

వ్యాధుల స్వరూపంలో వచ్చిన ఈ పెను మార్పు, భారతదేశ ఆరోగ్య విధానంలో సమూలమైన పునరాలయనం (reorientation) జరగాలని స్పష్టం చేస్తోంది. అంటువ్యాధులను ఎదుర్కోవడానికి రూపొందించిన పాత వ్యూహాలు ఇక ఏమాత్రం సరిపోవు. నిపుణులు ఈ క్రింది అంశాలపై తక్షణమే దృష్టిసారించాలని సూచిస్తున్నారు:

1. ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థల బలోపేతం: రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి. గ్రామస్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలను విస్తృతం చేయాలి. వ్యాధి ముదరకముందే గుర్తించడం ద్వారా చికిత్స సులభమవుతుంది, ప్రాణనష్టం తగ్గుతుంది.

2. నివారణ చర్యలకు పెద్దపీట: కేవలం చికిత్సపైనే కాకుండా, వ్యాధులు రాకుండా నివారించడంపై ప్రభుత్వం భారీగా దృష్టి పెట్టాలి. పొగాకు వాడకాన్ని నిరుత్సాహపరచడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం, శారీరక శ్రమ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, వాయు కాలుష్యాన్ని నియంత్రించడం వంటి నివారణ చర్యలను ఒక ఉద్యమంలా చేపట్టాలి.

3. దీర్ఘకాలిక సంరక్షణ నమూనాలు: అంటువ్యాధుల చికిత్స కొన్ని రోజులు లేదా వారాలతో ముగుస్తుంది. కానీ జీవనశైలి వ్యాధులకు జీవితకాలం పాటు నిర్వహణ అవసరం. రోగి క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించడం, మందులు వాడటం,

### సీఆర్డీఏ భవనం ప్రారంభం...
## ప్రతి ఫ్లోరును పరిశీలించిన సీఎం

అమరావతి, అక్టోబర్ 13 (భారత శక్తి): రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి పనికి నిర్దిష్ట గడువు నిర్దేశించుకుని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిధుల గురించి ఆందోళన అవసరం లేదని, ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో సీఆర్డీఏ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన రాజధాని నిర్మాణ పనులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అంతకుముందు, సీఆర్డీఏ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి, ప్రతి అంతస్తునూ స్వయంగా పరిశీలించారు. ఏయే విభాగాలను ఎక్కడ ఏర్పాటు చేశారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో చర్చించారు. నిర్మాణాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రస్తుతం వర్షాల వల్ల పనులకు కొంత ఆటంకం కలిగినా, వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు పరుగులు పెట్టాలి. అవసరమైతే అదనపు వర్క్ ఫోర్స్, మిషనరీని రంగంలోకి దించండి. ఆర్థికపరమైన ఇబ్బందులు ఏవీ లేవు. ఈ విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఆర్థిక శాఖకు కూడా స్పష్టమైన ఆదేశాలు ఇస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, కొలికపూడి శ్రీనివాస్ తో పాటు పురపాలక శాఖ, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులోంచి క్రింద పడి వృద్ధుడి మృతి


ఎల్బీనగర్, అక్టోబర్ 13 (భారత శక్తి): ఆర్టీసి బస్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా వృద్ధుడు మృతి చెందిన ఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ప్రమాదానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. నాగోల్ జైపురి కాలనీకి చెందిన బండారి కిష్టయ్య (75) రిటైర్డ్ ఆర్టీసీ బస్సు డ్రైవర్. శనివారం ఉదయం తన ఇంటి నుండి బయలుదేరి దిల్ సుఖ్ నగర్ కు వెళ్లేందుకు ఆనంద్ నగర్ లో బండ్లగూడ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు నంబర్ TS28 Z 0049 ఎక్కాడు. నాగోల్ బ్రిడ్జి సమీపంలో యూటర్న్ దగ్గర డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సును అతివేగంగా నడపడం వల్ల వృద్ధుడు కిష్టయ్య బస్సులో నుండి నడిరోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు సమీపంలోని సుప్రజ హాస్పటల్ లో చికిత్స చేయించి అనంతరం కొత్తపేట సాయి సంజీవిని హాస్పటల్ లో చేర్పించారు. కిష్టయ్య



చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి కుమారుడు బండారి మురళీకృష్ణ ఫిర్యాదు మేరకు చైతన్యపురి సిఐ కే. సైదులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## మంత్రుల మధ్య వివాదాలు చాలా చిన్న అంశం: మహేశ్ కుమార్ గౌడ్

దిల్లీ: మంత్రుల మధ్య వివాదాలు చాలా చిన్న అంశమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఇది తమ కుటుంబంలోని సమస్యని, తామే పరిష్కరించుకుంటామని స్పష్టం చేశారు. సమాచారలోపం వల్లే మంత్రుల మధ్య వివాదాలు తలెత్తాయన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను దిల్లీలో ఆయన పరామర్శించారు. ఇటీవల ఖర్గేకు వైద్యులు పేస్‌మేకర్ అమర్చిన సంగతి తెలిసిందే. ఖర్గేతో భేటీ అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే



సహా ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలను ఆయనకు వివరించినట్లు తెలిపారు. త్వరలోనే హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేయనున్నట్లు వివరించారు.

# అరుణా ప్రాజెక్ట్స్ పేరుతో అమాయకులకు వల..

- అధిక లాభాలు అంటూ ఆశజూపి దోచేస్తున్న కిలేడీ..
- మహానగరంలో మహా మోసగత్తె.. మహా మాయ చేస్తున్న అరుణ..
- రియల్ ఎస్టేట్ కంపెనీ అంటూ నిలువునా మోసం..
- ఒక్క గుంట భూమి లేదు.. కానీ వెంచర్స్ వేస్తున్నామని కహానీలు..
- హోటల్స్, అపార్ట్మెంట్స్, మొబైల్ హోమ్ సైట్స్ అంటూ బిల్డప్..
- ఊహకందని ఈవెంట్స్ నిర్వహిస్తూ కనికట్టు చేస్తూ..
- కోట్లలో కొల్లగొట్టి ఇప్పుడు చేతులు ఎత్తేసిన మోసగత్తె..
- పేరున్న సినీ, టీవీ ఆర్టిస్టులతో, సింగర్స్ తో కలర్ ఫుల్ ప్రోగ్రామ్స్..
- అమాయకులను, పెట్టుబడిదారులను ఆకర్షించడమే ధ్యేయం..
- అధిక కమీషన్ల పేరుతో ఏజెంట్ల నియామకం..
- 2 నుంచి 4 శాతం వడ్డీ ఇస్తామని నమ్మబలికి గొంతు కోసిన వైనం..
- ల్యాండ్ ను సెక్యూరిటీగా ఇస్తానంటూ ఆశ పెడుతుంది..
- పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన బహుమతులు ఇస్తుంది..
- వచ్చిన డబ్బులతో ఇన్వెస్ట్ చేస్తున్నామని మోసపూరిత వాగ్దానాలు..
- పుస్తెలు సైతం అమ్మి పెట్టుబడులు పెట్టి మునిగిపోయిన అమాయకులు..


అరుణకుమారి పుత్రరత్నం తరుణ్ గోపి తాటిపత్రి అరుణ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్..



( స్పెషల్ కరస్పాండెంట్ )

**హైదరాబాద్, అక్టోబర్ 13 (భారత శక్తి) :**
మహానగరంలో నిశ్శబ్దంగా మొదలైన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారం... ఇప్పుడు వేలాదిమంది అమాయకుల కడుపు మంటకు కారణం అయ్యింది.. "అరుణా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్" పేరుతో అద్భుతమైన జిమ్మిక్కులతో ఆడిన ఈ గేమ్ వెనుక వున్నది ఒక మహిళ అన్నది నమ్మలేని నిజం..

తాడిపత్రి అరుణ కుమారి అందం, ఆకర్షణ, మాయమాటలు.. ఇవన్నీ ఈమెకు ఆయుధాలు.. కానీ లక్ష్యం మాత్రం ఒక్కటే... అమాయకుల కష్టం దోచుకోవడం కోట్లు కొల్లగొట్టడం..

అధిక లాభాల మాయాజాలంలో ముంచేస్తుంది.. "రెట్టింపు లాభాలు, నెలకు 4 శాతం వడ్డీ, భూమిని సెక్యూరిటీగా రిజిస్టర్ చేస్తాం" ఇవి అరుణ కుమారి నిత్యం చెప్పే మంత్రాలు. వారికే శఠగోపం పెట్టింది..

**ఈవిడ గారి కుటుంబ నేపథ్యం ఒకసారి చూద్దాం :**
తాడిపత్రి అరుణ కుమారి.. విడాకులు తీసుకున్న మహిళ. ఒక కుమారుడు తరుణ్ గోపి, కూతురు సృజన (భర్త బాలాజీ). ఇక తరుణ్ గోపి స్వయంగా ఈ కంపెనీ డైరెక్టర్‌లలో ఒకరు. సుజనా టెక్ మహేంద్రలో సాఫ్ట్వేర్ ఉద్యోగి. ఇలా కుటుంబమంతా "అరుణా ప్రాజెక్ట్స్" చేసిన మాయలో తమవంతుగా భాగస్వాములయ్యారు.

ఏజెంట్లకు వలవేసింది.. తద్వారా ఏజెంట్లను వాడుకుంది.. ఓరుగంటి మహేష్ రెడ్డి (కొత్తపల్లి మాచర్ల)అనే ఏజెంట్ ద్వారా కంపెనీకి పెట్టుబడులను సేకరించింది.

వడ్డీలు చెల్లిస్తూ విశ్వాసం కలిగించింది.. ఈమె వలలో పడిన ఒక వ్యక్తికి జరిగిన అన్యాయం రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉండగా ఒక్కొక్కరికీ వేరు వేరుగా రిజిస్ట్రేషన్ చేయడం ఎందుకు డబ్బులు దండగ అని చెబుతూ.. మొత్తం భూమిని తనపేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.. సదరు మహేష్ అనేవ్యక్తి తెలిసినవాడే కదా..? ఎక్కడికి పోతాడు అని నమ్మిన అమాయకులు అందుకు ఒప్పుకోవడం జరిగింది.. కాగా అరుణ కుమారి బిచాణా ఎత్తివేసిన తరువాత.. మహేష్ రెడ్డిని ప్రశ్నిస్తే రేపు మాపు అంటూ కాలం గడిపేస్తున్నాడు.. అరుణకుమారి ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ వచ్చింది.. దీంతో ఒక బాధితుడు ఎలాగోలా కష్టపడి ఆమె నెంబర్ పట్టుకుని రిజిస్ట్రేషన్ ఫీజు కూడా చెల్లించారు.. ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటి అని వారు కన్నీరు మున్నీరు అవుతున్నారు..

**ఆర్గానిక్ ఫార్మింగ్ పేరుతో దగా :**
"20 నెలల్లో లాభాలు", "ఫార్మ్ రిసార్ట్స్", "పౌల్ట్రీ", "డైరీ", "మష్రూమ్", "మిల్లెట్స్ ఫార్మింగ్" అంటూ అరచేతిలో స్వర్గం చూపించింది.


నిజానికి ఒక్క గుంట భూమి కూడా లేదు కేవలం ఆమె కల్లబొల్లి మాటలనే అమ్మింది అని చెప్పవచ్చు.. "అశ్వద్ధ ఆర్గానిక్ గార్డెన్స్", "అరుణా ప్రాజెక్ట్స్ "పేర్లతో 3 సంవత్సరాలుగా మోసపూరిత మాట్లాడుతుంది. స్వర్గం చూపించినట్లే చూపిస్తుంది... చివరికి నరకంలోకి నెట్టేస్తుంది..


ఇప్పటికే కోట్ల రూపాయలు కొల్లగొట్టి బిచాణా ఎత్తేసింది. ఇక బాధితుల రోదన అరణ్యరోదనే అయ్యింది.. కొందరు తమ పుస్తెలు, ఆభరణాలు అమ్మి పెట్టుబడులు పెట్టి జీవితాంతం శాపగ్రస్తులుగా మిగిలిపోయారు.. అంతులేని అగాధంలో కూరుకుపోయారు..

**ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి :**
ప్రభుత్వం పూనుకుని అరుణకుమారి అనే కిలేడీని అదుపులోకి తీసుకుని ఆమె చేతిలో మోసపోయిన








"నాగార్జునసాగర్, మాచర్ల, గుంటూరు" ప్రాంతాల్లో విల్లాలు, రిసార్టులు, ఆర్గానిక్ ఫార్మ్స్, హోటల్స్ నిర్మిస్తామంటూ కహానీలు చెబుతూ పెట్టుబడిదారులను తన వలలో వేసుకుంది..

కొంతకాలం వడ్డీ చెల్లింపులు చేస్తూ అమాయకుల నమ్మకాన్ని పొందింది.. ఆ తరువాత.. ఫోన్లు స్విచ్ ఆఫ్, ఆఫీస్ గేట్లు మూసి, డైరెక్టర్లు కూడా జంప్.. ఈవిడ చేసిన మహా మాయకు తెరలేపిన ఈవెంట్లు.. ఈమెకున్న ఉన్న విస్తృత పరిచయాలతో సినీ, టీవీ, జబర్దస్త్ ఆర్టిస్టులు, యాంకర్లు, సింగర్స్‌తో భారీ ఈవెంట్లు...కళ్ళు చదిరే స్టేజ్ షోలు, లగ్జరీ హోటల్ లో లాంచింగ్‌లు చేసింది.. ఈ దెబ్బకి పెట్టుబడిదారులు తామే ఏదో పెద్ద కంపెనీ భాగస్వాములమన్న భావనలో మునిగిపోయారు. వాస్తవానికి అది మోసం కోసం వేసిన బంగారు వల.. అని గ్రహించేలోపే అంతా ముగిసిపోయింది..ఆ తరువాత అసలు స్వరూపాన్ని చూపించింది అరుణ కుమారి.. ముఖ్యంగా తన బంధువులను నియమించుకుని


మహేష్ రెడ్డి ఓరుగంటి, అరుణ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అరుణకుమారి మోసానికి సహకరించిన బిజినెస్ పార్ట్నర్,

ఒకసారి చూస్తే.. అరుణా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మహేష్ రెడ్డి అనే వ్యక్తి ఏజెంట్ గా పనిజేస్తూ కొంతమంది అమాయకులను బుట్టలో వేసుకుని పెట్టుబడి పెట్టించడం జరిగింది.. రెండు మూడు నెలలు కంపెనీ చెప్పినట్లు పెట్టుబడి అమౌంట్ కి ఒక్కొక్కరికి ఒక్కోరకంగా 2 నుంచి 4 శాతం వడ్డీ కూడా రెండు, మూడు నెలల బాటు చెల్లింపజేశాడు.. అలాగే కంపెనీ రూల్స్ కి అనుగుణంగా అందరికీ కొంత భూమిని


మాధురి రెడ్డి (చిన్ని) పల్నాడు, అరుణ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అరుణకుమారి మోసానికి సహకరించిన పర్సనల్ సెక్రెటరీ,

ఆమెకు ఫోన్ చేస్తే.. నేను మీ పెట్టుబడికి సరిపడా భూమి మహేష్ పేరుమీద రిజిస్ట్రేషన్ చేశాను.. అతని దగ్గర మీరు వసూలు చేసుకోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి ఫోన్ కట్ చేసింది.. ఇదే విషయం మహేష్ ని ప్రశ్నిస్తే .. ఆ భూమిని మీ అందరి పేరుమీద రిజిస్ట్రేషన్ చేస్తే నాగతి ఏమి కాను..? అని సమాధానం చెబుతున్నాడని బాధితులు వాపోయారు.. కాగా ఆ భూమి మహేష్ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయడానికి బాధితులు వ్యాపారం నడిపింది.

అందుకే ఎప్పుడూ అధిక లాభాలకు, వడ్డీలకు, ఈజీ మనీకి ఆశపడకూడదని పెద్దలు చెబుతుంటారు.. కానీ అవన్నీ పెడచెవిన పెట్టి మోసపోతూ ఉంటారు.. అయితే ప్రభుత్వాలు ఇలాంటి వారిని కట్టడి చేయకపోవడం దురదృష్టం.. అరుణా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లిస్టెడ్ బై షేర్స్ స్థానంలో ఉంది.. 3 సంవత్సరాలుగా అప్రతిహతంగా మోసపూరిత వ్యాపారం చేస్తూనే వున్నారు.. కాగా ఈ కంపెనీ చివరి అనువల్ జనరల్ మీటింగ్ 2023 సెప్టెంబర్ 30న జరిగింది.. చివరి బాలన్స్ షీట్ ని 2023 మర్చి 31 న తీసుకువచ్చారు.. అరుణా ప్రాజెక్ట్స్, అశ్వద్ధ ఆర్గానిక్ గార్డెన్స్ అంటూ ఆకర్షణీయమైన పేర్లతో పేర్లతో అమాయకులను నిట్ట నిలువునా ముంచేసింది..

**కిలేడీ అరుణ కుమారి నిజస్వరూపం :**
అందంగా ఉంటుంది... అంతకంటే అందంగా వారి డబ్బులు తిరిగి ఇప్పించాలని, అలాగే సినిమా ప్రపంచం అనే ఒక మాయా ప్రపంచాన్ని ఎరగా వేసిన తరుణ్ గోపి అనే మోసగాడిని, మహేష్ రెడ్డి లాంటి ఏజెంట్లను అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించి అమాయకులకు న్యాయం చేయాలని బాధితులు కోరుకుంటున్నారు.. మరోసారి ఇలాంటి మోసగాళ్లు బరితెగించకుండా.. అమాయకులు మాయలో పడి మోసపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అడ్డదిడ్డంగా అమాయకుల నుంచి అరుణకుమారి అక్రమంగా సంపాదించిన ఆస్తులను జప్తుచేసి, ఆమె బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి, వాటిని స్వాధీనం చేసుకుని బాధితులకు తిరిగి పంచాలని కోరుకుంటున్నారు.. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం మేల్కొంటుందా? ఇలాంటి కిలేడీలకు చెక్ పెడుతుందా..? అమాయకుల కన్నీళ్లు తుడుస్తుందా..? లేదా... మరో కొత్త "అరుణా ప్రాజెక్ట్స్" పుట్టి మరికొంతమంది బాధితులను ముంచుతుందా? వేచి చూడాలి..

# వీరి జీవితాల్లో వెలుగు అనేది లేదా..?

- వ్యథలతో సాగుతున్న జీ.హెచ్.ఎం.సి. పారిశుధ్య కార్మికుల జీవితం..
- కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం..
- చాలీ చాలని జీతాలతో.. పై అధికారుల జులుంతో క్షణ క్షణం నరకయాతన..
- మురికి కూపాలతో నిత్యం పోరాడుతుంటారు..
- అత్యంత దారుణమైన జీవన స్థితి గతులు..
- తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి నగరవాసులకు శుభ్రతను అందిస్తారు..
- కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తుంటారు.. కనీస వేతనం కూడా దొరకని దారిద్రం..
- పైగా కష్టపడి సంపాదించిన డబ్బుల్లో కొంత పై వాళ్లకు చెల్లించాల్సిందే..
- చెప్పుకోవడానికి ఎడారి లేక, చావలేక బ్రతుకుతున్న శ్రమజీవులు..
- పారిశుధ్య కార్మికుల జీవితాలపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ వారందిసున్న పరిశోధనాత్మక కథనం "..

(స్పెషల్ కరస్పాండెంట్ ):

**హైదరాబాద్, అక్టోబర్ 13 (భారత శక్తి ):**
హైదరాబాద్ మహానగరంలో పారిశుధ్య కార్మికులు అంటే శానిటేషన్ వర్కర్స్ ఈ నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు రోజు పొద్దున్నే పని ప్రారంభిస్తారు. చెత్త, మురికి, కాలువలతో వారు నిత్యం పోరాడుతుంటారు. కానీ వారి జీవన పరిస్థితులు మాత్రం అత్యంత దారుణంగా ఉన్నాయి.

**వాళ్లు ఎదుర్కొంటున్న కష్టాలు :**
చాలీ చాలని అల్ప వేతనంతో వీరు బ్రతుకునీడుస్తున్నారు.. చాలా మంది కాంట్రాక్ట్ ఆధారంగా పనిచేస్తున్నారు. వారానికి 6 రోజులు పనిచేసినా, కనీస వేతనం కూడా అందడం లేదు.

వారు సురక్ష్యంగా ఉండటానికి, ఉంచడానికి తగిన పరికరాలు లేవన్నది వాస్తవం.. గ్లవ్స్, మాస్క్, బూట్లు లాంటి భద్రతా పరికరాలు లేకుండా పని చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ఇక ఎప్పుడైనా అనారోగ్యం పాలైతే వైద్య సదుపాయాలు తగినంతగా ఉండటం లేదు.. తాము సహజీవనం చేస్తున్న చెత్తలో రసాయనాలు, సూక్ష్మక్రిములు, దుర్వాసనల వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ సమస్యలు తలెత్తుతున్నాయి.

ఇదొక సమస్య అయితే సమాజం నుండి అవమానాలు ఎదురవుతూ ఉంటాయి.. చాలా చోట్ల వారిని 'తక్కువ స్థాయి పని చేసే వాళ్లు' అన్న దృష్టితో చూస్తున్నారు. ఇది వారి మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఎప్పుడైనా అధిక సమయం పనిచేయాల్సి వస్తుంది.. కానీ ఓవర్ టైమ్‌కు చెల్లింపు లేదు: పండుగలు, వర్షాలు, ప్రళయ సమయంలోనూ వారు పని చేస్తారు.. కానీ అదనపు భత్యం అనేది కలలో కూడా ఉండదు.. వాళ్లు మోసపోతున్న విధానం చూస్తే హృదయం ద్రవిస్తుంది..

**కాంట్రాక్టర్ల దోపిడి :**
ప్రభుత్వం కేటాయించిన జీతం మొత్తాన్ని కాంట్రాక్టర్లు పూర్తిగా వారికి ఇవ్వడం లేదు. కొంత భాగం "కట్" చేస్తారు.

**హాజరు లెక్కల్లో మోసం :**
హాజరు రిజిస్టర్లలో తప్పుడు లెక్కలు వేసి వేతనాలు



తగ్గించడం సాధారణంగా జరుగుతోంది.

**తాత్కాలిక నియామకాలు :**
సంవత్సరాల తరబడి "తాత్కాలిక సిబ్బంది"గా ఉంచి, శాశ్వత ఉద్యోగ హక్కులు ఇవ్వడం లేదు.

**అవినీతి సిబ్బందికి లంచాలు :**
కొందరు సూపర్‌వైజర్లు, కాంట్రాక్టర్లు వేతనం ఇవ్వడానికి కూడా "కమిషన్" తీసుకుంటున్నారు. లీవ్ కావాలన్నా, షిఫ్ట్ మార్పు కావాలన్నా, చిన్న చిన్న సౌకర్యాలకూ లంచాలు తీసుకుంటున్నారని కార్మికులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.. ఇక పనికి హాజరుకాకుండా వేతనం తీసుకునే "గోస్ట్ వర్కర్లు" పేరుతో నకిలీ హాజర్లు కూడా నమోదవుతున్నాయి. కాగా దీని పర్యవసానం అత్యంత దారుణంగా ఉంటోంది.. కార్మికుల్లో ఆత్మవిశ్వాసం తగ్గిపోతోంది. ఆరోగ్య సమస్యలతో చిన్న వయసులోనే మరణాలు సంభవిస్తున్నాయి.. నగర పరిశుభ్రత కూడా దెబ్బతింటోంది. ప్రభుత్వం పేరు చెడిపోతోంది.

విశ్లేషకులు కొన్ని పరిష్కార మార్గాలు సూచిస్తున్నారు.. కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి శాశ్వత నియామకాలు చేపట్టాలి.. వేతనాలు నేరుగా కార్మికుల ఖాతాలకు జమ చేయాలి.. మధ్యవర్తులను తొలగించాలి.. సురక్షా పరికరాలు, వైద్య బీమా తప్పనిసరిగా చేయించాలి.. ఇక ఖచ్చితంగా డిజిటల్ హాజరు సిస్టమ్‌తో పారదర్శకత తీసుకురావాలి.. స్వచ్ఛభారత్, స్వచ్ఛహైదరాబాద్ నిధుల వినియోగంపై కఠిన ఆడిట్ నిర్వహించాలి.. అవినీతి ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి.. పారిశుధ్య కార్మికులకు సామాజిక గౌరవం పెంచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..

చివరగా.. జీ.హెచ్.ఎం.సి. పారిశుధ్య కార్మికులు నగరానికి వెన్నెముక వంటివారు. వారి కష్టాలు గుర్తించి, వారి జీవితాన్ని గౌరవప్రదంగా మార్చడం ప్రభుత్వం, సమాజం ఈ రెండింటి బాధ్యత.. ఇటు సమాజానికి, అటు ప్రభుత్వానికి వారి బాధ్యతలు తెలియజేసేందుకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.